ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 17 అక్టోబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 160 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:09 AM , సూర్యాస్తమయం : 06:00 PM. దిన ఆనందాది యోగము : మిత్ర యోగము, ఫలితము: మిత్రుల వలన లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

జైల్లో నన్ను చంపేందుకు బీజేపీ కుట్ర..

పదేళ్లుగా ఢిల్లీ అభివృద్ధి పనులను బీజేపీ నిలిపివేసింది
కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

న్యూఢిల్లీ,అక్టోబర్16(ప్రజాజ్యోతి): తీహార్ జైల్లో తనను చంపేందుకు బీజేపీ కుట్ర చేసిందని మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత కేజ్రీవాల్ ఆరోపణలు చేశారు. పార్టీ ప్రజా ప్రచార కార్యక్రమంలో భాగంగా జరిగిన ర్యాలీలో కేజ్రీవాల్ ప్రసంగించారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తీహార్ జైల్లో ఉన్నప్పుడు తనకు ఇన్సులిన్ ఇచ్చేందుకు నిరాకరించారని.. సకాలంలో ఇంజెక్షన్

మిగతా 2లో..

కేంద్ర ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు

రబీ పంటల కనీస మద్దతు ధర పెంపు
కేంద్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు

న్యూఢిల్లీ,అక్టోబర్16(ప్రజాజ్యోతి): మోడీ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక ప్రకటనలు చేశారు. ఒకవైపు కేంద్ర ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు కానుకగా ఇస్తూనే మరోవైపు రైతులకు కూడా ప్రభుత్వం భారీ

మిగతా 2లో..

కాశ్మీర్‌లో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

- సిఎంగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణం
- కేబినేట్‌లోకి ఐదుగురు మంత్రులకు చోటు
- ఓ మహిళా మంత్రికి అవకాశం ఇచ్చిన సిఎం
- ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలని డిజిపికి సిఎం ఆదేశాలు
- సిఎం పదవి ముళ్ల కిరీటం లాంటిదన్న ఫరూక్ అబ్దుల్లా

శ్రీనగర్,అక్టోబర్16(ప్రజాజ్యోతి): జమ్మూ కశ్మీర్ నూతన ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆయనతో ప్రమాణం చేయించారు. బుధవారం ఉదయం 11.30 గంటలకు శ్రీనగర్‌లోని షెరి కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఒమర్ ప్రమాణస్వీకారం చేశారు. ఐదుగురిని తన క్యాబినెట్‌లోకి తీసుకున్నారు. వీరిలో నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి నలుగురు, ఒక స్వతంత్ర అభ్యర్థి ఉన్నారు. ఎన్‌సీతో కూటమిగా ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ నూతన ప్రభుత్వంలో చేరడం లేదని, బయట నుంచి మద్దతిస్తామని తెలిపింది. శ్రీనగర్‌లోని షేర్-ఇ-కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు హాజరయ్యారు. వీరితో పాటు ఇండియా కూటమికి చెందిన ఇతర నేతలు వచ్చారు. జమ్మూకశ్మీర్‌కు

మిగతా 12లో..

హర్యానా సిఎంగా మరోమారు నాయబ్ సింగ్ సైనీ

- గవర్నర్ దత్తాత్రేయను కలిసిన సైనీ, అమిత్‌షా
- నేడు సైనీ ప్రమాణ స్వీకారానికి బిజెపి నిర్ణయం

చండీగఢ్,అక్టోబర్16(ప్రజాజ్యోతి): హర్యానాలో బీజేపీ ప్రభుత్వం కొలువుతీరనుంది. ముఖ్య మంత్రిగా నాయబ్ సింగ్ సైనీని రెండోసారి ముఖ్యమంత్రి కొనసాగించేందుకు బీజేపీ అధిష్ఠానం నిర్ణయించడం, ఇందుకు అనుగుణంగా బీజేపీ శాసనసభా పక్షం బుధవారం ఉదయం జరిపిన సమావేశంలో ఆయన పేరును ఏకగ్రీవంగా సభ్యులు ఆమోదించడంతో

మిగతా 12లో..

రెండు దేశాల సంబంధాల్లో పీటముడి

ఉగ్రవాదం ఎగదోస్తున్నందుకే అని గుర్తించండి
పాక్‌కు చురకలువేసిన విదేశాంగ మంత్రి జయశంకర్

ఇస్లామాబాద్,అక్టోబర్16(ప్రజాజ్యోతి): పాకిస్థాన్‌లో జరుగుతోన్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో మాట్లాడిన భారత విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్.. షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి చురకలు వేశారు. సీమాంతర ఉగ్రవాదం గురించి ప్రస్తావించి విమర్శలు చేశారు. రెండు దేశాల మధ్య సంబంధాలు ఎందుకు దెబ్బతిన్నాయో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. నమ్మకం, సహకారం, స్నేహం లోపిస్తే పొరుగువారు దూరమవుతారని వ్యాఖ్యానించారు. సరిహద్దుల్లో తీవ్రవాదం, ఉగ్రవాదం, వేర్పాటు వాద కార్యకలాపాలు ఉంటే.. ఆ రెండు దేశాల మధ్య వాణిజ్యం, అనుసంధానం, ప్రజల మధ్య సంబంధాలకు అవకాశం ఉండదని మంత్రి వ్యాఖ్యానించారు. ఎక్కడా కూడా పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. ఈ సమావేశం అనంతరం మంత్రి ఎక్స్ (ట్విటర్) వేదికగా పోస్టు పెట్టారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఎస్‌సీఓ సదస్సులో మన దేశం ప్రకటనను వినిపించాను. కల్లోల ప్రపంచంలో మనం ఎదుర్కొంటున్న సవాళ్లకు తగినవిధంగా ఎస్‌సీఓ స్పందించాలని అంటూ పలు అంశాలను ప్రస్తావించారు. 2019లో పూల్వామాలో సీఆర్పీఎఫ్ జవాన్ల కాన్వాయ్‌పై ఉగ్రదాడి జరిగింది. నాడు ఆ ఘటనలో 40 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోగా.. ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. దీనికి ప్రతీకారంగా

మిగతా 12లో..

హైదరాబాద్ విస్తరణ ప్రణాళికాబద్ధమే

హైదరాబాద్‌ను విశ్వ నగరంగా మారుస్తాం

- తాజా బడ్జెట్లో పదివేల కోట్లు కేటాయించాం
- బిల్డర్స్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలం
- బ్యాంకర్స్ తో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తాం
- క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ కోసం వినియోగిస్తాం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి
- బిల్డర్స్‌తో మంత్రి ఉత్తమ్, డిప్యూటీ సీఎం భేటీ
- అప్పులు చేసి ఏం చేశామనా...! ఇదిగో లెక్కలు చూసుకోండి
- కేటీఆర్ ఆరోపణలకు డిప్యూటీ సీఎం వివరణ

హైదరాబాద్,అక్టోబర్16(ప్రజాజ్యోతి): ప్రపంచ స్థాయి నగరంగా గుర్తింపు పొందిన హైదరాబాద్‌ను అత్యంత ప్రణాళికాబద్ధంగా విస్తరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, అందుకు అవసరమైన అన్ని చర్యలనూ తమ ప్రభుత్వం తీసుకుంటున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో బిల్డర్స్‌తో జరిగిన సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలసి డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. బిల్డర్స్ సమస్యలను ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉందని, హైదరాబాద్ విస్తరణలో బిల్డర్స్ పాత్రను తమ ప్రభుత్వం గుర్తిస్తుందని తెలిపారు. బిల్డర్ల బాధలు తెలుసు %-% నిర్మాణ రంగంలో ఉన్న సమస్యలను అధిగమించి, భవనాలను నిర్మించే బిల్డర్ల బాధలు తమకు తెలుసునని, కాంగ్రెస్ ప్రభుత్వం బిల్డర్ల సమస్యలను సానుభూతితో పరిశీలిస్తుందని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. నిర్మాణ రంగాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు

మిగతా 2లో..

హైకోర్టులోనూ ఐఏఎస్‌లకు చుక్కెదురు

టాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాల్సిందే

- సొంత రాష్ట్రాల్లోనే రిపోర్ట్ చేయాలి
- ఐఏఎస్ అధికారులకు హైకోర్టు ఆదేశాలు జారీ
- హైకోర్టు ఆదేశాలతో ఎపికి ఐఎఎస్ అధికారులు
- ఇన్‌ఛార్జిలను నియమించిన తెలంగాణ ప్రభుత్వం
- జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబర్తికి అదనపు బాధ్యతలు

హైదరాబాద్,అక్టోబర్16(ప్రజాజ్యోతి): అనుకున్నదే అయ్యింది. తెలంగాణలోనే పనిచేస్తామంటూ పట్టుబట్టిన ఆ నలుగురు ఐఏఎస్ అధికారులకు హైకోర్టు ఊహించని సూచనలు అందజేసింది. వెంటనే కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో పనిచేస్తున్న ఏపీ క్యాడర్ ఐఏఎస్‌లు క్యాట్ ఆదేశాలపై హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆమ్రపాలి, వాకాటి కరుణ, రోనాల్డ్ రోస్, వాణీప్రసాద్‌ల లంచ్‌మోషన్ పిటిషన్‌ను అనుమతించిన కోర్టు మధ్యాహ్నం 2.30 గంటలకు విచారణ ప్రారంభించింది. దాదాపు 2 గంటల విచారణ తర్వాత తీర్పును రిజర్వ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అంతేకాకుండా సదరు అధికారులు తమకు కేంద్రం (డిఓపీటీ) డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ ఆదేశాల ప్రకారం ఆయా రాష్ట్ర ప్రభుత్వానికి వెంటనే రిపోర్ట్ చేయాలని సూచనలు ఇచ్చింది. మీ అభ్యర్థనపై కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ అనుకూలమైన తీర్పు ఇవ్వకపోతే కోర్టుకు రావటం సరికాదని

మిగతా 2లో..

జస్టిన్ ట్రూడో కారణంగా భారత్ - కెనడా మధ్య ఉద్రిక్తతలు

- రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు
- తదుపరి చర్యలు తీసుకోవడానికి స్వేచ్ఛ ఉంది
- భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడి

న్యూఢిల్లీ,అక్టోబర్16(ప్రజాజ్యోతి): కెనడా-భారత్ మధ్య ఇటీవలి పరిణామాల తర్వాత, రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు త్వరలో ముగిసేలా కనిపించడం లేదు. ఈ అంశంపై తదుపరి చర్యలు తీసుకోవడానికి స్వేచ్ఛ ఉందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో స్పష్టం చేసింది. మరోవైపు, కెనడా నుంచి ప్రస్తుతం సంబంధాలు ఏ దిశలోనైనా ముందుకు సాగవచ్చనే సంకేతాలు అందాయి. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తండ్రి పిరె ఇలియట్ ట్రూడో కూడా గతంలో కెనడా ప్రధానిగా ఖలిస్థాన్

మిగతా 2లో..

లెబనాన్‌పై ఇజ్రాయెల్ మరోసారి భీకరదాడులు

అర్ధరాత్రి ఇజ్రాయెల్ వైమానిక దాడులు
మేయర్ సహా 15 మంది మృతి

లెబనాన్,అక్టోబర్16(ప్రజాజ్యోతి): లెబనాన్‌పై ఇజ్రాయెల్ మరోసారి భీకరదాడులు కొనసాగించింది. దక్షిణ లెబనాన్‌లోని నబాటీహ్‌లోని మునిసిపాలిటీ భవనాలపై మంగళవారం అర్ధరాత్రి ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో మేయర్ అహ్మద్ కహిల్ మరణించినట్లుగా

మిగతా 2లో..

రైతులకు అనుకూలంగా ప్రభుత్వం

అనేక నిర్ణయాలు తీసుకున్నామన్న కోమటిరెడ్డి
దీపావళికి ముందే మిగిలిన వారికి రుణమాఫీ
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

నల్లగొండ,అక్టోబర్16(ప్రజాజ్యోతి): రైతు సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్లగొండ జిల్లా

మిగతా 12లో..

గుండెపోటుతో చిన్నారి మృతి

కన్నీరుమున్నీరైన తల్లిదండ్రులు

కరీంనగర్,అక్టోబర్16(ప్రజాజ్యోతి): కరీంనగర్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. కళ్లెదుటే ఐదేళ్ల చిన్నారి గుండెపోటుకు గురై విగతజీవిలా పడిపోయింది. ఈ దృశ్యం చూసి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన రాజు, జమున దంపతులకు ఉక్కులు(5) అనే కుమార్తె ఉంది. ఏకైక సంతానం కావడంతో బాలికను అల్లారుముద్దుగా పెంచుకుంటున్నారు. అయితే ఎప్పటిలాగానే మంగళవారం

మిగతా 12లో..

అదుపుతప్పి గుంతలోపడ్డ కారు

ఏడుగురు మృత్యువాత

మెదక్,అక్టోబర్16(ప్రజాజ్యోతి): జిల్లాలోని శివంపేటలో బుధవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఏడుగురు వ్యక్తులు మృతి చెందారు. మృతుల్లో నలుగురు మహిళలు, ఇద్దరు బాలికలు ఉన్నారు. ఉసిరికపల్లి వద్ద వేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పి రహదారిపైన ఉన్న గుంతలో పడి గాల్లోకి ఎగిరిపడింది. దీంతో రోడ్డు పక్కనే ఉన్న చెట్టును కారు ఢీకొట్టి.. కాల్వలోకి పడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు వ్యక్తులు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. డ్రైవర్ తీవ్ర గాయాల పాలయ్యారు. ఉసిరికపల్లి నుంచి వెల్దుర్తి వరకు రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతులను పాముబండ తండా, రత్నాపూర్, తాళ్లపల్లి వాసులుగా గుర్తించారు. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అయింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

హైడ్రాకు మరిన్ని అధికారాలు

జిహెచ్ఎంసి చట్టంలోని పలు అధికారాలు బదిలీ
అక్రమ నిర్మాణాలు, అనధికారిక కట్టడాలకు ఇక నోటీసులు
హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

హైదరాబాద్,అక్టోబర్16(ప్రజాజ్యోతి): మహా నగరంలో ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు, అనధికారిక కట్టడాలకు సంబంధించి హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. అనధికారిక భవనాల కూల్చివేత అధికారం కూడా హైడ్రాకు లభించిందన్నారు. నగరంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాకు జీహెచ్ఎంసీ చట్టంలోని అధికారాలను బదిలీ చేస్తూ

మిగతా 12లో..

టెక్నాలజీ రంగంలో పెట్టుబడుల ఆకర్షణె లక్ష్యం

- స్టెరిలైట్ కంపెనీతో టీ ఫైబర్ ఎంవోయు
- వందలాది మంది యువతకు శిక్షణకు అవకాశం
- మోబైల్ కాంగ్రెస్‌కు హాజరైన మంత్రి శ్రీధర్ బాబు

న్యూఢిల్లీ,అక్టోబర్16(ప్రజాజ్యోతి): స్టెరిలైట్ కంపెనీతో టీ ఫైబర్ ఎంవోయు కుదుర్చుకుందని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. దీని వల్ల వందలాది మంది యువత శిక్షణ పొందబోతున్నారని తెలిపారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న వారు.. టెలికాం రంగంలో ఉపాధి లభిస్తుందని చెప్పారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో

మిగతా 12లో..

సంపాదకీయం

గుదిబండగా ఎన్నికల హామీలు !

ఎన్నికల్లో వాగ్దానాలు చేయడం ఎంత సులువో..వాటిని అమలు చేయడం అంత కష్టం అని సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పుడిప్పుడే తెలిసొస్తోంది. రైతురుణమాఫీపై ఎంతగా విమర్శలు వస్తున్నాయో చెప్పలేం. దానిని సమర్థంగా తిప్పి కొట్టలేక పోతున్నారు. ఇకపోతే దుబారా ఖర్చులు తగ్గించుకుని అభివృద్ధికి బాటలు వేయాలి. పేదల జోలికి వెళ్లకుండా చూసుకోవాలి. హైడ్రాను కేవలం ఉన్నతవర్గాల ఆక్రమణలకే పరిమితం చేయాలి. పేదలకు ప్రత్యామ్నాయం చూపి ముందుకు సాగాలి. అలాగే తొలుత అభివృద్ధి పనులకు పెద్దపీట వేయాలి. రుణాల జోలికి వెళ్లకుండా, ప్రజలపై భారం మోపకుండా, గుదిబండ గా ఉన్న పథకాలను ముందు పక్కన పెట్టే ప్రయత్నం చేయాలి. విద్యా, వైద్య రంగాల్లో చర్యలను ఆహ్వానించాల్సిందే. అయితే నేటికీ వైద్యరంగం వెక్కిరిస్తోంది. ప్రైవేట్ వైద్యానికే ప్రజలు మొగ్గు చూపుతున్నారు. అందువల్ల క్షేత్రస్థాయిలో దీనిని ప్రథమంగా సంస్కరించాలి. ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి. ఆస్పత్రులను బలోపేతం చేయాలి. ఇలా చేయడం వల్ల ఆరోగ్య రంగం బలోపేతం అవుతుంది. ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లేలా చేయాలి.అప్పుడే ప్రభుత్వంపై భారం తగ్గగలదు. కానీ అలా చేసే దమ్ము కనిపించడం లేదు. అందులోనూ కాంగ్రెస్‌లో కుమ్ములాటలు, వర్గాలు ఎప్పుడూ మేల్కొని ఉంటాయి. నాయకుడిని సులువుగా పనిచేయ కుండా చేస్తారు. అలా కాకుండా నాయకత్వ లక్షణాలతో కాంగ్రెస్‌లో పులిలా నిలబడ్డది ఉమ్మడి ఎపిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఒక్కరే. ఎంతో బలమైన నేతగా ఉన్న చెన్నారెడ్డిని సైతం అప్పట్లో ముప్పుతిప్పలు పెట్టారు. ఇప్పుడు రేవంత్ రెడ్డికి కూడా అలాంటి ముప్పే పొంచి ఉంది. ఆయన చుట్టూ ముళ్ల కంచెలే ఉన్నాయి. ఓ వైపు కేబినేట్‌లో ప్రతి ఒక్కరూ తమకుతాము సిఎంగా ఊహించుకుంటూ పోతున్నారు. అందుకే బలమైన నిర్ణయాలతోనే ప్రజల్లో నేతగా నిలబడే ప్రయత్నం చేయాలి. ధరణి,రేషన్ కార్డులు, ఇళ్లు వంటివన్నీ త్వరగా పూర్తి చేసే ప్రయత్నం చేయాలి.వాటిని అమలు చేసేందుకే సత్తా కావాలి. అందునా తెలంగాణలో ప్రస్తుత ఆర్థిక పరిస్థితి దారుణం గా ఉంది. గత ప్రభుత్వం 14లక్షల కోట్లు అప్పుల్లో ఉంచిందని ప్రభుత్వమే ఆరోపిస్తోంది. ఈ క్రమంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన సిఎం రేవంత్ రెడ్డికి ఎన్నికల హామీలను అమలు చేయడం అంత సులభం కాదు. ఎందుకంటే ఖజానా నిండుకుని ఉంటే ఇది పెద్ద సమస్య అయ్యేది కాదు. కొన్ని గ్యారెంటీ లను అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందున్నది ముసళ్ల పండగే అని చెప్పుకోవాలి. ముళ్లకంచెల ను దాటాలి. ప్రధానంగా రైతులకు 2లక్షల రుణమాఫీ, రైతుబంధు పంపిణీని పూర్తి చేయాల్సిన కార్యక్రమాల్లో విమర్శలు రాకుండా చూడాలి.. ఈ హామీలను ప్రభుత్వంలోకి రాగానే నెరవేరుస్తామని మాట ఇచ్చారు. ఈ క్రమంలో రైతుబంధు ఎప్పుడు జమ చేస్తారో చెప్పాలని అప్పులు చేసిన నేతలు విమర్శిస్తున్నారు. పదేళ్ల దరిద్రపు వారసత్వాన్ని అందించిన బిఆర్ఎస్ ఇప్పుడు తమ హయాంలో ఉన్న సమస్యలపైనే నిలదీయడం సిగ్గుచేటు. స్కూళ్లు, కాలేజీలు, హాస్టళ్లు, ఆస్పత్రులల్లో సమస్యలు ఈనాటివి కాదు. ఇవన్నీ మరని బిఆర్ఎస్ నేతలు అప్పుడే డిమాండ్లు మొదలు పెట్టారు. ప్రధానంగా రైతుబంధుతో పాటు ధాన్యం కొనుగోళ్లపై స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఇచ్చిన మాట ప్రకారం రైతుబంధు ఎప్పట్నుంచి ఇస్తారో అసలుసిసలు రైతులకు స్పష్టత ఇవ్వాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుబంధును ఎకరాకు రూ.15వేలు ఇస్తామని చెప్పారు. చిన్న,సన్నకారు రైతుల వివరాలను సేకరించి వారికే పట్టం కట్టాలి. అలాగే ఇలాంటి ఉదార పథకాలకు పాతర వేయాలి. రూపాయి కిలో బియ్యం పక్కన పెట్టాలి. హైడ్రా కారణంగా వస్తున్న విమర్శలను సమర్థంగా ఎదుర్కోవాలి. ఇదంతా ఒక ఎత్తయితే.. కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆర్థిక స్థితిని చక్కదిద్దుకుంటూనే.. పార్టీని సమన్వయం చేసుకుంటూ సాగాల్సిన అవసరం సిఎం రేవంత్ ముందుంది. ఎన్నికలకు ముందునుంచే అనేక సందర్భాల్లో ప్రభుత్వం వస్తే ఎలా చేస్తామో..ఎలా ముందుకు వెళతామో అన్న స్పష్టమైన విధానాలను రేవంత్ రెడ్డి ప్రకటించారు. బహుశా ఆయన మదిలో ఇవన్నీ అమలు చేయడమెలా అన్న ప్రణాళిక ఉండివుంటుంది. ప్రభుత్వపరంగా ఇవన్నీ చేయడం ఒక ఎత్తయితే పార్టీలో అందరినీ కూడగట్టుకుని పోవాల్సి ఉంటుంది. పదవుల మీద ఆశతో చాలామంది ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కొద్దిపాటి మెజారిటీ మాత్రమే లభించడంతో పాటు, పార్టీ కోసం శ్రమించిన వారు అనేకులు బయట ఉన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేలు అందరినీ సమన్వయం చేసుకుంటూ వెళ్లడం కత్తిమీద సాములాంటిది. కాంగ్రెస్ అధిష్ఠానం రేవంత్ రెడ్డికి పూర్తి అండగా ఉన్నప్పటికీ శాసనసభ్యులను విశ్వాసంలోకి తీసుకుని కదలాల్సి ఉంటుంది. సుస్థిర, సమర్థ ప్రభుత్వాన్ని అందించడం ద్వారా ముందుకు సాగడం ప్రస్తుతం రేవంత్ రెడ్డికి కత్తి మీద సాము లాంటిదే. సొంత పార్టీ నుంచి ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడం ఒక ఎత్తయితే..విపక్ష బీఆర్ఎస్ విసిరే సవాళ్లను కూడా పసిగట్టి ముందుకు సాగాల్సిన ఉంటుంది. గెలిచినా అధికారం కోల్పోయామన్న విపక్షంలో ఉన్న ఎమ్మెల్యేల బాధ మరో వైపు ఉన్న ప్రస్తుత తరుణంలో ఇప్పుడంతా ఎవరు ఎటువైపు దూకుతారన్న చర్చ తెలంగాణలో ప్రధాన అంశంగా ఉంది. గతంలో కాంగ్రెస్ నుంచి గెలిచిన పలువురు బిఆర్ఎస్‌లో చేరారు. వారంతా ఇప్పుడు మళ్లీ ఎమ్మెల్యేలుగా గెలిచి విపక్షంలో ఉన్నారు. ఎందుకంటే పార్టీ మారడం ఎంత సులువో గతంలో బిఆర్ఎస్ దారిచూపింది. అందుకే కాంగ్రెస్ ముందు జాగ్రత్తగా కొందరు ఎమ్మెల్యేలను చేర్చుకునే ప్రయత్నాలు చేసింది. అయితే మిగతా వారు అంతా కట్టగట్టుకుని వస్తారని భావించారు. కానీ అలాంటి అవకాశం లేకుండా బిఆర్ఎస్ జాగ్రత్తలు తీసుకుంది. ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నాలకు అడ్డుకట్ట వేసింది. కాంగ్రెస్ పార్టీలో అధిష్ఠానం మాటే శిరోధార్యం. అటు వారిని మెప్పించాలి. అధిష్ఠానానికి అందే ఫిర్యాదులకు సమాధానం ఇవ్వాలి. అలాగే ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ఇవన్నీ కనిపెట్టుకుని రేవంత్ రెడ్డి ముందుకు సాగాలి. అప్పుడే సమర్థుడైన నేతగా సాగుతారు. ప్రజాదర్బార్ నిర్వహించడం, విద్యుత్ శాఖ పనితీరును సమీక్షించడం, చకచకా నిర్ణయాలు తీసుకోవడం వంటి చర్యల ద్వారా రేవంత్ రెడ్డి ప్రస్తుతానికి దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డికి తన పదవిని సుస్థిరం చేసుకోవడంతో పాటు హామీలు అమలు చేయడం ద్వారా ఎదురులేని నేతగా ఎదగడానికి కృషి చేయాలి. తక్కువ సమయంలో ఇచ్చిన హామీలను చకచకా అమలు చేయగలగాలి. తానేమిటో నిరూపించుకుని ప్రజలతో మంచి అనిపించుకోవాలి. కేసీఆర్‌ను మించిన నేతగా పేరు తెచ్చుకుంటేనే రాజకీయంగా రేవంత్ నిలదొక్కుకోగలడు. అందుకే కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూనే.. తాను మరింత బలపడాల్సిన పరిస్థితి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉంది.

లెబనాన్‌పై ఇజ్రాయెల్ మరోసారి భీకరదాడులు

మొదటిపేజీ తరువాయి..

నబాతియే ప్రావిన్స్ గవర్నర్ హువైదా టర్క్ ప్రకటించారు. మేయర్‌తో సహా 15మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా అధికారిక వర్గాలు వెల్లడించాయి. దాడిలో కూలిన భవనాల శిథిలాల నుంచి 15 మృతదేహాలను వెలికి తీశామని.. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని లెబనాన్ సివిల్ డిఫెన్స్ పేర్కొంది.ఆదివారం దక్షిణ లెబనాన్‌లోని ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళాలపై ఇజ్రాయెల్ సైన్యం చేసిన దాడుల్లో 15 మంది ఐరాస సైనికులు గాయపడ్డారు. హిజ్బుల్లాకు పట్టున్న ప్రాంతాల నుంచి తక్షణమే ఐరాస దళాలు వైదొలగాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు డిమాండ్ చేశారు. దక్షిణ లెబనాన్‌పై భూతల దాడులు మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 250 మందికి పైగా హెజ్బుల్లా ఫైటర్లు మరణించినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది.

జస్టిన్ ట్రూడో కారణంగా భారత్ - కెనడా మధ్య ఉద్రిక్తతలు

మొదటిపేజీ తరువాయి..

ఉగ్రవాదులకు ఊతమిచ్చారు. 300కుపైగా భారతీయ ప్రయాణికులతో కూడిన కనిష్క్ విమానాన్ని పేల్చటానికి ఉగ్రవాదులకు పరోక్షంగా దోహదం చేశారు. భారత్‌తో ఘర్షణాత్మక వైఖరి ప్రదర్శించారు. ఇప్పుడు ట్రూడో కూడా అదే బాటలో నడుస్తున్నారు. భారత్‌పై ఆర్థిక ఆంక్షలకు సంబంధించి కెనడా విదేశాంగ మంత్రి మిలోనీ జోలీ మాట్లాడుతూ.. అంతా టేబుల్‌పైనే ఉందని.. అంటే కెనడా తన వైఖరిని భారత్ ముందు తెరిచి పెట్టిందని అన్నారు. మరోవైపు విదేశీ వ్యవహారాల నిపుణుడు రాజీవ్ డోగ్రా స్పందిస్తూ.. "కెనడాతో మా వాణిజ్య సంబంధాలు చాలా పెద్ద భూభాగంలో లేవని, కెనడా ఆర్థిక ఆంక్షలు విధించినప్పటికీ, కెనడా ఎగుమతిదారులకు భారతదేశం కంటే ఎక్కువ నష్టం కలిగిస్తుంది." అని సమాధానమిచ్చారు. ట్రూడో ప్రభుత్వం భారత్‌పై ఎలాంటి ఆర్థిక ఆంక్షలు విధించాలని ప్రయత్నిస్తే, దాని పరిధి జీ7కి చేరుతుందని విదేశీ వ్యవహారాల నిపుణుడు ప్రొఫెసర్ స్వరణ్ సింగ్ చెబుతున్నప్పటికీ, ప్రధాని మోడీని ఈ బృందంలో చేర్చిన విధానం వల్ల అది సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. సమ్మిట్‌లతో పాటు ఆహ్వానించడం వల్ల కెనడాకు ఏ భాగస్వామ్య దేశం మద్దతు ఉన్నట్లు అనిపించడం లేదు. ఆంక్షలు విధిస్తే అది కెనడా-భారత్ వాణిజ్య సంబంధాలకే పరిమితం అవుతుందని దీన్ని బట్టి స్పష్టమవుతోంది. తదుపరి వ్యూహంలో భాగంగా కెనడా అక్కడ విద్యనభ్యసించే విద్యార్థుల సంఖ్యను తగ్గించుకోవచ్చని, అయితే ఇప్పటికే సగానికి సగం తగ్గి ఇతర గమ్యస్థానాల వైపు వెళ్తున్నారని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా దౌత్య అధికారుల సంఖ్యను తగ్గించినందున, కెనడాకు పరిమిత సంఖ్యలో వీసాలు జారీ చేయబడతాయనే భయం ఉంది. దీని వల్ల కెనడాలో చదువుకునేందుకు వెళ్లే విద్యార్థుల విషయంలో భారత్‌కు నష్టం వాటిల్లవచ్చు. కెనడా మంగళవారం వియన్నా సమావేశాన్ని ప్రస్తావించింది. అటువంటి పరిస్థితిలో అంతర్జాతీయ స్థాయిలో సమస్యను లేవనెత్తడానికి ప్రయత్నించవచ్చా అనేది ప్రశ్న. దీనికి సంబంధించి రాజీవ్ డోగ్రా మాట్లాడుతూ.. కెనడా స్వయంగా వియన్నా కన్వెన్షన్ నిబంధనలన్నింటినీ పక్కన పెట్టిందని చెప్పారు. ఎందుకంటే కన్వెన్షన్ ప్రకా.., దౌత్యవేత్తలకు రోగనిరోధక శక్తి ఉంటుంది. వారిని చట్టపరమైన ప్రక్రియలోకి లాగలేరు. అటువంటి పరిస్థితిలో ఈ విషయాన్ని ఏ ప్రాతిపదికన లేవనెత్తవచ్చు? అదే సమయంలో కెనడా ఇప్పటి వరకు ఎలాంటి బాధ్యతారాహిత్యాన్ని ప్రదర్శిస్తోందని, కెనడా కూడా అలాంటి విషయాలను ఆ స్థాయిలో లేవనెత్తే ఆలోచనలో ఉన్నట్లు కనిపించడం లేదని ప్రొఫెసర్ స్వరణ్ సింగ్ అంటున్నారు. కెనడా ప్రభుత్వం ఈ విషయాన్ని ఫైవ్ ఐస్, జీ-7కి తీసుకువెళుతుందని తెలిపింది. ఈ దిశగా సోమవారం నాడు బ్రిటన్ ప్రధానితో కూడా పీఎం ట్రూడో చర్చించారు. గత ఏడాది కూడా ట్రూడో ఇదే వ్యూహంతో పనిచేసినప్పటికీ ప్రయోజనం లేదని నిపుణులు విశ్వసిస్తున్నప్పటికీ.. వచ్చే ఏడాది కెనడాలో జి-సెవెన్ సమ్మిట్ జరగనుందని, అక్కడికి ప్రత్యేక ఆహ్వానితుడిగా వెళ్లాలని భారత్ నిర్ణయించుకుంటే కెనడా ప్రతిష్టకు మేలు జరుగుతుందని స్వరణ్ సింగ్ అంటున్నారు. ఒక సమూహంగా బ్రిక్స్ (%దీ=×జూ%) యొక్క ప్రతిష్ట నిరంతరం పెరుగుతోందని.. అటువంటి పరిస్థితిలో, సవాళ్లతో చుట్టుముట్టబడిన జీ-7 భారతదేశం వంటి ఆర్థిక శక్తిని అసంతృప్తికి గురిచేయకూడదని నిపుణులు భావిస్తున్నారు.

ఇప్పటి వరకు కెనడా నుంచి అసంబద్ధ ప్రకటనలు వెలువడ్డాయని ప్రత్యేకించి స్వయంగా ప్రధాని నుంచి లాజిక్ లేని ఆరోపణలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కానీ భారత్ మాత్రం నిదానంగా నిశ్శబ్ద యుద్ధం చేస్తోంది. భారత్ గత ఏడాది 41 మంది కెనడా దౌత్యవేత్తలను దేశం విడిచి వెళ్లాలని కోరగా, ఇప్పుడు ఆరుగురిని బహిష్కరించింది. అటువంటి పరిస్థితిలో భారతదేశం యొక్క విధానం చర్యకు ప్రతి చర్య అనే చందంగా సాగుతోంది. కెనడా దూకుడు భాషపై భారత్ మర్యాదపూర్వకంగా స్పందించింది. ఇలాంటి పరిస్థితుల్లో కెనడాకు అంతర్జాతీయ సమాజం మద్దతుగా నిలిచే పరిస్థితి కనిపించడం లేదు. గతసారి కూడా ఈ విషయంలో అమెరికా కెనడాతో కొంతమేరకు చర్చలు జరపగా, ఇతర దేశాలు ఓటు బ్యాంకు రాజకీయాలపై ఏమీ మాట్లాడకుండా దూరంగా ఉన్నాయి.

హైకోర్టులోనూ ఐఏఎస్‌లకు చుక్కెదురు

మొదటిపేజీ తరువాయి..

తెలిపింది. ఒకవేళ మీ పిటీషన్ డిస్మిస్ చేస్తే మళ్లీ కోర్టుకే వస్తారని, పని చేసేందుకు ఎక్కడ అవకాశం కల్పిస్తే అక్కడకు వెళ్లి పని చేయాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. వీటిపై విచారణ తర్వాత చేస్తామని తెగేసి చెప్పేసింది. ఫలితంగా తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో అఖిల భారత సర్వీస్ అధికారుల కేటాయింపులపై డీఓపీటీ ఆదేశాలకు అనుగుణంగా అలాటెడ్ రాష్ట్రాల్లో రిపోర్టు చేయాల్సిన తప్పని పరిస్థితి నెలకొంది.రొనాల్డ్‌రోస్, శివశంకర్, హరికిరణ్, ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్ డీఓపీటీ ఉత్తర్వులపై తెలంగాణ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.తాము ఉన్న క్యాడర్ లోనే పనిచేస్తామని, బదిలీలు లేకుండా కొనసాగించాలని కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. విచారించిన క్యాట్, డీఓపీటీ ఉత్తర్వులను నిలిపేసేందుకు నిరాకరించింది. దీంతో బుధవారం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసి అత్యవసరంగా విచారించాలని కోరారు. ఫలితంగా తీర్పును రిజర్వు చేస్తూ న్యాయస్థానం ప్రత్యేక సూచనలు ఇచ్చింది. మరోవైపు కేటాయించిన రాష్ట్రాల్లో చేరేందుకు డీఓపీటీ గడువు నేటితో తీరనుంది.జస్టిస్ అభినంద్ కుమార్ శావిలి బెంచ్ పిటీషన్లను విచారించింది. కేంద్రం తరఫున న్యాయవాది వాదిస్తూ ఏ అధికారి ఎక్కడ పని చేయాలో చెప్పే అధికారం కోర్టుకు లేదన్నారు. సివిల్ సర్వీస్ అధికారులు పూర్తిగా కేంద్రం అధీనంలో పనిచేస్తారని, ఈ మేరకు కేంద్రంలోని సీనియర్ అధికారులే వీరి పోస్టింగ్లులపై నిర్ణయాలు తీసుకుంటారన్నారు. విచారణ సమయంలో హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అధికారులు ప్రజా సేవ కోసమే ఉన్నారని, ఎక్కడ పోస్టింగ్ ఇస్తే అక్కడే పనిచేయాలని సూచించింది. తెలంగాణ నుంచి రిలీవ్ అయిన ఐఏఎస్‌ల స్థానాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌ఛార్జిలను నియమించింది. డీవోపీటీ ఆదేశాల మేరకు తెలంగాణ నుంచి వాణిప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రాస్, ఆమ్రపాలి రిలీవ్ అయ్యారు. టూరిజంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్.శ్రీధర్, విద్యుత్‌శాఖ ముఖ్య కార్యదర్శిగా సందీప్ కుమార్ సుల్తానియా, మహిళా సంక్షేమశాఖ కార్యదర్శిగా టి.కె.శ్రీదేవి, జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబర్తి, ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈవోగా ఆర్.వి.కర్ణన్, ఆయుష్ డైరెక్టర్‌గా క్రిస్టినాకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కమిషనర్‌గా ఇలంబర్తి, పురావస్తు శాఖ డైరెక్టర్‌గా ఎన్. శ్రీధర్, విద్యుత్ శాఖ కార్యదర్శిగా సందీప్ కుమార్ సుల్తానియా, ఆయుష్ డైరెక్టర్‌గా క్రిస్టియానా, ఉమెన్స్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ కార్యదర్శిగా శ్రీదేవి ఇన్ ఛార్జులుగా వ్యవహరించనున్నారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీ కేడర్ ఐఏఎస్ అధికారులు కాటా ఆమ్రపాలి, రోనాల్డ్ రాస్, వాకాటి కరుణ, వాణి ప్రసాద్ తెలంగాణలో విధులు నిర్వహిస్తున్నారు. అయితే వారు ఏపీకి వెళ్లాలంటూ డీవోపీ ఆదేశాలు జారీ చేసింది. అయితే తమను తెలంగాణలోనే కొనసాగించాలంటూ వారంతా సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. డీవోపీ ఆదేశాలు తప్పక పాటించాలంటూ సదరు ఐఏఎస్ అధికారులకు క్యాట్ స్పష్టం చేసింది. దీంతో వారంతా తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ కూడా క్యాట్ ఆదేశాలను పాటించాల్సిందేనంటూ హైకోర్టు క్లియర్ చేస్తూ ఆదేశించింది. ఈ నేపథ్యంలో సదరు ఐఏఎస్ అధికారులంతా ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లారు. దీంతో తెలంగాణలో సదరు ఐఏఎస్ అధికారులు నిర్వహిస్తున్న కీలక శాఖలకు ఇన్ ఛార్జులుగా ప్రభుత్వం నియమించింది.

జైల్లో నన్ను చంపేందుకు బీజేపీ కుట్ర..

మొదటిపేజీ తరువాయి..

తీసుకోకపోతే చనిపోయే అవకాశం ఉందని తెలిపారు. ఈ మేరకు తీహార్ జైల్లో చంపేందుకు బీజేపీ కుట్ర చేసిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇక ఢిల్లీలో బీజేపీ అధికారంలోకి వస్తే.. ఉచిత విద్యుత్ పథకం ఎత్తేస్తారన్నారు. పదేళ్లుగా ఢిల్లీ అభివృద్ధి పనులను బీజేపీ నిలిపివేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు.ఇక తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని, ఢిల్లీలో ప్రజల కోసం పనిచేస్తున్నందున తనను జైలుకు పంపారని తెలిపారు. తాను బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత పగిలిన రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీలు శుభ్రం చేయడం, నీటి సరఫరా నిరాంతరాయంగా ఆప్ ప్రభుత్వం కొనసాగిస్తుందని చెప్పారు. ఇక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడానికి గల కారణాలను వివరిస్తూ ఢిల్లీ ఓటర్లకు కేజ్రీవాల్ లేఖ రాశారు. ఈ లేఖను ఆప్ కార్యకర్తలు అక్టోబర్ 29 వరకు 70 నియోజకవర్గాల్లోని ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తారు. వచ్చే ఏడాది ప్రారంభంలోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆప్ ప్రభుత్వం స్పీడ్ పెంచింది. మరోసారి అధికారం కోసం ప్రణాళికలు రచిచూస్తోంది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేసి తీహార్ జైల్లో పెట్టారు. ఆరు నెలల తర్వాత సుప్రీంకోర్టు బెయిల్ ఇవ్వడంతో ఇంటికి వచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో అతిషిని ముఖ్యమంత్రిని చేశారు.

కేంద్ర ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు

మొదటిపేజీ తరువాయి..

దీపావళి కానుకగా ఇచ్చింది. వాస్తవానికి రబీ సీజన్‌లో పంటల కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)ని కేంద్రం పెంచింది. ఇందులో గోధుమ పంటకు క్వింటాల్‌కు రూ.150, ఆవాల పంటపై క్వింటాల్‌కు రూ.300 చొప్పున పెంచారు.రైతులకు దీపావళి కానుకగా రావి పంటల ఎంఎస్‌పిని కూడా పెంచాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. నివేదిక ప్రకారం.. మార్కెటింగ్ సీజన్ 2025-26 కోసం ప్రభుత్వం రబీ పంటలకు కొత్త కనీస మద్దతు ధర (%మీర్రా%)ని నిర్ణయించింది. ఇందులోభాగంగా గోధుమల ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.150 పెంచి రూ.2,425కి చేరుకుంది. ఇది ఇప్పటివరకు క్వింటాల్‌కు రూ.2,275గా ఉంది. ఆవాలపై ఎంఎస్‌పీ క్వింటాల్‌కు రూ.300 పెంచి క్వింటాల్‌కు రూ.5,650 నుంచి రూ.5,950కి పెరిగింది. అదేవిధంగా, కందుల ఎంఎస్‌పిని క్వింటాల్‌కు రూ.210 పెంచాలని నిర్ణయించారు. దాని కొత్త ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.5,650గా మారింది. ఇది గతంలో క్వింటాల్‌కు రూ.5440గా ఉంది. ఇది కాకుండా కందులుపై ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.275 పెంచి క్వింటాల్‌కు రూ.6,425 నుంచి రూ.6,700కి పెంచారు. కుసుమ ధర రూ.5,800 నుంచి రూ.140 పెరిగి రూ.5,940కి చేరింది.రైతులకు వారి పంటలకు ప్రభుత్వం హామీ ఇచ్చే కనీస మద్దతు ధర ఎమ్ఎస్పీ అంటారు. ప్రభుత్వం రైతుల నుంచి పంటలను కొనుగోలు చేసే ధర ఇది. పంటల ధరల్లో హెచ్చుతగ్గుల వల్ల నష్టాల నుంచి రైతులను రక్షించడమే దీని లక్ష్యం. ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ .. రైతుల సంక్షేమం కోసం కేంద్రం కట్టుబడి ఉందన్నారు. పంజాబ్-హర్యానా సరిహద్దులో ఉన్న రైతుల గురించి కూడా ప్రస్తావించారు. రైతుల సంక్షేమానికి పూర్తి కట్టుబడి ఉన్నామని, రైతులకు మేలు చేసే అనేక నిర్ణయాలు తీసుకున్నామన్నారు.

హైదరాబాద్ విస్తరణ ప్రణాళికాబద్ధమే

మొదటిపేజీ తరువాయి..

బిల్డర్స్ కోరిక మేరకు బ్యాంకర్స్ తో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన ప్రధాన ప్రభుత్వ శాఖల ద్వారా బిల్డర్స్ కోరుకున్న విధంగా స్పష్టత ఇప్పిస్తామని క్లారిటీ ఇచ్చారు. హైదరాబాద్‌ను విశ్వ నగరంగా మార్చేందుకు తాజా బడ్జెట్లో పదివేల కోట్లు కేటాయించామని, ఆ మొత్తాన్ని క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ కోసం వాడతామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, వరల్డ్ క్లాస్ స్టేడియాలు, స్కిల్ యూనివర్సిటీ వంటి గొప్ప ప్రాజెక్టులతో హైదరాబాద్ మరింత విస్తరించటమే గాక గ్లోబల్ గుర్తింపును సాధించనుందని, ఈ ప్రయత్నంలో బిల్డర్ల పాత్ర కీలకమన్నారు. అపోహలు వీడండి %-% హైదరాబాద్ నగరంలోని సహజ జలవనరులుగా ఉన్న చెరువులు, కుంటలను కాపాడుకునేందుకు హైడ్రా పనిచేస్తోంది తప్ప ఇది ఎవరికీ వ్యతిరేకం కాదని డిప్యూటీ సీఎం క్లారిటీ ఇచ్చారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని పెంచితేనే నిర్మాణరంగం కూడా బలపడుతుందని, నగర విస్తరణ ప్రణాళికాబద్ధంగా జరిగితేనే రాబోయే రోజుల్లో ఇబ్బందులు రావని వివరించారు. ఈ విషయంపై విపక్షాలు చేస్తున్న విష ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన వివరించారు. సంపదను సృష్టించే రంగంలోని బిల్డర్ల సమస్యలను గౌరవించి పరిష్కరిస్తామని, బిల్డర్లంతా ఒక కమిటీని ఏర్పాటు చేసుకుని ఎప్పటికప్పుడు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావచ్చని సూచించారు.

ఈ అంశాలపై సీఎంతో చర్చించి మరోసారి సమావేశమవుదామని తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, క్రెడాయ్ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి, హైదరాబాద్ క్రెడాయ్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, క్రెడాయ్ పూర్వ అధ్యక్షులు శేఖర్, %చీూ=జుణజూ% ప్రెసిడెంట్ విజయ సాయి, తెలంగాణ బిల్డర్స్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రావు, తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. డి ఫాల్టర్లపై కఠిన చర్యలు %-%తెలంగాణలో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లపై క్యాబినెట్ సబ్ కమిటీ బుధవారం సచివాలయంలో భేటీ అయింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మిల్లర్లలో భేటీ అయ్యారు. రవాణా, కస్టడీ, మిల్లింగ్ చార్జీల విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించిందని, ఈ అంశాలపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా మిల్లర్లు కేబినెట్ సబ్ కమిటీ దృష్టికి తెచ్చారు. సన్న

జిల్లా మాధ్యమిక విద్యాధికారి ఆకస్మిక తనిఖ

నార్నూర్ అక్టోబర్ 16(ప్రజా జ్యోతి)

ప్రభుత్వ జూనియర్ కళాశాల నార్నూర్ లో ఇయర్మిడియట్ జిల్లా విద్యాధికారి సి. రవిందర్ కుమార్ బుధవారం అకస్మిక తనిఖీ చేశారు. కళాశాల రికార్డులు, బోధన సిబ్బంది యొక హాజరు రిజిస్టర్ విద్యార్థుల హాజరు పట్టిక పరిశీలించిన తర్వాత కళాశాలలో

విద్యార్థుల హాజరు శాతం పెంచి, మేరుగైన ఫలితాల కోసం ఉపాధ్యాయులందరు గొప్ప సంకల్పంతో పని చేయాలని గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు విద్యాప్రమాణాలు పేంచి పోటీ పరీక్ష లలో రాణించే విధంగా తయారు చేయాలని సూచించారు. ఆయనతో పాటు, అఫీస్ సూపరీన్ టెండేంట్ మోసీన్, మురళీ కళాశాల ప్రిన్సిపాల్ కె.వి. కేశవులు అధ్యాపకులు పి. దనయ్ కుమార్, కె.బాలాజి, కె. వెంకటరమణ ఎల్. సుజాత, డి. సుజాత, సిహెచ్. పుష్ప, జ్యాలేంధర్ బోధనేత సిబ్బంది పి. గజానంద్ ఆర్. కృష్ణవేణి. రుక్మిణి లు ఉన్నారు.

ఘనంగా నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకారం

నిర్మల్ టౌన్ ప్రజాజ్యోతి :

నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం అట్టహాసంగా నిర్వహించారు కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ గా సోమా భూమా రెడ్డి, వైస్ చైర్మన్ గా ఈటెల శ్రీనివాస్, డైరెక్టర్ లతో వ్యవసాయశాఖ అధికారి ప్రమాణస్వీకారం చేయించారు. ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ హాజరయ్యారు. మున్సిపల్ చైర్మన్ నూతన మార్కెట్ చైర్మన్ మరియు పాలకవర్గం , సభ్యులను సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో రైతుల శ్రేయస్సు కోసం కృషి చేస్తుందని అన్నారు. నూతన పాలక మండలిని పలువురు ఘనంగా సన్మానించారు.

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్

- రెండవ సెమిస్టర్ పరీక్షలు రాస్తున్న శిక్షణ కానిస్టేబుళ్లు
- నలుగు రోజులపాటు జరగనున్న పరీక్షలు
- పరీక్షలు రాస్తున్న 254 మంది శిక్షణ కానిస్టేబుళ్ళు
- నిజామాబాద్ నుండి విచ్చేసిన పరీక్షల నిర్వాహకులు

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 16, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా శిక్షణ కేంద్రం నందు శిక్షణ తీసుకుంటున్న కానిస్టేబుల్ ల కు రెండవ సెమిస్టర్ చివరి పరీక్షలు ఉన్నందున జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ బుధవారం ఉదయం పరీక్షా కేంద్రాలను సం దర్శించి పరిశీలించారు. 9 నెల ల పాటు శిక్షణను తీసుకొని చి వరి రాత పరీక్షలను రాస్తున్న 254 మంది శిక్షణ కానిస్టేబు ళ్ళు. నాలుగు రోజులపాటు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతి ఒక్కరు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీ ర్ణులు కావాలని జిల్లా ఎస్పీ కోరుకున్నారు. నిజామాబాద్ నుండి విచ్చేసిన ప్రత్యేక పరీక్షల నిర్వహకులు ఆదిలాబాద్ జిల్లా లోని శిక్షణ

కానిస్టేబుల్ లకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలి పారు. బుధవారం ఉదయం భారతీయ న్యాయ సంహిత, భారతీయ సాక్ష్య అధినీయం, బిఎస్ఏ లలో పరీక్షను శిక్షణ కానిస్టేబుల్ రాస్తున్నట్లు మిగిలి న వాటిలో తదుపరి మూడు రోజులు పరీక్షలు ఉండబోతున్న ట్లు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ సి సమయ్ జాన్ రావు, నిజా మాబాద్ సిటిసి ఎసిపి సయ్యద్ మస్తాన్ అలీ, ఆర్ఐ కార్తీక్, ఆర్ ఎస్ ఐ రాకేష్, సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

వాయుగుండంతో తెలంగాణకు అలర్ట్

నాలుగు రోజుల పాటు వర్షాలు

హైదరాబాద్,అక్టోబర్16(ప్రజాజ్యోతి):

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఈ మేరకు రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, నల్లగొండ, హైదరాబాద్ జిల్లాల్లో వర్షం పడే ఛాన్స్ ఉందని తెలిపింది. వాతావరణ కేంద్ర అంచనాలతో ప్రభుత్వం అప్రమత్తమైంది. లోతట్టు ప్రాంతాలను ప్రజలను అలర్ట్ చేసింది. భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలను అప్రమత్తం చేసింది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా ఆంధ్రప్రదేశ్ లోనూ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. దక్షిణకోస్తా, రాయలసీమలో కొన్ని ప్రాంతాలకు భారీ నుండి అతిభారీ వర్షసూచన ఉన్నట్లు తెలిపింది. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో ఆకస్మిక వరదలు (ఎ÷-లాష్ ఫ్లడ్) సంభవించే అవకాశం ఉందని పేర్కొంది. భారీ వర్షాలు కురిసే అశకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పెన్నా నది పరీవాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అలర్ట్ చేసింది. సహాయక చర్యల కోసం జిల్లాల్లో 5 ఎస్డీఆర్ఎఫ్, 2 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ప్రభుత్వం రంగంలోకి దింపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రస్తుతం చెన్నైకి 280 కి.మీ, పుదుచ్చేరికి 320 కి.మీ, నెల్లూరుకి 370కి.మీ దూరంలో కేంద్రీకృతమై.. పశ్చిమ వాయువ్య దిశగా 15కిమీ వేగంతో కదులుతున్నట్లు వెల్లడించింది.

విద్యార్థినీ విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల లో పాల్గొనవచ్చు

ఇంటర్మీడియట్ వరకు ఉన్న విద్యార్థులకు ఒక అంశం, డిగ్రీ ఆపై స్థాయి విద్యార్థులకు ఒక అంశం పై పోటీల నిర్వహణ

ఉత్తమంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు : జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 16, (ప్రజా జ్యోతి)

పోలీసు అమరవీరుల సంస్మర ణ వారోత్సవాలు (ఫ్లాగ్ డే) ను పురస్కరించుకొని జిల్లా వ్యా ప్తంగా ఉ న్న విద్యార్థినీ విద్యా ర్థులకు ప్రత్యేక వ్యాసరచన పో టీలను నిర్వహించడం జరుగు తుందని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం తెలిపారు. విద్యార్థులందరూ తెలుగు, ఉ ర్దూ, ఇంగ్లీష్, భాష లలో వ్యాసరచనల పోటీలలో పాల్గొనవచ్చని తెలిపారు.12వ తరగతి వరకు ఉన్న విద్యార్థు లకు %యిబఎఅశీబం బఖస్త్రవ శీట ఎశీఎఅశ్రీవ జూస్త్రశీఅవ – జుఅస్త్రశ్రీఅంస్త్ర% భాష లో, విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం తెలుగు, ఉర్దూ, భాషల లో పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిగ్రీ, ఆ పై స్థాయి విద్యార్థులకు %ఎఎ తీశీశ్రీవ శీఅ ఖుఎఅఅస్త్ర ఎవశ్రీఖఅస్త్రుఖుఖ ఖ ఎతీబ స్త్ర టతీవవ ఇ%ఖవ%. ఇంగ్లీష్ లో, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర అనే అంశంలో తెలుగు, ఉ ర్దూ, భాషలలో వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరు గుతుందని తెలిపారు. ఈ పోటీ లు ఈనెల 20వ తారీకు నుండి 26వ తారీకు వరకు నిర్వహిం చబడతాయని తెలిపారు. పో లీస్ డిపార్ట్మెంట్ వారు సూచిం చిన లింకు ద్వారా ఆన్ లైన్ లో ఈ వ్యాసరచన పోటీలలో వి ద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన వచ్చని అన్నారు. ఉత్తమ ప్రతి భ కనబరిచిన విద్యార్థినీ విద్యా ర్థులలో మొదటి మూడు బహు మతులను ఆదిలాబాద్ జిల్లా లో జిల్లా ఎస్పీ ద్వారా ప్రధానం చేసి, రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని తెలి పారు. ఈ వ్యాసరచన పోటీల్లో పాల్గొనే విద్యార్థులు 500 పదా లకు మించకుండా వ్యాసరచన పోటీలలో పాల్గొనాల్సి ఉంటుం దని పేర్కొన్నారు.

షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ పోటీలు.

జిల్లాలోని విద్యార్థిని విద్యార్థు లు యువత ఔత్సాహిక ఫోటో గ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు, చిన్న డైరెక్టర్లకు, ప్రజలందరికీ పోలీసులు చేసిన సేవలకు సం బంధించిన ఫోటోలు లేదా, రో డ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలు కమ్యూనిటీ పోలీసింగ్, మూఢ నమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర పరిస్థి తుల్లో పోలీసుల స్పందన, ప్ర కృతి వైపరీత్యాలలో పోలీసు లు చేసే సేవ, ఇతర పోలీసు కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలపై మూడు నిమిషాల కు తగ్గకుండా షార్ట్ ఫిలిం వీడి యోలను రూపొందించాలని, ఉత్తమ మొదటి మూడు ఫోటో లను, వీడియోలను జిల్లా స్థా యిలో బహుమతిని ప్రధానం చేస్తూ రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీల్లో పా ల్గొనే విధంగా అర్హత లభిస్తుం దని తెలియజేశారు. ఈ ఫోటో లను,వీడియోలను ఈనెల 27 తారీకు లోగా వివరాలతో సహా జిల్లా పోలీసు ఆన్ లైన్ లో పొందుపరిచిన లింకు ద్వారా వివరాలను జత చేసి వీడియో లను, ఫోటోలను అప్ లోడ్ చేయాలని సూచించారు.

పత్తి రైతు చిత్తు..

గులాబి రంగు పురుగుతో రైతులు సతమతం

తీసుకున్న అప్పు తీర్చేది ఎలా ?.. పత్తి సాగులో కోలుకోలేని రైతులు

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి అక్టోబర్ 16

బజార్ హత్నూర్ మండలంలోని పత్తి సాగులోను రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు విత్తనాలు నాటినప్పటి నుంచి పంట చేతికొచ్చే వరకు సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. దిగుబడి వచ్చిన తగిన ధర ఉండడం లేదు ఈ ఏడాది వర్ష వల్ల దిగుబడి గణనీయంగా తగ్గుతోంది వాతావరణం బాగా అనుకూలిస్తే పది నుంచి 12 క్వింటాళ్ల సగటు దిగుబడి సాధించే అవకాశం ఉన్న ఈ ఏడాది మాత్రం, ఐదు నుంచి ఏడు క్వింటాళ్ల వరకు వస్తే గొప్పగా రైతులు చెబుతున్నారు బజార్హత్నూర్ మండలంలోని లక్షల ఎకరాల్లో పత్తి సాగు అయింది అధికవర్షాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు చాలా ప్రాంతాల్లో పత్తి పైరుకు గులాబీ పురుగు ఇతర పేను బంక తెగుళ్లు ఎక్కువగా ఆశించాయి, వర్షాలు కురుస్తుండడం ముసురు పట్టడం వల్ల ఈ తెగుళ్లు మరింత పెరిగి ఇప్పటికీ తెగుళ్ల దాటికి కొమ్మలు ఆకులు పురుగులు తినేస్తున్నాయి ఒకవైపు వర్ష భావంతో పైరు ఎదుగుదల తగ్గుతుండగా తెగుళ్ల దాటికి మరింత నష్టం జరుగుతుంది అని యువ రైతు నాగభూషణ్ తన ఆవేదాన్ని వ్యక్తం చేస్తున్నారు కావున ప్రభుత్వం నిర్ణయించి కనీస మద్దతు ధర రైతులకు కల్పించాలని రైతులు కోరుతున్నారు

గత పదేళ్లలో మీరేం చేశారో గుర్తుకు తెచ్చుకోండి

బీఆర్ఎస్ పనికట్టుకుని బురద జల్లే ప్రయత్నం

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

హైదరాబాద్,అక్టోబర్16(ప్రజాజ్యోతి):

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక.. బీఆర్ఎస్ పనికట్టుకుని బురద జల్లే పనిలో పడ్డారని ప్రభుత్వ సలహారు షబ్బీర్ అలీ ఆరోపించారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పార్టీకి కొంత సమయం ఇచ్చే వాళ్ళమని, కానీ కేటీఆర్.. హరీష్ లు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు.

కేసీఆర్ కనిపించడం లేదు.. ప్రతిపక్ష నాయకుడు ఎవరు అనేది అర్థం అవ్వడం లేదని ఆయన అన్నారు. గత పదేళ్ల లో మీరేం చేశారో గుర్తుకు తెచ్చుకోండని, నేను ప్రతిపక్ష నేతగా ఉంటే.. నా వెంట ఉన్న ఆరుగురు ఎమ్మెల్సీలు లాక్కున్నారన్నారు. గంట సమయం ఇవ్వకుండా నా సెక్యూరిటీ.. బుల్లెట్ ప్రూఫ్ తీసేశారని, మళ్ళీ ఇప్పుడు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారన్నారు షబ్బీర్ అలీ. 48 మంది ఎమ్మెల్యేలను పార్టీ ఫిరాయింపులు చేసింది మీరు అని, తలసాని టీడీపీ ఎమ్మెల్యేగా ఉండి మంత్రిగా ప్రమాణం చేయించారన్నారు. అప్పుడు గుర్తు లేదా.. సిగ్గులేకుండా ఇప్పుడు మాట్లాడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. మా పార్టీ ఇప్పటి వరకు ఎప్పుడు అలా చేయలేదని ఆయన అన్నారు. బీఆర్ఎస్ హయంలో మైనార్టీలకు ఏం చేశారు, మైనార్టీలకు మెడికల్ కాలేజి ఇచ్చారా..? అని ఆయన ప్రశ్నించారు. ఇందిరమ్మ కమిటీలతో ఇండ్లు ఇచ్చేందుకు జీఓ ఇచ్చారని, సోషల్ మీడియా లో ఇందిరమ్మ కమిటీల పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు ప్రచారం చేసే వాళ్లకు సిగ్గ శరం ఉండాలని, పిచ్చి మాటలు మాట్లాడకండన్నారు. మైనార్టీల కోసం183 సీట్ల లా కాలేజి ఇచ్చామని, 2 ఫార్మసీ కాలేజీలు ఇచ్చామన్నారు. కేసీఆర్ కాలేజీలు మూసేశారు.. మేము తెరిపించే పనిలో ఉన్నామన్నారు. కేటీఆర్.. హరీష్ లకు డీఎస్సీ ఎలా వేయాలి..? తెలుసా మీకు.. గ్రూప్ పరీక్షలు ఎలా పెట్టాలి అనేది తెలుసా..? మేము డీఎస్సీ..గ్రూప్స్ ఎలాంటి వివాదం లేకుండా వేస్తున్నాం..మీ కంటికి కనిపించడం లేదా..? అని షబ్బీర్ అలీ అన్నారు. అంతేకాకుండా..'తెలంగాణ నీ లూటీ చేసిన దొంగలు బీఆర్ఎస్ వాళ్ళు, దొంగల గురించి ఏం మాట్లాడాలి. గురుకులాల కి లాక్ లు వేయడం కరెక్ట్ కాదు. మూడేళ్లు కేసీఆర్ ఇవ్వలేదు బకాయిలు. బీఆర్ఎస్ నేతలు.. వెంటపెట్టుకుని తాళాలు వేయించారు.

కాంగ్రెస్ నీ బదానం చేసే పనిలో బీఆర్ఎస్ ఉంది. మోడీకి రేవంత్.. నేను భయపడము, ఈడీ విచారణకు ఇద్దరం వెళ్లినం.. మమ్మల్ని వదిలేయలేదు. మీరు వెళ్ళారా ఈడీకి, కోడి గుడ్డుకు ఇచ్చే పైసలు కూడా కేసీఆర్ పెండింగ్ పెట్టిండు, మూడేళ్లు గా బిల్లులు ఇవ్వకుండా ఆపింది కేసీఆర్. మూసీపై ఇంకా డీపీఆర్ కాలేదు, మీలాగా డీపీఆర్ లేకుండా ప్రాజెక్టులు కట్టం. డీపీఆర్ కాకుండా పని చేస్తే.. మేమే మా ప్రభుత్వాన్ని అడుగుతాం' అని షబ్బీర్ అలీ అన్నారు.

జీహెచ్ఎంసీ పరిధిలో పార్టీ బలోపేతమవ్వాలి

అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రచారం చేయండి

టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ వెల్లడి

హైదరాబాద్ జిల్లా పార్టీ నేతలతో సమీక్షా సమావేశం

హైదరాబాద్,అక్టోబర్16(ప్రజాజ్యోతి):

గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ జిల్లా పార్టీ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన అంశాలపై పీసీసీ చీఫ్, నేతలతో క్షుణ్ణంగా చర్చించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని మొత్తం 150 డివిజన్ల వారీగా పార్టీ బలాబలాలు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై రూట్ మ్యాప్ తయారుచేయాలని, అదే విధంగా నగర స్థాయిలో కాంగ్రెస్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని పీసీసీ చీఫ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, కార్యదర్శులు విష్ణునాథ్, విశ్వనాథం, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు కె కేశవరావు, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ-టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజారుద్దీన్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, సమీరుల్లా, కార్పొరేషన్ చైర్మన్‌లు, టీపీసీసీ ఆఫీస్ బేరర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. క్లీన్ స్వీప్ చేయాలి %-% ఇప్పటికే నిజామాబాద్, వరంగల్ జిల్లాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేసి క్షేత్రస్థాయి నేతలతో సమీక్ష పూర్తిచేసిన పీసీసీ చీఫ్ బుధవారం హైదరాబాద్ జిల్లా పరిధిలో పార్టీ పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. నగర స్థాయిలో పార్టీలో దీర్ఘకాలంగా పనిచేస్తున్నవారికి సంస్థాగత బాధ్యతలు అప్పగించటం, క్రియాశీలంగా క్షేత్రస్థాయిలో ఉన్నవారికి జీహెచ్ఎంసీ ఎన్నికలలో వారికి అవకాశం ఇవ్వనున్నట్లు పీసీపీ చీఫ్ స్పష్టం చేశారు. జిల్లా పార్టీ కమిటీ నిర్మాణంలోనూ చురుకైన నేతలకు ప్రాధాన్యత ఇస్తామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో డివిజన్ల వారీగా పార్టీకి వచ్చిన ఓట్లను ఆయన పరిశీలించి, విశ్లేషించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు తర్వాత ఈ బలం మరింత పెరిగిందని, పథకాలను జనంలోకి తీసుకుపోవటం ద్వారా గెలుపును ఖాయం చేసుకుందామని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ లెక్కలు మారుద్దాం %-% 2020 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 150 డివిజన్లలో మూడు చోట్ల మాత్రమే కాంగ్రెస్ గెలవగా, ఆ ముగ్గురిలో ఏఎస్ రావు నగర్ కార్పొరేటర్ పార్టీని వీడినా, కాంగ్రెస్ తన పోరాటాన్ని సాగించింది. అప్పట్లో 56 స్థానాల్లో గెలిచిన బీఆర్ఎస్, ఎంఐఎం మద్దతుతో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం పీఠాన్ని దక్కించుకున్నా.. గ్రేటర్‌లో గట్టి పోటీకే పరిమితమై, సీట్లు దక్కించుకోలేకపోయింది. కానీ, ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో పలువురు ఎమ్మెల్యేలు, నేతలు

కాంగ్రెస్ పార్టీలో చేరటంతో క్షేత్రస్థాయిలో బలం పెరిగింది. ఈ క్రమంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పీసీసీ చీఫ్ భావిస్తున్నారు. డివిజన్ల వారీ ఎజెండా %-% స్థానిక సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించేందుకు నేతలు చొరవ చూపాలని ఆయన డివిజన్ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఎంఐఎం ప్రభావిత ప్రాంతాలలోనూ పోటీ ఉంటుందని, అక్కడా కార్యకర్తలు పూర్తి సన్నద్ధతతో పనిచేయాలన్నారు. చురుకుగా పనిచేసే కార్యకర్తలను గుర్తించి, వారికి స్థానికంగా బాధ్యతలు అప్పగించాలని నేతలకు సూచించారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో డివిజన్ల వారీ ఎజెండాను రెడీ చేయాలని, అప్పుడే విజయం సాధించటం సాధ్యమవుతుందని క్లారిటీ ఇచ్చారు. గెలుపుపై అతివిశ్వాసంతో ఇంటికే పరిమితమైతే కుదరదని, ఇకపై నేతలంతా జనంలో ఉండాలని అల్టిమేట్టమ్ జారీ చేశారు. అంతా బాగుంది %-% బుధవారం నాటి సమావేశానికి ముందు వరంగల్ జిల్లా కాంగ్రెస్ విభేదాలపై టీపీసీసీ చీఫ్ స్పందించారు. కొందరు కార్యకర్తల అత్యుత్సాహంతోనే అక్కడి నేతల మధ్య అపోహలు ఏర్పడ్డాయని వివరించారు. ఈ అంశంపై ఇప్పటికే కొందరు వరంగల్ నేతలు తనని కలిశారని, సమస్యలు పరిష్కరించుకోవాలని వారికి సూచించామని చెప్పారు. పార్టీ అంతర్గత విషయాలను తాము సరి చేసుకుంటామని, అతి త్వరలో సమస్యలన్నీ తీరిపోతాయని పీసీసీ చీఫ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

మూడు కోట్ల అవినీతి నివేదిక ఎక్కడ...?

- అడ్డాకుల గ్రామపంచాయతీ అక్రమాల విచారణ నివేదిక మాయం
- నాలుగు నెలలైనా జిల్లా కలెక్టర్, డి పి ఓ కు అందని నివేదిక
- జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

అడ్డాకుల, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)
మూడు కోట్ల అవినీతి నివేదిక మాయమైంది. అడ్డాకుల గ్రామపంచాయతీ అవినీతిపై విచారణ చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి పండరి నాథ్ ను అప్పటి జిల్లా కలెక్టర్ రవి నాయక్ ఆదేశించగా విచారణ చేపట్టిన డీపీఎల్ ఓ నివేదికను తొక్కి పెట్టారు... విచారణ చేపట్టి నాలుగు నెలలైనా జిల్లా కలెక్టర్, డి.పి.ఓ లకు అవినీతిపై జరిపిన విచారణ నివేదిక ఇంతవరకు అందలేదు..... ఇందుకు కారణం డివిజనల్ పంచాయతీ అధికారి నిర్లక్ష్యం.అవినీతిని రూపుమాపాల్సిన అధికారులే దానికి వత్తాసు పలుకుతున్నట్లు ఈ సంఘటన చూస్తే అర్థమవుతుంది.... ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అడ్డాకుల గ్రామపంచాయతీలో మూడు కోట్ల అవినీతి జరిగిందని కొంతమంది సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకోగా విషయం బయటకు వచ్చింది. చాలా పనులు చేయకుండానే చేసినట్టుగా ఎంబి రికార్డులు సృష్టించి నిధులు కాజేసినట్టు తెలిసింది. ఒక నెంబర్ తో ఒకే పని రెండుసార్లు చేసినట్టుగా ఎంబి రికార్డులు తయారుచేసినట్లు, మరియు గ్రామంలో జిమ్ము , చిన్నపిల్లల పార్క్ ఏర్పాటు చేశారని, కొన్ని

సందర్భాలలో ఎలాంటి పనులు చేయకుండానే అడ్వాన్స్ చెక్కులు ఒక వ్యక్తి పేరుపై ఇవ్వడం జరిగిందని, ఐదు సంవత్సరాలలో జరిగిన అవినీతి మొత్తం మూడు కోట్లు రూపాయలకు పైగా జరిగిందని గత నాలుగు నెలల కింద కొన్ని వార్తాపత్రికలు, యూట్యూబ్ ఛానల్ లలో ప్రసారమయ్యాయి. దీనికి స్పందించిన అప్పటి జిల్లా కలెక్టర్ రవి నాయక్ అడ్డాకుల గ్రామపంచాయతీ అవినీతిపై విచారణ జరిపించాలని డివిజనల్ పంచాయతీ అధికారిని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఆదేశానుసారం అడ్డాకుల గ్రామపంచాయతీలో గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శులు జయవర్ధన్ రెడ్డి, శ్రీనివాసులు నాయక్, నాగేష్, సరస్వతి లను డివిజనల్ పంచాయతీ అధికారి పండరీ నాథ్ రెండు రోజుల పాటు గ్రామపంచాయతీలో విచారణ చేపట్టారు. అనంతరం నివేదిక ఎక్కడుందో ఎవరికి తెలియడం లేదు. అడ్డాకుల గ్రామపంచాయతీలో జరిగిన అవినీతిపై చేపట్టిన విచారణ నివేదికకు సంబంధించిన జిరాక్స్ కాపీలు ఇవ్వాల్సిందిగా అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన రవికుమార్ గౌడ్ జిల్లా కలెక్టర్, డి పి ఆర్ ఓ కార్యాలయాలలో మూడు నెలల కింద ఆర్.టి.ఐ కింద దరఖాస్తు చేసుకున్నారు. ఎలాంటి నివేదిక తమ కార్యాలయానికి అందలేదని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి లెటర్ వచ్చింది. అనంతరం నెల రోజుల తర్వాత డి.పి.ఓ కార్యాలయానికి దరఖాస్తు చేసుకోగా నెల రోజుల వరకు ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో ఆర్.టి.ఐ కింద డి.పి.ఓ కు మొదటి ఆపిల్ చేసుకోవడం జరిగింది. మొదటి అప్పీల్ చేసిన నెల రోజుల తర్వాత గ్రామ పంచాయతీకి సంబంధించిన విచారణ నివేదిక ఇంకా మా కార్యాలయానికి అందలేదని డి.పి.ఓ కార్యాలయం నుండి సమాధానం వచ్చింది. జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించిన తర్వాత రెండు రోజులకు విచారణ చేపట్టినా అట్టి నివేదిక నాలుగు నెలలైనా ఇంతవరకు జిల్లా కలెక్టర్, డి.పి.ఓ కార్యాలయాలకు అందకపోవడంతో విచారణ అధికారిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయం గురించి బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. వారం లోపల నివేదిక అందజేస్తాం. అడ్డాకుల గ్రామపంచాయతీ అవినీతిపై విచారణ చేపట్టిన డివిజనల్ పంచాయతీ అధికారి పండరీనాథ్ ఇటీవల రిటర్మెంట్ కావడం జరిగింది. వారంలోనే నివేదికను అందజేస్తాం. నసీర్ ఇన్చార్జి డివిజనల్ పంచాయతీ అధికారి. మహబూబ్ నగర్.త్వరలోనే నివేదిక ఇస్తాము...
గతంలో ఇక్కడ పనిచేసిన డివిజనల్ పంచాయతీ అధికారి పండరి నాథ్ అడ్డాకుల గ్రామపంచాయతీ పై జరిగిన అవినీతి నివేదికను ఇంతవరకు మాకు సమర్పించలేదు. గత వారం రోజుల క్రితం రిటర్మెంట్ కావడం జరిగింది. త్వరలోనే అడ్డాకుల గ్రామపంచాయతీ లో చేపట్టిన విచారణ నివేదికను అందిస్తాం..
పార్థసారథి....జిల్లా పంచాయతీ అధికారి. మహబూబ్ నగర్.

పేదరికం చదువుకు అడ్డు కాదు

సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్.

గద్వాల్(ప్రజాజ్యోతి) అక్టోబర్ 16:
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలో నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రుల పడ్డ కష్టాలను చూసి వారి యొక్క

కలలను సహకారంచేసిన ప్రవళికను నేడు వారి స్వగృహంలో సామాజిక విప్లవం కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ పేదరికం చదువు అని.మల్దకల్ మండల ఎం.బీ.బీ.ఎస్ సీటు సాధించిన ప్రవలిక ను అభినందిస్తూ పూల బొకే శాలువాతో సన్మానించారు.డాక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ,కష్టపడితే అపజయాలు కూడా జయాలుగా మలుచుకోవచ్చని. పుట్టిన నెలకు సమాజానికి మనం ఏదో రకంగాఉపయోగపడాలని తపన ఉంటే ఏదైనా సాధించవచ్చని.బాగా చదివి ఎం.బి.బి.ఎస్ సీటు సాధించిన ప్రవళికను అందరు ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు.అదే విధంగా తల్లి దండ్రులు రాజారత్నం,ప్రభావతి నీ అభినందించారు.లింగ వివక్ష లేకుండా కొడుకులతో పాటు సమానంగా కూతుర్లను కూడా ఉన్నత చదువులకు పిల్లల చదువు కొరకు వారు ప్రయాసపడిన కష్టంకి తగిన ఫలితం లభించిందని.ఇదే ప్రోత్సాహం అందరి పిల్లల తలిదండ్రులు ఇవ్వాలని. అలాంటప్పుడే పిల్లలు చదువులో మంచి ఫలితాలు సాధిస్తారు అని.డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.

భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 16:
జోగులాంబ గద్వాల్ జిల్లా మాజీ డిసిసి అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్ రెడ్డి తనయుడు రామచంద్ర రెడ్డి నిన్న రాత్రి మూడు గంటల సమయంలో కారు ప్రమాదంలో మరణించాడు.అట్టి విషయం తెలుసుకున అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కుర్తిరాయల్ చెరువు గ్రామంలోని పటేల్ ప్రభాకర్ రెడ్డి వారి

నివాసంలో భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం పటేల్ ప్రభాకర్ రెడ్డిని ఓదార్చడం జరిగింది.వీరి వెంట టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మహబూబ్ నగర్ జిల్లా ఎస్ ఏ,వినోద్ కుమార్ అలంపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పటేల్ రామచందర్ రెడ్డి అంతిమ యాత్ర లో హాజరైన ఎమ్మెల్యే

గద్వాల అక్టోబర్ 16(ప్రజా జ్యోతి ప్రతినిధి):
గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం పరిధిలోని అనంతపురం సమీపంలో దయ్యాల వాగు దగ్గర బుదవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,మాజీ డి సి సి

అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి తనయుడు పటేల్ రామచందర్ రెడ్డి మృతి చెందారు.వారి స్వగృహం లోని కుర్తి రావుల చెరువు గ్రామంలో అంతిమ యాత్రలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని పాడెను మోసారు.ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థించారు.ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):
నారాయణపేట జిల్లా మఖ్తల్ పోలీసు స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మఖ్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ నేరాలు, బాల్యవివాహాలు,కమ్యూనల్ గొడవలకు వెళ్లరాదని,సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టరాదని,వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల కార్మిక వ్యవస్థ,సీసీ కెమెరాల ఉపయోగం మొదలగు పలు సామాజిక అంశాలపై మక్తల్ పోలీసులు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని లాటరీ తగిలిందని, తక్కువడ్డికి లోన్ ఇస్తామని, గిఫ్ట్ ప్యాక్ లు వచ్చినాయి అని, తక్కువ రేట్ కి వాహనాలు దొరుకుతాయని, ఎవరైనా పై అధికారి వాట్సాప్ డీపీ పెట్టుకుని వాట్సాప్ లో మెసేజ్ చేసి డబ్బులు పంపమని అడిగితే పంపరాదు అని, మొబైల్ ఫోన్లో బ్లూ లింక్స్ ఓపెన్ చేయరాదని, ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్పరాదని మొదలగు మోసపూరిత ఆశలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు అనుకోకుండా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు, లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకరయ్య, హెడ్ కానిస్టేబుల్ లాల్ సింగ్, హోంగార్డ్ శంకర్ నాయక్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలులో పార్టీలకు అతీతంగా పని చేద్దాం

షాపూర్ గ్రామం ఆదర్శమవ్వాలి

పండుగొల్ల సాయన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16(ప్రజా జ్యోతి):
ప్రభుత్వ పథకాల అమలులో ఖిల్లా ఘనపురం మండలం షాపూర్ గ్రామం అందరికీ ఆదర్శవంతంగా ఉండేలా ప్రభుత్వ పథకాల అమలు చేపడదామని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు.షాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పండుగొల్ల సాయన్న విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పండుగొల్ల సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.షాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం తో పాటు గ్రామం ప్రజలు ఎంతో ఐక్యతగా ఏర్పడి గ్రామంలో పండుగొల్ల సాయన్న లాంటి సాహస వీరుడు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.షాపూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని

మొట్టమొదటగా గ్రామంలో ఇల్లు లేని నిరుపేదల ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా ప్రజలంతా ఐక్యంగా ఉండి వారిని గుర్తించాలని ఎమ్మెల్యే గ్రామస్తులకు సూచించారు.అనంతరం గ్రామస్తులు నాయకులు ఎమ్మెల్యే గారికి

శాలువాలతో సన్మానం చేశారు.కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సిసిఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే తెరువాలి

పత్తికి మద్దతుధర గుజరాత్ తరహా తెలంగాణలో ఇవ్వాలి

వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16(ప్రజా జ్యోతి):
సీసీఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే తెరవాలని, గుజరాత్ లో క్వింటాలు ఇస్తున్న మద్దతుధరతెలంగాణ రైతులకు ఇవ్వాలని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.తెలంగాణ భవన్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు.గుజరాత్ లో ఉన్న పత్తి ధర తెలంగాణ రైతుల పత్తికి ఇవ్వాలని,తెలంగాణ నుండి ఉన్న కేంద్రమంత్రులుతద్దరూతో విషయంలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఇంకా ఎందుకు తెరవలేదని ప్రశ్నించారు?.వానలతోలంగా పత్తిని స్టాక్ పెట్టుకోలేక తెలంగాణ రైతులు సతమతం అవుతున్నారని,దళారుల చేతుల్లోకి రైతులనుతోట్టేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు.దిక్కులేని పరిస్థితులలో రైతులు మద్దతుధరతోంటాలుతోత్తికి రూ.7521 కి బదులు రూ.5500కు అమ్ముకుంటున్నారని అన్నారు.గుజరాత్ రాష్ట్రంలో క్వింటాలుతోత్తి రూ.8257కుతోంటున్నారని,గుజరాత్ రాష్ట్రంలో పత్తికి రూ.8257 ఎందుకు ? తెలంగాణ రైతులకు రూ.7521 ఎందుకు అని మండిపడ్డారు?గుజరాత్ రైతులే దేశభక్తులాతో తెలంగాణ రైతులు దేశ అభ్యున్నతికితోషిచేయడం లేదా అని ప్రశ్నించారు?.రాష్ట్రానికి ఉన్న ఇద్దరు కేంద్రమంత్రులుతోన్నడైనా రైతులతోమస్యల మీదతోష్టిపెట్టారా అని విమర్శించారు.?తోసీఆర్ మీద విమర్శలు చేయడం తప్ప మీరు ఇంత వరకు ఏం చేశారని ప్రశ్నించారు?.ఇద్దరు కేంద్ర మంత్రులు వెంటనే గుజరాత్ లో ఉన్న పత్తి ధర తెలంగాణకుతోందేలాతోషిచేయాలని,వెంటనే

సీసీఐ కొనుగోలు కేంద్రాలు తెరిపించాలని డిమాండ్ చేశారు.మూసీ ప్రక్షాళనకు అడ్డొస్తే పండబెట్టి తొక్కుతా .. దగ్గరుండి పనిచేయిస్తాతోంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో రెండున్నర కోట్ల మంది ఆధారపడ్డ వ్యవసాయ రంగం పట్ల బాధ్యత లేదా అని అడిగారు.?రైతుబంధు జాడలేదు, క్వింటాలుకు రూ.500 వడ్ల బోనస్ ఊసులేదని.. పండిన ధాన్యానికితోనస్ కోసం వడ్లహామీణ్యత పేరుతో ఆంక్షలు విధిస్తున్నారని అన్నారు.ఒక్కనాడైనా తెలంగాణ రైతులతోయోజనాల కోసం సీఎం, వ్యవసాయ శాఖా మంత్రి డిమాండ్ చేశారా అని విమర్శించారు.పేదల ఇండ్లు కూల్చడమే ఈ ప్రభుత్వానికి మొదటితోధాన్యతనా ?తోభుత్వాన్ని నడపడానికి అప్పులు తెస్తున్నాం అని చెబుతూ ..రూ.లక్షన్నర కోట్లతోతోసీని ప్రక్షాళన చేస్తాం అని చెప్పడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు.?ప్రభుత్వమేతోదల ఇండ్లను కూలగొడుతూతోరపూరిత చర్యలకు దిగడం సమంజసమేనా అని?నాలుగేళ్ల పిల్లలు కూడా తమ పుస్తకాలు తీసుకుంటాం అని కోరితే రాతిగుండెలు కూడా కరుగుతాయని.. కానీ ఈ ప్రభుత్వం మాత్రం కరగడం లేదని అన్నారు.ప్రజల ఇండ్లు కూల్చడం విప్లవ చర్యనాతో రేవంత్ ను విప్లవకారుడుగాతోల్చడం అవివేకమన్నారు.విధ్వంసపాలకుడుగాతోవంత్ చరిత్రలో నిలబడతాడని,కేసీఆర్ ప్రభుత్వం మీద తొమ్మిదిన్నరేళ్లలోతోంటికాలితో లేచినతోధావులు ఇప్పుడెందుకు నోరుమూసుకున్నందుకు సిగ్గుతో తలవంచుకోవాలన్నారు.ప్రజల జీవితాలు అతలాకుతలం అవుతుంటేతోరు ఎక్కడు ఉన్నారని?బీఆర్ఎస్ పార్టీ హయాంలో ప్రభుత్వ మద్దతు ధరకు మించి ప్రైవేటులో పత్తిని రైతులు అమ్ముకున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వంలో కేవలం 44 లక్షల ఎకరాలలో పత్తి సాగు చేశారని..బీఆర్ఎస్ హయాంలోహరైతులను ప్రోత్సహించి 60 లక్షల పైచిలుకు ఎకరాలకు పత్తి సాగును తీసుకెళ్లామని గుర్తు చేశారు.పత్తి విస్తీర్ణం పెంపునకు తెలంగాణ ఏర్పాటు తర్వాత తీవ్రంగాతోషిచేశామని,తెలంగాణ పత్తి నాణ్యతతో సీసీఐ ఖ్యాతి పెరిగింది అని ..తోసీఐకి వచ్చిన అధిక లాభాలు తెలంగాణ పత్తి నాణ్యత మూలంగానేతోభించాయని సాక్షాత్తూతోసీఐ అధినేత గతంలో చెప్పారని గుర్తు చేశారు.తెలంగాణ భవన్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాజీ కార్పోరేషన్ చైర్మన్ రజనీ సాయిచంద్, బీఆర్ఎస్ నేత కురువ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పరిధిలోని పెండింగ్ లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల అక్టోబర్ 16(ప్రజా జ్యోతి ప్రతినిధి):
మున్సిపల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న లే-అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్.ఆర్.ఎస్.)దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు మున్సిపల్,రెవెన్యూ,నీటి పారుదల శాఖ అధికారులతో ఎల్.ఆర్.ఎస్.దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మున్సిపల్ పరిధిలో ఉన్న ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను మున్సిపాలిటీల వారిగా అడిగి తెలుసుకున్నారు.ప్రతి మున్సిపల్ పరిధిలో రోజుకు కనీసం 15 దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలన్నారు. క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన సమయంలో ప్రభుత్వ భూమి,కోర్టు కేసులు,చెరువులు,కుంటల పరిధిలో ఉన్న భూముల అంశాలను ప్రభుత్వ నిబంధనల మేరకు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పక్కాగా పరిశీలించు కావాలని అధికారులకు సూచించారు. ఎటువంటి తప్పిదాలకు తావు లేకుండా తగిన మార్గదర్శకాలను పాటిస్తూ,సమగ్ర సమన్వయంతో సంబంధిత శాఖ అధికారులు విచారణ నిర్వహించి దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. చేపట్టిన పనులను ప్రతిరోజు పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు,మున్సిపల్ కమిషనర్లు,ఇరిగేషన్ శాఖ ఏఈలు, రెవెన్యూ అధికారులు,టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):
నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని మఖ్తల్,మాగనూర్ మండల కేంద్రాలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మకుండా నేరుగా కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని అమ్ముకోవాలని రైతులకు సూచించారు. రైతులకు కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి రూ.2320, బి గ్రేడ్ రకానికి సాధారణ ధర రూ.2300 రూపాయలు మద్దతు ధర ప్రభుత్వం అందిస్తుంది అని తెలిపారు. రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఆ నాడు

వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ,ఈ నాడు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. నేడు ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా వరి సన్న రకాలకు వరంగల్ రైతు డిక్లరేషన్ లో బాగంగా ఇచ్చిన హామీ మేరకు 500/- బొనస్ ను కూడా అందించనున్నాం అని తెలియజేశారు. అధికారులు ఎలాంటి తప్పిదాలు జరగకుండా రైతులకు సంచులను అందించి, వారి అకౌంట్ లో త్వరగా డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని సుంచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి,పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారి సుదర్శన్,జిల్లా మేనేజర్ దేవదాస్,ఎంపీడీవో రహిమతుద్దీన్, మండల వ్యవసాయ అధికారి సుదర్శన్,మఖ్తల్ పిఎసిఎస్ పిఈఓ రాములు, ఎస్ ఎ. అనంత్ కుమార్,మఖ్తల్,మాగనూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్,గణేష్ కుమార్,మఖ్తల్ టౌన్ అధ్యక్షుడు రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట సురేష్,గాయత్రి అనిల్,ముష్టి లక్ష్మన్న,శివరాంరెడ్డి,చక్రపాణి రెడ్డి,ఉజ్జెల్లి కృష్ణయ్య,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడా జ్యోతిని ప్రారంభించిన కలెక్టర్

* రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికే సీఎం కప్
* జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ సిటీ, అక్టోబర్ 16(ప్రజాజ్యోతి) గ్రామీణ స్థాయి నుండి యువ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ లో సీఎం కప్ పోటీలు నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. సీఎం కప్ క్రీడోత్సవాలకు సంబంధించిన క్రీడాజ్యోతి ర్యాలీ బుధవారం ఉదయం వరంగల్ కు చేరుకుంది. ర్యాలీకి వరంగల్ లోని పోచమ్మ మైదానం వద్ద జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, డిసిపి రవీందర్ ఘన స్వాగతం పలికిన అనంతరం ర్యాలిని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు త్వరలో నిర్వహిస్తున్న సీఎం కప్ గురించి చైతన్యం కల్పించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి ఎక్కువ క్రీడాకారులు పాల్గొనే విధంగా అవగాహన కల్పించడమే ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. జిల్లా నుండి ప్రపంచ స్థాయిలో రాణించే విధంగా క్రీడాకారులు తయారు కావాలని, ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకుని క్రీడల్లో మన జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. గ్రామీణ స్థాయి నుండి యువత పెద్ద ఎత్తున సీఎం కప్ క్రీడలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సీఎం కప్ టార్చ్ ర్యాలీ

పోచమ్మ మైదానం నుండి ఎంజిఎం మీదుగా హనుమకొండ

వేయి స్తంభాల దేవాలయం వరకు అట్టహాసంగా సుమారు 800 మంది క్రీడాభిమానులతో క్రీడాజ్యోతి ర్యాలీ సాగింది. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సీఎం కప్ క్రీడా జ్యోతిని వేయి స్తంభాల దేవాలయం వద్ద హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపిలు రవీందర్, షేక్ సలిమా, జిల్లా యువజన క్రీడల అధికారి సత్యవాణి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్యాట్రన్ వరద రాజేశ్వర్ రావు, జనరల్ సెక్రెటరీ కైలాష్ యాదవ్, పెట్టా అసోసియేషన్ అధ్యక్షుడు వెంకన్న, కార్యదర్శి రఘువీర్, స్థానిక ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు, వివిధ క్రీడా సంఘ బాధ్యులు, పాఠశాలల పిటి, పిఈటీలు, సిబ్బంది, క్రీడాకారులు, యువతి, యువకులు, విద్యార్థి, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బి.ఆర్.ఎస్ నాయకులు

రాయపర్తి మండలం అక్టోబర్ 16 ప్రజా జ్యోతి.రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుదవారం రాయపర్తి మండలం మహబూబ్ నగర్ గ్రామంలో కందుకూరి కృష్ణ మూర్తి తల్లి అనారోగ్యంతో మరణించగా వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి,మరియు ఇటీవల మరణించిన గూడ చిరంజీవి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, స్థానిక మాజీ సర్పంచ్ గాదె రవీందర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, చందు రామ్, కొమ్ము రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు లక్కం కుమార్, పార్టీ ముఖ్య నాయకులు చెన్నబోయిన యాకయ్య, సంతోష్ రెడ్డి,గూడ రాజు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ ప్రజా ద్రోహి, కడియం నియోజకవర్గ ద్రోహి

-బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):- నియోజకవర్గ కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తాటికొండ రాజయ్య మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరిల పై మాజీ ఎమ్మెల్యే రాజయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డికి సహచర మంత్రుల సహకారం లేదు.ప్రజాపాలన అని ముందుకు వచ్చి రేవంత్ రెడ్డి ప్రజా ద్రోహిగా ముద్ర వేసుకున్నాడు.ప్రజా సంక్షేమం కోసం కాకుండా విలాసాల కోసం హెలికాప్టర్ వాడుకుంటున్నారని రాజయ్య దుయ్య బట్టారు.అభివృద్ధి పేరుతో కడియం శ్రీహరి నియోజకవర్గాన్ని మరోసారి మోసం చేయాలని చూస్తుండని వ్యాఖ్యానించారు.15 సంవత్సరాల క్యాబినెట్ మంత్రిగా పని చేసిన కడియం నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యం అని, నియోజకవర్గానికి టెక్స్టైల్ పార్క్ రాకుండా చేసిన ద్రోహి కడియం శ్రీహరి అని మండిపడ్డారు. లింగంపల్లి రిజర్వాయర్ రాకుండా చేసిన దుర్మార్గుడు కడియం శ్రీహరి ఆరోపించారు.అభివృద్ధి నిరోధకుడు కడియం. అభివృద్ధి గురించి మాట్లాడడానికి సిగ్గుండాలన్నారు. టిఆర్ఎస్ లో ఉన్నన్ని రోజులు కేసీఆర్ ను పొగుడుతూ, పార్టీ మారిన తర్వాత జిత్తుల మారి నక్కలాగా ప్రవర్తిస్తున్నాడని పేర్కొన్నారు.నువ్వు రాజీనామా చేస్తే మళ్లీ పోటీ చేసే అవకాశం వస్తుంది. ఉప ఎన్నికలు వస్తే నిన్ను ఓడించేందుకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని రాజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలలోనే ఇందిరమ్మ కమిటీలను నియామకం చేయాలి

స్థానిక తహశీల్దార్ కు వినతి పత్రం.
మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు.

రాయపర్తి మండలం అక్టోబర్ 16 ప్రజా జ్యోతి. మండలంలోని గ్రామాలలో ఏర్పాటుచేసే ఇందిరమ్మ కమిటీలను గ్రామసభలలోని గుర్తించి ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ నాయకులు బుధవారం స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సభలలో లోనే ఏర్పాటు చేయాలని ఎక్కడో కూర్చుని ఇందిరా మీటింగ్ ఏర్పాటు చేయడం సరి అయింది కాదని అధికారికంగా గ్రామసభల్లోని నిర్వహించాలని టిఆర్ఎస్ నాయకులు కోరారు. అలా చేయని పక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లా సుధీర్ రెడ్డి మాజీ ఎంపీపీ జడ్పిటిసి మాజీ రంగు కుమార్ గౌడ్ మాజీ మండల టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కోసం మధు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు రంగయ్య అనీ రెడ్డి యాకోబు రెడ్డి, బద్రి నాయక్ చిన్నల యాకయ్య, చిన్నాల ఉప్పలయ్య చందు రాము చందు సతీష్ మండల శ్రీధర్,, బలిసిమాద్రి పీరాని వెంకన్న దాసరి శ్రీనివాస్ కొమ్ము రవి తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు

వెంకటాపురం అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి): ములుగు జిల్లా వెంకటాపురం మండలం డీఎస్సీ 2024 ద్వారా రాష్ట్రంలో పదివేల ఆరు ఉపాధ్యాయ పోస్టులకు గత నాలుగు రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ పత్రాలను పొందగా,మంగళవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి కౌన్సిలింగ్ నందు వెంకటాపురం మండలానికి కేటాయించిన ఉపాధ్యాయుల కౌన్సిలింగ్ లో వెంకటాపురం మండలానికి మొత్తం 40 మంది ఉపాధ్యాయులకు గాను ఎస్ జి టి లో 26 మంది,స్కూల్ అసిస్టెంట్ నందు 10 మంది,లాంగ్వేజ్ పండిట్ నందు ముగ్గురు మొత్తం 40 మంది ఉపాధ్యాయులు వెంకటాపురం మండలానికి కేటాయించగా అందరు ఉపాధ్యాయులు బుధవారం 39 మంది పాఠశాల విధుల్లో చేరినట్లుగా మండల విద్యాశాఖ అధికారి జి వి వి సత్యనారాయణ తెలియజేశారు.వెంకటాపురం మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులను వారికి నియామక పత్రాలు ఇప్పించుటలో సహకరిస్తూ వారిని వారి సంఘంలో చేర్పించుకొవడం జరిగినది.

యువజన సంఘాలనుంచి దరఖాస్తుల ఆహ్వానం

వర్ధన్నపేట అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి): నెహ్రూ యువ కేంద్ర వరంగల్(ఉమ్మడి జిల్లాలు), యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో యువజన సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడానికి యువజన సంఘాల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఒక ప్రకటనలో తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర మరియు యువజన సంఘాల సమన్వయంతో ఉమ్మడి వరంగల్ జిల్లా లో చేపట్టే కార్యక్రమాలకు యువజన సంఘం లోని సభ్యుల వయసు 18 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల లోపు ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే రిజిస్ట్రేషన్ చేసుకున్న లేదా చేసుకోకపోయినా

కూడా ఆసక్తిగల యువజన సంఘాల నాయకులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను, యువజన సంఘ ప్రతులను తీసుకుని వచ్చి హన్మకొండలోని న్యూ బస్టాండ్ సమీపంలో గల నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో ఈనెల అనగా అక్టోబర్ 19వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో చేపట్టబోయే యువజన సంక్షేమ కార్యక్రమాలలో యువజన సంఘాలను భాగస్వామ్యం చేయడమే లక్ష్యమని చెప్పారు. మరిన్ని వివరాల కొరకు 0870- 2958776 సంప్రదించండి...

బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

దేవరుప్పుల అక్టోబర్ 16, (ప్రజాజ్యోతి): మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బెజగం నరసింహా ఇటీవల అనారోగ్యంతో మృతి మృతి చెందారు. గ్రామానికి చెందిన జై భీమ్ యువసేన సభ్యులు బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేసి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో జై భీమ్ యువ సేన నాయకులు శ్రీకాంత్, చింటూ, సందీప్, ప్రదీప్, సురేష్, బన్నీ, సాగర్, సతీష్, హరీష్, రామ్, సందీప్, విజయ్, శ్రావణ్, తదితరులున్నారు.

విద్యావనరుల కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఈవో రాము

స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) :- జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రాన్ని జనగాం జిల్లా విద్యాశాఖ అధికారి రాము బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి ఉద్యోగుల హాజరు రిజిస్టర్లు, అలాగే ఇన్ వార్డు, ఔట్ వార్డు తదితర రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది సమయపాలన విధిగా పాటించాలని, అన్ని రకాల రికార్డులను క్రమం తప్పకుండా మెయింటేన్ చేయాలని లేదా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ మండలానికి నూతనంగా నియామకం అయిన ఉపాధ్యాయులకు జాయినింగ్ పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంపత్, ఎం ఆర్ సి సిబ్బంది గిరి, రమేష్, లవన్, జ్యోతి, వెంకటేశ్వర్లు, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

పోసాల శాంతమ్మ మృతి పార్టీకి తీరని లోటు

* మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి.

రాయపర్తి మండలం అక్టోబర్ 16 ప్రజా జ్యోతి.రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుదవారం రాయపర్తి మండలం శివ రామ పురం గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,పెద్దమ్మ మరియు మండల పార్టీ నాయకులు నాగపూరి సోమయ్య అక్క పోషల శాంతమ్మ మంగళ వారం అనారోగ్యం తో రంగశాయి పేట పట్టణం లో మరణించగా వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, చందు రామ్, కొమ్ము రాజు, తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత గుట్కా, జర్దా ప్యాకెట్లు పట్టివేత

నర్సంపేట:ప్రజాజ్యోతి: నర్సంపేట పట్టణంలోని మనోహర్ కిరాణంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా అమ్ముతు న్న10,700 రుపాయల విలువ చేసే పొగాకు ఉత్పత్తులైన అంబర్,గు ట్కాలను స్వాధీనం చేసుకున్న నర్సంపేట పోలీసులు,షాపు యాజమా నిపై కేసు నమోదు చేసిన నర్సంపేట పట్టణ సిఐ రమణ మూర్తి, ఎస్సై రవికుమార్.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

* ఎబివిపి వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్

నర్సంపేట:ప్రజాజ్యోతి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీవో గతమూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి 7500 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి విద్యార్థుల ఖాతాల్లో జమ చే యాలని అలాగే విద్యా సంస్థలకు ఫీజు రీయింబర్స్మెంట్ సమయానికి విడుదల చేసి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకొనే పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉంది అని ఆయన అన్నారు, పెం డింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ వలన విద్యార్థులు పై చదు వులకు దూరం అవుతున్నారని మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసింది అని స్కాలర్ షిప్ ఫీజు రీయిం బర్స్మెంట్ ను విడుదల చేయకుండా విద్యార్థుల ఉసురు తీసిన ఘనత గత ప్రభుత్వానిది అని మండి పడ్డారు, కొత్త ప్రభుత్వం వస్తె ఇకనైనా విద్యార్థులకు న్యాయం జరుగుతుంది.

శివనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష పాడ్స్,పెన్నుల పంపిణీ

వరంగల్ తూర్పు అక్టోబర్ 16 ప్రజాజ్యోతి: వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 35 డివిజన్ శివనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో గంగిశెట్టి మధుర అమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు ట్రస్ట్ సభ్యులు గంగిశెట్టి దయాకర్ జ్ఞాపకార్థం వారి సోదరుడు గంగిశెట్టి జగదీశ్వర్ 9 మరియు 10వ తరగతి విద్యార్థులకు సమ్మేటివ్ పరీక్షలకు గాను ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులను అందజేశారు ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ వరంగల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 9,10,వ తరగతి విద్యార్థులందరికీ తమ ట్రస్ట్ ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులను అందరికీ అందజేస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గండే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ట్రస్ట్ సేవలను కొనియాడారు హుజురాబాద్ ప్రాంతానికి చెందిన జగదీశ్వర్ వరంగల్ పట్టణంలో కూడా తమ సేవలను విస్తరించి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు సేవలనందించడం పేర్కొన్నారు ఇదేవిధంగా భవిష్యత్తులో కూడా తమ కార్యక్రమాలను కొనసాగించాలని ఆశించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరేంద్ర స్వామి, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, రంగాచారి, సంపత్, నరేందర్, కవిత, సుజాత, జోష్ణ, ప్రకాష్, భవాని, సందీప్,కిరణ్మయి, తదితరులు పాల్గొన్నారు

విద్యుదాఘాతంతో సూడి గేదె మృతి

మరిపెడ,అక్టోబర్16 (ప్రజాజ్యోతి) విద్యుదఘాతంలో సూడి గేదె మృతి చెందిన సంఘటనమహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. బాధిత రైతు కథనం ప్రకారం మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన రైతు సారంగుల వెంకన్న ఉదయం గేదెను మేత కోసం పొలం వద్దకు తీసుకెళ్ళాడు.ఇటీవల వీచినఈదురుగాలులకు విద్యుత్ తీగలు తెగిపడ్డాయి.మేతకు వెళ్లిన గేదె పత్తి చేనులో తెగిపడి ఉన్న విద్యుత్ తీగలకు ప్రమాదవశాత్తు తగిలింది.దీంతో విద్యుత్ షాక్ గురై సూడి గేదె అక్కడి అక్కడే మృతి చెందింది.మృతి చెందిన గేదె విలువ రూ.90 వేలు ఉంటుందని రైతు బోరున విలపించాడు. గేదె మృతి చెందడంతో ఉపాధి కోల్పోయామని తమను ఆధుకోవాలని రైతు సారంగుల వెంకన్న ప్రభుత్వాన్ని వేడుకున్నాడు.

వరద బాధితులకు సహాయపాడాలి

* ఫౌండర్ డాక్టర్ భూక్యా లాజరస్ లాల్ సింగ్
* సీతారాంతండా బాధితులకు
* బడావో బంజారా ప్రాజెర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

మరిపెడ,అక్టోబర్16 (ప్రజా జ్యోతి) వరద ముంపుకు గురైన బాధితులను ఆదుకోవడానికి మానవత్వంతో సేవ చేయాలని బాడావో బంజారాబడావా బంజార ఫోజేర్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ భూక్య లాజరస్ లాల్ సింగ్ అన్నారు.బుధవారం మండలంలోని సీతారాం తండా ముంపు బాధితులకు బియ్యం,నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ ప్రాంతంతో గత 25 ఏళ్లగా సంబంధాలు ఉన్నాయని,పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి దగ్గర గతంలో యాక్సిడెంట్ జరిగిన సందర్భంలో నేను ఒకడిని ఉన్నాను అన్నారు.అంతేగాక వరద ప్రమాదంలో తండ్రి బిడ్డ ఇద్దరు కొట్టకపోవడం నా హృదయం చలించిపోయిందన్నారు. ఆలస్యమైన సరే ఈ ప్రాంత ప్రజలను కలుసుకొని వారికి ఎంతో కొంత సహాయపడాలని ఉద్దేశంతో ఈరోజు సీతారాం తండ రావడం జరిగిందన్నారు. సర్వసం కోల్పోయి ఇబ్బందులు పడ్డ వారిని ప్రభుత్వాలు సాయం చేస్తున్న వారి ముఖంలో ఆనందంలేకుండా పోయిందన్నారు. వరద తాకిడికి భయపడిన వారు ఇంకా భయం గుప్పెట్ల నుండి నుండిబయటపడలేకపోతున్నారని తెలిపారు.అందరూ ధైర్యంతో ఉండాలని అన్నిటినీ ఎదుర్కొని ముందుకు సాగాలని కోరారు.ఈకార్యక్రమంలో తండ ధర్మారం మాజీ సర్పంచ్ గుగులోత్ లక్ష్మీ లక్పతి,కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా లచ్చన్న ,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆనంద్, ప్రేమ్ సాగర్ సింగ్, మేనేజర్ సోలోమోన్,సంస్థ ప్రతినిధులు రామాచారి,భూఖ్యమన్సూర్ నాయక్,బాలరాజు, సందీప్,సుధాకర్, శంకర్,కిరణ్,సంగీత, రాజ్ కుమార్, శ్రీనివాస్, ఉపేందర్, తండ డవాసులు ఉన్నారు.

రాజ్యాంగ రక్షణకు ఐక్యంగా ఉద్యమించాలి

–కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు..

హుజూర్ నగర్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)

భారతదేశ ప్రజలందరి గుండెకాయ లాంటి భారత రాజ్యాంగానికి మతోన్మాద శక్తుల నుంచి ప్రమాదం పొంచి ఉందని, రాజ్యాంగ రక్షణకు ఐక్యంగా ఉద్యమించాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు.బుధవారం

పట్టణంలోని యోగానందం భవన్లో జరిగిన కేవీపీఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ విభిన్న వైవిధ్యాలు కలిగిన దేశ ప్రజలందరినీ ఒకే తాటిపైన నిలబెట్టడానికి,కుల,మత భాషాలకతీతంగా ప్రజలందరికీ సమాన హక్కులు ఉండే విధంగా బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించారని ఆయన చెప్పారు. ప్రాచీన మనువాద సంస్కృతి కలిగి ఉన్న ఆర్ఎస్ఎస్ కనుసనల్లోని బిజెపి రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి,అంబేద్కర్ ఆలోచనలను తుద ముట్టించటానికి కుట్రలు, కుతంత్రాలు చేస్తుందని వాటిని సామాజిక శక్తులు అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు..ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు కెవిపిఎస్ జిల్లా నాయకులు వట్టెపు సైదులు,తుమ్మ కొమ్మ యోనా,బొడ్డుపల్లి సురేష్, చడపంగ వెంకటేశ్వర్లు, దుర్గయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్ రైతు సంఘం నాయకులు రేపాకుల మురళి తదితరులు పాల్గొన్నారు.

అరుణోదయ నాగన్నకు జాతీయ పురస్కారం అందుకోవడం ఆనందకరం డప్పు కళాకారులు

నేరేడుచేర్ల అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)

నేరేడుచర్ల మండల కేంద్రంలో అరుణోదయ నాగన్నకు యుద్ధగీతి సుద్దాల హనుమంతు జానకమ్మ నాగన్నకు ప్రకటించడంతో అట్టి కరపత్రాన్ని మండల కేంద్రాలలో విడుదల చేయడం జరిగింది.అరుణోదయ నాగన్నకు యుద్ధగీతి సుద్దాల హనుమంతు జానకమ్మ నాగన్నకు ప్రకటించడం హర్షించదగ్గ విషయం అని డప్పు కళాకారుడు అమరవరపు

సతీష్ అన్నారు . ప్రజల పాటై ప్రజల గొంతుకై 50 ఏళ్లుగా పాటలే ప్రస్థానంగా సాగినటువంటివాడు అరుణోదయ నాగన్న సుద్దాల ఫౌండేషన్ తరపున అరుణోదయ నాగన్నకు జాతీయ పురస్కారాన్ని ఈ 19వ తారీఖున సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతున్నది ప్రజలు కళాకారులు కళాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామని సతీష్ అన్నారు . ఎన్ని కష్టాలొచ్చినా పాటని విడువని పాటగాడు అరుణోదయ నాగన్న అని అమరవరపు సతీష్ కొనియాడారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా బిక్షపతి, హుజుర్నగర్ నియోజకవర్గం బి ఆర్ యస్ నాయకులు రాపోల్ నవీన్, జీలకర్ర రామస్వామి, కర్రీ సతీష్ రెడ్డి, వీరబాబు, సైదులు, భాస్కర్, సారంగపాణి, సైదా, పిట్ట శ్రీను, ముస్తపా, సైదులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట విద్యుత్ శాఖ నూతన ఏడిఈ కట్ట శ్రీకాంత్, ఏఈ. కోటేశ్వర్ రావు

– సన్మానం చేసిన వివిధ సంఘాల నాయకులు

హౌరామన్నపేట అక్టోబర్ 16 ప్రజా జ్యోతి

రామన్నపేటహౌవిద్యుత్ శాఖహౌసబ్ డివిజన్ కార్యాలయంలో నూతన ఏడిఈహౌకట్ట శ్రీకాంత్హౌ,హౌరామన్నపేట సెక్షన్ ఏఈగాహౌకోటేశ్వరరావులుహౌబుధవారం బాధ్యతలు

చేపట్టారు.నూతనంగా వచ్చినహౌవిడి కట్ట శ్రీకాంత్ నుహౌసీస్ ఎస్టీహౌటుప్పల్ డివిజన్ కమిటీ నాయకులు, 1104 యూనియన్ నాయకులు, టిఆర్వి కేఎస్ నాయకులుహౌకలిసిహౌ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు అల్లె రమేష్, గంగుల సోమేశ్వర్ రెడ్డి, చింతపెల్లిహౌ సూర్యనారాయణ, ముత్యాల బిక్షపతి, నరసింహ, లక్ష్మీ నరసింహ, వెంకటేశ్వర్లు, ఏం నటరాజ్, ఎస్ జే పి. సైదులు, చాంద్ , దేశపాక అశోక్,కొమ్ము సైదులు, పబ్బు కృష్ణ, నల్ల రాములు, పి వేణు, అశోక్, శ్రీనివాస్, కిరణ్, ముత్యాల మహేష్, దేవేందర్, చిన్నపాక రమేష్, దేశపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా రాజశేఖర్ నాయక్

మిర్యాలగూడ, అక్టోబర్ 16,(ప్రజాజ్యోతి):

భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా మిర్యాలగూడకు చెందిన అడ్వకేట్ డి రాజశేఖర్ నాయక్ నియమిస్తూ బుధవారం జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ నాయక్ మాట్లాడుతూ బిజెపి పార్టీలో ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తూ గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశానని తెలిపారు. శక్తి కేంద్రం ఇన్చార్జిగా కూడా పనిచేశానని, తన పనితనాన్ని గుర్తించి పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించినందుకు పార్టీ అగ్రనాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు బిజెపిలో అత్యధిక ప్రాధాన్యత లభిస్తుందని మరోసారి రుజువు చేశారన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ సభ్యులు సూకల నరసింహారెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక సాంబయ్య, సాదినేని శ్రీనివాస్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు బాలాజీ నాయక్, వనం మదన్మోహన్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు.

దేశంలోనే అభివృద్ధి,సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలపాలి -రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, నల్గొండ ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

–గత ప్రభుత్వం గాడి తప్పిన పాలనను గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

నిడమనూరు,అక్టోబర్ 16(ప్రజాజ్యోతి): అభివృద్ధి,సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, నల్గొండ ఇన్చార్జి మంత్రి

తుమ్మల నాగేశ్వరరావు,రోడ్లు%డ%భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు అన్నారు.అదేవిధంగా నాగార్జునసాగర్ శాసనసభ్యులు జయవీర్ రెడ్డి అధ్యక్షతన మాట్లాడుతూ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.జిల్లామార్కెటింగ్ అధికారి ఛాయదేవి ఆద్వర్యంలో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యనారాయణ, వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పాలకవర్గం సభ్యులుగా మన్నెం శంకర్, పాల్వాయి చంద్రశేఖర్ రెడ్డి, మెండె వెంకటేశ్వర్లు, వంగాల అనిల్ కుమార్ రెడ్డి, సపావత్ శ్రీను,ఎండి యాకూబ్ అలీ, పొలగాని పరుశు రాం,అనుముల మంజుల, కూరపాటి సైదులు,గంగుల గురువయ్య,రేపాల మధుసూదన్,బెలిదె అశోక్ లు ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, నల్గొండ ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రోడ్లు%డ%భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు రైతులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి సేవలందిస్తామని అన్నారు.గత ప్రభుత్వంలో గాడి తప్పిన పాలనను గాడిలో పెట్టేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నిడమనూరు మండల కేంద్రంలో బుధవారం బాలాజీ ఫంక్షన్ లో నిడమనూరు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు 2 లక్షల రూపాయల లోపు రుణాలను మాఫీ చేయడం జరిగిందన్నారు .ఇప్పటివరకు రూ.18వేల కోట్లను రైతుల అకౌంట్లలో జమ చేస్తామన్నారు .దీపావళి పండుగ లోపు తెల్లకార్డులు లేని నాలుగు లక్షల మంది రైతులకు వారి ఖాతాలలో రూ.2 లక్షల రూపాయలు జమ చేస్తామన్నారు.రూ.2 లక్షలకు మించి రుణాలు తీసుకున్న వారికి కూడా రుణమాఫీ చేస్తామని తెలిపారు దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తమ ప్రభుత్వం ఒకే పంట కాలంలో పెద్ద మొత్తంలో రూ.31వేల కోట్లు రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. నల్గొండ జిల్లాలో ఎస్ఎల్ బి సి టన్నెల్ ద్వారా జిల్లా అంతటికి సాగు నీరు అందిస్తామనితెలిపారు . రాష్ట్రంలో రైతుబంధు,పంటల బీమా, రైతు భరోసా ఇస్తామని తెలిపారు. రైతులు ఆయిల్ ఫామ్ తోటలను పెద్ద ఎత్తున సాగు చేయాలన్నారు .ఈ ఏడాది రాష్ట్రంలో రెండు లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు వేశారన్నారు.10 లక్షల ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేసే అవకాశం ఉందన్నారు. ఆయిల్ ఫామ్ తోటల్లో అంతర పంటలు సాగుచేసి రైతులు లాభాలు పొందవచ్చని తెలిపారు.అంతేకాక ప్రభుత్వం ఆయిల్ పామ్ తోటలకు ఎకరాకు రూ 50వేలు సబ్సిడీ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలు రావాల్సిన అవసరం ఉందన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం ఆయిల్ ఫామ్ లో దేశంలోనే ముందుండాలని మంత్రి ఆకాంక్షించారు. దేశంలో 70 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు పండించేందుకు అవకాశం ఉందన్నారు.రైతులందరూ ఆయిల్ పామ్ తోటలు వేసుకొని లబ్ధి పొందాలని కోరారు.అనంతరం రోడ్లు%డ%భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ రైతులకు సేవ చేసే అవకాశం, రైతులకు అలాగే ప్రభుత్వానికి వారధిగా పనిచేసే అవకాశం మార్కెట్ కమిటీలకు ఉంటుందని అన్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ కి పూర్తి సహకారం అందిస్తామన్నారు. ప్రభుత్వం రూ.150 కోట్లతో కులమతాలకు అతీతంగా ఇంటెగ్రేటెడ్ హాస్టళ్లను నిర్మిస్తున్నామన్నారు. అదేవిధంగా రూ.7 లక్షల కోట్లు అప్పులు ఉన్నప్పటికీ ప్రతి నెల మొదటి తేదీన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని అన్నారు. అదేవిధంగా రూ.70 కోట్ల రూపాయలతో ముకుందాపురం–అల్వాల్ రోడ్డుకు వచ్చే వారంలో టెండర్లు పిలవన్నున్నారు .నల్గొండ జిల్లాకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా రూ.516 కోట్లు రోడ్లకు కేటాయించారు.గతంలో రహదారులను రెన్యువల్ చేసిన పాపాన పోలేదని ,తామ వచ్చిన తర్వాత అన్ని రోడ్లను రెన్యువల్ చేస్తున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం ఎస్ఎల్ బిసిని 10 ఏళ్ల ఆపేందని తాము వచ్చిన తర్వాత తిరిగి ఎస్ఎల్ బిసీ పనులు మొదలు పెట్టినట్టు వెల్లడించారు.అనంతరం నల్గొండ ఎంపి కుందురు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు మంచి పేరు తీసుకురావాలని,అలాగే సేవ చేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు.మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు రావడం..అదేవిధంగా నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు చేయడం శుభ పరిణామం రైతులు బాగున్నప్పుడే అందరు బాగుంటారని, అలాంటి రైతు సంక్షేమం కోసం మార్కెట్ కమిటీలు పనిచేయడం సంతోషమని అన్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీకీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా కలెక్టర్ సి .నారాయణరెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయదేవి , డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, మాజీ. జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి బైరెడ్డి వెంకట్ రెడ్డి,మాజి ఎంపిపి యడవెల్లి రంగశాయిరెడ్డి, వల్లభ్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు ముంగిశివమారయ్య, నర్సింగ్ విజయ్,కొండా కృష్ణవేణి శ్రీనివాస్ రెడ్డి,అంకతి వెంకటరమణ, పసుపులేటి సైదయ్య నాయుడు,చెరక శ్రీనివాస్, మోసాలశ్రీను,పేరుమాల కృష్ణయ్య, దయాకర్ రెడ్డి,నామిరెడ్డి సంతోష్ రెడ్డి, నంద్యాల రంగారెడ్డి,చల్లమల అమరెందర్ రెడ్డి,పెద్ది రెడ్డి సర్వోత్తమ రెడ్డి, తోటపల్లి శ్రీనివాస్ రెడ్డి,బారెడ్డి యాదగిరి రెడ్డి, తదితరులు, పాల్గొన్నారు

పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయ్యాలి

ప్రయివేటు ఇంటర్ , డీగ్రీ, పిజి కళాశాల యాజమాన్యంలతో చర్చలు జరిపి సమ్మె విరమింపచేయాలి: ఎస్ఎఫ్ఐ డిమాండ్

కొండమల్లేపల్లి, అక్టోబర్ 16, ప్రజాజ్యోతి: స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముందు పోయేది ఎలా అని ఎస్.ఎఫ్.ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్ నాయక్, బుడిగ వెంకటేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో ముఖ్య భూమిక పోషించిన పేద మధ్యతరగతి విద్యార్థులకు గత బిఆర్ యస్ ప్రభుత్వం స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిందిన్నారు.కావునా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పేద మధ్యతరగతి విద్యార్థుల పక్షాన నిలబడి వారి చదువులు ముందు పోవాలంటే గత పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో మార్పు కావాలి కాంగ్రెస్ రావాలని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తన వద్దనే వుంచుకున్న విద్యాశాఖ ను పటిష్టం చేయడానికి ఎవరి మీద నమ్మకం లేక నావద్దనే వుంచుకున్నాను చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ కు ఇంటర్, డిగ్రీ, పిజి, బిటెక్ ఇతర కోర్సుల కళాశాలలో చదివే విద్యార్థుల గోడు ప్రభుత్వాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముందు పోవాలంటే ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలో చదువుకునే ప్రతి విద్యార్థి కీ ఆర్టిఎఫ్ ,ఎంటిఎఫ్ పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేస్తే విద్యార్థుల జీవితాలతో వెలుగులు నిండుతాయి అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని

యూనివర్సిటీ పరిధిలో ని ప్రయివేటు కళాశాల యాజమాన్యాలు సమ్మె నోటీసు ఇచ్చిన ప్రభుత్వం లో గాని విద్యా శాఖ అధికారులకు కాని చీమ కుట్టినట్లు లేదని అన్నారు.తక్షణమే విద్యా శాఖ అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం ప్రయివేటు కళాశాల లో యాజమాన్యాలతో చర్చలూ జరిపి స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి సమ్మె విరమింపచేయాలని కోరడం జరిగింది. ప్రస్తుతం డిగ్రీ విద్యార్థి సెమిస్టర్ పరీక్షలు వస్తున్న నేపథ్యంలొ సమ్మె తో తరగతులు నడవకుండా పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు కోల్పోయే ప్రమాదం వున్నది తక్షణమే వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం చేయాలని కోరారు.

పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

కొండమల్లేపల్లి అక్టోబర్ 16 ప్రజాజ్యోతి: గుడిపల్లి మండలంలోని చిలకమర్రి గ్రామ పరిధిలోని శ్రీ తిరుమల కాటన్ జిన్నింగ్ మిల్ వద్ద దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్

నాయిని జమున మాధవ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే రైతు భరోసా 7500 రూపాయలు ఇస్తామన్నారు.ఈ నెలాఖరులోగా రూ 2 లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ పూర్తి చేస్తామని తెలిపారు.వచ్చే నెల నుంచి రూ.2 లక్షల పైబడి ఉన్నవారికి మాఫీ చేస్తామని పేర్కొన్నారు.మరో వైపు టీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్,కృష్ణయ్య, శ్రీధర్ రెడ్డి,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి

కుక్కల గోవర్ధన్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్లు చైర్మన్ జాల నర్సింహా రెడ్డి,డాక్టర్ వేణుధర్ రెడ్డి,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,జాల తిలక్ రెడ్డి, యుగంధర్ రెడ్డి,నీలం శ్రీనివాస్ యాదవ్, పడ్లపల్లి చంద్రారెడ్డి, శీలం శేఖర్ రెడ్డి, విజేందర్ రెడ్డి, లచ్చిరెడ్డి, ఘణపురం శంకర్, విజయలక్ష్మి మున్న, యాదగిరి రెడ్డి, దయాకర్ రెడ్డి, కొర్ర బాలకృష్ణనారాయణ,వెంకటయ్య , మార్కెట్ కార్యదర్శి యం.కిరణ్ కుమార్, సీసీఐ ఇన్చార్జి యం. శ్రీనివాస్ రావు,యువజన నాయకులు, పలువురు నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బిసి కులగణన లో ముదిరాజ్ ఉపాకులాలు అన్నీ, ముదిరాజ్ లుగా నమోదు చేసుకోవాలి

–ముదిరాజ్ మహాసభ విజ్ఞప్తి

మిర్యాలగూడ, అక్టోబర్ 16,(ప్రజాజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న బీసీ కులగణన లో ముదిరాజ్ ఉప కులాలకు చెందిన ప్రతి ఒక్కరూ ముదిరాజులు గా నమోదు చేసుకోవాలని ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి నూతి చలపతి ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రటరీ కోలా సైదులు ముదిరాజులు తెలిపారు. బుధవారం హైదరాబాదులోని అంబర్ పేట్ శంకర్ ముదిరాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ముదిరాజ్ మహాసభ నాయకులు ఘనంగా సత్కరించారు.అనంతరం ఆయన నివాసంలో సమావేశం నిర్వహించి, అనుసరించాల్సిన కార్యాచరణను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులగణ నకు పచ్చ జెండా ఊపిన ముఖ్యమంత్రి జిఓ నెంబర్ 18 విడుదల చేశారని సర్వే ప్రారంభించబడుతుందని తెలిపారు.ఆ సర్వే రిపోర్ట్ ప్రకారమే ఎంత జనాభాకు అంత వాటా లెక్క రిజర్వేషన్ కేటాయించబడుతుందని అందువలన తెలంగాణ రాష్ట్రంలోని ముదిరాజ్ ఉప కులాలైన ముత్రాసి,ముతరాసి, బంటు, తెనుగు, తెలగా, కావలి, ముదిరాజ్, తెనుగు గౌడ్ గా కులాలుగా ఉన్న వారంతా ముదిరాజ్ లుగా నమోదు చేసుకోవాలని కోరారు.జీవనోపాధి కోసం ముదిరాజు ఉప కులస్తులు వివిధ వృత్తులలో స్థిరపడ్డారని కొన్ని ప్రాంతాలలో తాటి చెట్టు ఎక్కి కల్లుగీత కార్మికులుగా, మరికొన్నిచోట్ల కావాలి దారులుగా, మరికొన్నిచోట్ల చాపలు పట్టడం, పండ్ల తోటల నిర్వహణ, పండ్లు అమ్ముకోవడం లాంటి పనులు చేస్తూ రకరకాల కులాలుగా పరిగణించబడ్డారని తెలిపారు. సర్వే కంటే ముందే గ్రామాలలో ఆయా ఉపకులాల వారికి

అవగాహన కల్పించి, ముదిరాజ్ లు గా నమోదు చేసుకునేలా ప్రతి ఒక్క ముదిరాజ్ మహాసభ నాయకులు,మేధావులు, యువత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జైళ్లు శాఖ ఐజి ఆకుల నరసింహ, ఉప్పరి నారాయణ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కమిటీలో రాజకీయ నాయకుల జోక్యం వద్దు : సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్

అడ్డగూడూర్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను సీపీఎం పార్టీ గా స్వాగతిస్తుందని అన్ని అన్నారు ఎందుకు అంటే గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు కేవలం వాళ్ల పార్టీ నాయకులకు మాత్రమే పెట్టుకొని నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేశారని వాపోయారు అదే విధంగా సంక్షేమ పథకాలు లబ్ధిదారుల స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా అధికారులు చిత్తశుద్ధి తో బాధితులకు న్యాయం చేసే విధంగా ప్రయత్నం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు గా అధికారులను విజ్ఞప్తి చేస్తున్నాము ఏదైతే గతంలో అకాల వర్షాలకు నష్ట పోయిన ఇండ్లను పరిశీలించడాం జరిగింది అలాంటి లబ్ధిదారులకు మొదటి స్థానంలో అవకాశం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వల్లంభట్ల శ్రీనివాసరావు, చిత్తలూరి మల్లయ్య,శీలం శ్రీనివాస్,గుడెపు ఎల్లయ్య,సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ

–హుజూర్ నగర్ కోదాడ నియోజకవర్గాల అంతర్గత రహదారుల నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్

–40 కోట్ల నిధులు మంజూరు చేయించిన మంత్రి ఉత్తమ్

–హుజూర్ నగర్ గ్రామీణ రహదారులకు 25 కోట్లు

–కోదాడ గ్రామీణ రహదారులకు 15 కోట్లు

హుజూర్ నగర్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి) హుజూర్ నగర్ ,కోదాడ నియోజక వర్గ పరిధిలోని గ్రామాలలో అంతర్గత రహదారులకు మహర్దశ పట్టింది. దశాబ్దకాలంగా కనీసం మరమ్మతులకు కుడా నోచుకోని ప్రాంతాల్లో కొత్తగా రోడ్డు నిర్మాణాలకు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి 40 కోట్ల నిధులను మంజూరు చేయిస్తూ ప్రభుత్వం నుండి ఉత్తర్వులు జారీ చేయించారు.

రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి చేపట్టిన నూతన రహదారుల నిర్మాణంలో బాగంగా జీ. ఓ.నెంబర్ 593(11/10/2024) విడుదలైన ఉత్తర్వులలో రెండు నియోజకవర్గాలకు చెందిన గ్రామీణ ప్రాంతాలలో 37.60 కిలోమీటర్ల నూతన రహదారుల నిర్మాణాలు చేపట్టనున్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజూర్ నగర్ నియోజకవర్గానికి 25 కోట్ల నిధులు మంజూరు కాగా, ఉత్తమ్ పద్మావతీ ప్రాతినిధ్యం వహిస్తున్న కోదాడ నియోజకవర్గానికి 15 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి.హుజుర్ నగర్ నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో 23.90 కిలోమీటర్లు మేర అంతర్గత రహదారులు నిర్మించనున్నారు.నియోజకవర్గ పరిధిలోని గడ్డిపల్లి బరెల్ గ్రౌండ్ నుండి బొలిశెట్టి గూడెం మీదుగా కొనాయిగూడెం వరకు 7 కిలోమీటర్ల దూరం నిర్మించనున్న బి.టి.రోడ్ కు రూ.7.20 కోట్లు ,గరిడేపల్లి నుండి సీతారాంతండా వరకు 5 కిలోమీటర్ల కు గాను రూ.5.10 కోట్లు ,నేరేడుచర్ల మండలం దిర్శించర్ల నుండి ముత్యాలమ్మ కుంట మీదుగా చిట్టివారిగూడెం వరకు 2.90 కిలో మీటర్ల కు గాను రూ.3.20 కోట్లు, మఠం పల్లి మండలం కామాక్షికుంట తండా నుండి చెన్నాయిపాలెం వరకు 2 కిలోమీటర్లకు గాను రూ.2.20 కోట్లు, అదే మండలం బక్కమంతులగూడెం నుండి అల

ప్రత్యామ్నాయ ఉపాధిలో బీడి కార్మికులు

* ఇతరవృత్తుల్లో స్థిరపడుతున్న మహిళలు

రాజంపేట అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి) మారిన పరిస్థితులు కారణంగా రాజంపేట మండలంలో బీడీ పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో కూరుకు పోతోంది. రోజురోజుకూ బీడీ పరిశ్రమ బలహీన పడుతుం డటం కార్మికులకు శాపంగా మారుతోంది. అంతర్జాతీ య మార్కెట్ పరిస్థితులు, పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రభుత్వాలు చేస్తున్న ప్రచారాలు, సిగరెట(వినియోగ ప్రాబల్యం పెరగడం లాంటి అంశాలన్నీ బీడీ పరిశ్రమను దెబ్బతీస్తూ వస్తున్నాయి. వేలాది మంది బీడీ కార్మికులకు ఉపాధిపై భరోసా రోజురోజుకూ కరవవుతున్న క్రమంలో తప్పుకుంటు న్నారు. పొగాకు దుష్ఫలితాలపై సమాజంలో అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం లక్షలాది మంది బీడీ కార్మికుల జీవనాన్ని ప్రభావితం చేస్తోంది. కారణం.. బీడీ పరిశ్రమ కేంద్రీకృతమైన ఈ ప్రాంతంలో ప్రత్యామ్నాయ ఉపాధి కరవైంది. బీడీ వినియోగం తగ్గిపోవడంతో ఈ పరిశ్రమ యజమానులు ఉత్పత్తిని తగ్గిస్తున్నారు. బహిరంగ మార్కెట్లో బీడీకి డిమాండ్ వారిపై ఆధారపడి జీవిస్తున్న వారందరికీ స్వయం ఉపాధిపై, వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి తాత్కాలిక ఉద్యోగులుగా తీసుకోనున్నారు. సంవత్సరాలుగా ఇదే ఇదే వృత్తిని నమ్ముకొని వీరంతా జీవనం సాగిస్తున్నారు. బీడీ పరిశ్రమ ఎన్నో ప్రస్తుతం సంక్షోభంలో నెట్టుకొస్తున్న తరుణంలో ప్రభుత్వం వీరికి ఉపాధి అవకాశాలు కల్పించడంతో బతుకులు బాగుపడనున్నాయి. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా కార్మికులతో పాటు వారిపై ఆధార పడుతున్న దాదాపు లక్షల మందికి ఉంటారని కార్మికశాఖ అధికారులు అంచనా వేశారు. ఉద్యానవనం (పండ్లు, పూలు, కూరగాయల సాగు), కోళ్ల పరిశ్రమ, గేదెలు, గొర్రెల పెంపకం, కుట్టు శిక్షణ, ఎంబ్రాయిడరీ, చేతి వృత్తులు, అగర్బత్తుల తయారీ, పాపడ్, పచ్చళ్ల తయారీపై ఆసక్తి చూపుతున్నారు. వీటితో పాటు వివిధశాఖల్లో దినసరి ఉద్యోగాలుగా పనులు చేసేందుకు కూడా శిక్షణ ఇవ్వనున్నారు. ఇందులో టైలరింగ్, బ్యూటీషియన్, బ్యాంకింగ్, +నాన్స్, బీమా ఏజెంట్లు, ఆసుపత్రుల్లో మెడికల్ ల్యాబ్ టెక్నిషీయన్స్, పశువైద్య సేవలపై శిక్షణ ఇవ్వనున్నారు. బీడీ కంపెనీలు ఎప్పుడు మూతపడు తున్నాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. బీడీలు చుట్టడమే జీవనాధారంగా ఉన్న కుటుంబాల భవితవ్యం ప్రశ్నార్థకం అవుతుంది. స్వయం ఉపాధి పొందేందుకు రుణ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉంది.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

రాజంపేట అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల పరిధిలోని కొండాపూర్, ఎల్లారెడ్డిపల్లి, గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం మద్దతు ధర పొందాలని ఆర్గొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు కంది శివరాములు, అన్నారు. బుధవారం ఆర్గొండ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలని ఆయన ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో డిటి శ్రీనివాస్, మానిటరింగ్ అధికారి మసియొద్దీన్, డైరెక్టర్లు తోట మధుకర్, బాణాల మల్లారెడ్డి, బండారి చిన్న సాయిలు, సెక్రటరీ సాయిలు, సీఈవో రజిత, ఏఎంసి డైరెక్టర్లు బాలరాజు, మరియు సాయ గౌడ్, మరియు సిబ్బంది రైతులు హమాలీ వాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ రీయంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి

బోధన్ రూరల్, ప్రజా జ్యోతి,అక్టోబర్16 తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలలో రావల్సిన పెండింగ్ రీ అంబర్స్మెంట్,స్కాలర్షిప్ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్బి జిల్లా అధ్యక్షుడు నాగరాజు డిమాండ్ చేశారు.పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్టోబరు14వ తేది సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్పు,రీ అంబర్స్ మెంట్ పెండింగ్ లో ఉండడం వల్ల ప్రైవేట్ కళాశాలలు నడపలేని పరిస్థితుల్లో,ఆర్థిక భారంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఓ ప్రకటనలోతెలిపారు.ఈ నెల 14 నుండి డిగ్రీ,పీజీ కళాశాలలు నిరవధిక బంద్ పాటిస్తున్నాయని అన్నారు.కళాశాలల బంద్ కారణంగా విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందనిఅన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కళాశాలల యాజమాన్యాలతో చర్చించి సమస్యను పరిష్కరించాలని కోరారు.ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే విద్యార్థులు విద్యాసంవత్సరం నష్ట పోతారని,సమస్యలు పరిష్కారం చేయని పక్షంలో విద్యార్థుల పక్షన అన్ని విద్యార్థి సంఘాలు కలిసి పోరాడుతాయని నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగ ప్రసాద్,సతీష్, శ్రీను,లోకేష్,మహేష్, కార్తీక్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిని కలిసిన విపుల్ గౌడ్

ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో : ఢిల్లీ లోని యూత్ కాంగ్రెస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన నౌకరి ధో - నషా నహి అనే కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి విపుల్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సమావేశానికి దేశంలోని అన్ని రాష్ట్రాల యూత్ కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.ఈ సమావేశంలో విపుల్ గౌడ్ తో పాటు ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ , యువజన కాంగ్రెస్ నేషనల్ కో ఆర్డినేటర్ నరాల నీహార్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థులు శివచరణ్, మిట్టపల్లి వెంకటేష్ , ఆంక్షా రెడ్డి ఉన్నారు .

గంజ్ ను తనిఖీ చేసిన మార్కెట్ కమిటి చైర్మెన్ ముప్ప గంగారెడ్డి

ప్రజాజ్యోతి,నిజామాబాద్బ్యూరో: గాంధీ గంజ్ ఎప్పటికపుడు పరిశుభ్రంగా ఉండాలి లేని యెడల కఠిన చర్యలు తప్పవని లేబర్ ఇన్చార్జి నీ మార్కెట్ కమిటి చైర్మెన్ ముప్ప గంగారెడ్డి హెచ్చరించారు. నిజామాబాద్ నగరంలోని పాత గంజ్ లో బుదవారం ఉదయం మార్కెట్ కమిటి చైర్మెన్ ముప్ప గంగారెడ్డి అకస్మీక తనీఖీలతో హడలెత్తించారు. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ గా భాధ్యతలు స్వీకరించిన తరువాత కురగాయాల క్రయ విక్రయాలు జరిగే గంజ్ లో తొలిసారి తనిఖీలు చేపట్టారు. చైర్మెన్ వెంట మార్కెట్ కమిటి అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే

బిక్కనూర్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి): బిక్కనూర్ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి బుధవారం తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అటెండెన్స్ రిజిస్ట్రేషన్ తనిఖీ చేశారు. సమయపాలన పాటించి.. విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలపాలని ఆయన కోరారు. అనంతరం ఆయన పాఠశాలలో పిల్లలతో కాసేపు గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబాకు ఘన నివాళులు

బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,అక్టోబర్ 16 :- బోధన్ పట్టణంలోని పీఆర్టీయు భవన్ లో బుధవారం ప్రొఫెసర్ సాయిబాబా చిత్ర పటానికి మానవ హక్కుల వేదిక నాయకులు,వామపక్ష పార్టీలు,ప్రజా సంఘాల నేతలు పూల దండ వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు గడ్డం గంగులు మాట్లాడుతు ప్రొఫెసర్ సాయిబాబా తను జీవితాంతం పీడిత ప్రజల పక్షాన నిలబడి పోరాడినారని అన్నారు.అణగారిన వర్గాల ప్రజల గొంతుకగ సాయిబాబా పని చేయడం పాలకవర్గ పార్టీలకు గిట్టలేదని అన్నారు.సాయిబాబా అసమానతలు లేని మానవీయ సమాజం కోసం,ఉన్నత విలువల కోసం పరితపించాడని పేర్కొన్నారు.అక్రమంగా తప్పుడు ఆరోపణలు చేసి కేసులు బనాయించి సుమారు 10 సంవత్సరాలు జైలు శిక్ష వేశారని ఆవేదన వ్యక్తం చేశారు.90శాతం దివ్యాంగుడైన సాయిబాబా పట్ల కేంద్ర ప్రభుత్వం,మహరాష్ట్ర ప్రభుత్వం క్రూరంగా వ్యవహరించాయని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి సుప్రీం కోర్టు సాయిబాబా పై పెట్టిన అక్రమ కేసులను కొట్టి వేసిందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించడం రివాజు గా మారిందని అన్నారు.దేశ వ్యాప్తంగా మేధావులను,హక్కుల కార్యకర్త లను అక్రమ కేసుల్లో ఇరికించి ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తుందన్నారు. సాయిబాబా జీవితం పోరాడే వ్యక్తులకు ఆదర్శప్రాయం అని తెలియజేశారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడడమే సాయిబాబా కు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఆదివాసీ హక్కుల కోసం సంఘటిత పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు. ఆపరేషన్ కగార్ చర్యలు వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు పి. వరదయ్య,అహ్మద్, గౌతం కూమార్, గంగాధర్ అప్పా,గౌస్, సురేష్,మోసీం,పోశెట్టి, సాయికుమార్ లక్ష్మణ్ గౌడ్, నాగరాజు,ఖురేషీ, తదితరులు పాల్గొన్నారు.

శివాజీ బీడీ యాజమాన్య వైఖరిని నిరసిస్తూ బీడీ కార్మికుల ధర్నా

ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో శివాజీ కంపెనీ బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న తునికాకు, పని దినాలు, వేజ్ స్లిప్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్మికులతో ర్యాలీగా వెళ్లి శివాజీ కంపెనీ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ గత కొంతకాలంగా శివాజీ బీడీ కంపెనీ యాజమాన్యం బీడీలు చుట్టే కార్మికులకు నెలలో కేవలం 8 నుండి 12 పనిదినాలు మాత్రమే ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివల్ల కార్మికులు ఆర్థికంగా నష్టపోతు, కుటుంబాలు గడపడమే కష్టమైపోతుందన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా లే ఆఫ్ కొనసాగిస్తూ కార్మికులను నష్టపరుస్తున్నారని ఆరోపించారు. వెంటనే 26 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 1000 బీడీలకు ఇస్తున్న 600 గ్రాముల తునికాకులో 600 బీడీలే తయారవుతున్నాయన్నారు. మిగతా 400 బీడీలకు కార్మికులే బయటకొని తయారు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది చట్ట వ్యతిరేకమైన చర్యని ఆరోపించారు. కార్మికులకు వెయ్యి బీడీలకు సరిపోయేంత తునికాకు తంబాకు, దారం లాంటి ముడి సరుకులు యాజమాన్యమే అందివ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు వేతన స్లిప్పులు ఇవ్వకపోవడంతో నెలలో వారికి వేతనం ఎంత వస్తుందో తెలియడం లేదన్నారు. బ్యాంకులో డబ్బులు తెచ్చుకునే సందర్భంలో అయోమయానికి గురవుతున్నారన్నారు. వెంటనే కార్మికులందరికీ వేజ్ స్లిప్స్ అందివ్వాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల విషయమై యాజమాన్యంతో సాయంత్రం వరకు చర్చలు కొనసాగుతున్నాయి. సానుకూల నిర్ణయం రాకపోతే ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరేందర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.రాజేశ్వర్,ఎం.వెంకన్న, ఐ.ఎఫ్.టీ.యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.ముత్తన్న, ఎం.సుధాకర్ యూనియన్ నాయలు డి.కిషన్, బి.మల్లేష్, సాయన్న, బి.మురళి, మల్లవ్వ, భారతి, లలిత, అమూల్య, సావిత్రి, స్వప్న, జమున, లక్ష్మి, సుధారాణి మరియు 600 మంది బీడీ కార్మికులు పాల్గొన్నారు.

మాక్లూర్ కేజీబీవీ ఎస్వోను తక్షణమే తొలగించాలి

* ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు డిమాండ్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: మాక్లూర్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్ టి యు) ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టీ.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ మాట్లాడుతూ మాక్లూర్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ (ఎస్.వో) అనురాధ తన బాధ్యతయుతమైన విధులకు మాత్రమే గాక, ఉపాధ్యాయ వృత్తికే మాయని మచ్చతెస్తున్నారన్నారు. కేజీబీవీ సిబ్బందిని, టీచర్లను, చివరకు జీఈసీవో , డీఈఓ లను కూడా స్కూల్ అసెంబ్లీలో విద్యార్థుల ముందే అనేకసార్లు రాయలేని జుగుప్సాకరమైన బూతుమాటలు తిడుతున్నారన్నారు. సిబ్బందిపై వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. టీచర్లకు అక్రమ సంబంధాలు అంటగడుతున్నారన్నారు. పేరెంట్స్ వద్ద వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. ఫైన్ ల పేరుతో విద్యార్థుల నుండి వసూలు చేస్తున్నారన్నారు. వినాయక చవితి పండగ పేరుతో 9, 10 ఇంటర్ విద్యార్థుల దగ్గర నుండి 100/- రూపాయలు చొప్పున వసూలు చేశారన్నారు. స్వయంగా ఎస్.వో వేలం నిర్వహించి 10వ తరగతి విద్యార్థులతో 4600/- లడ్డును వేలం పాడించారన్నారు. వేలం పాట పాడకపోతే ఫెయిల్ అవుతారని బెదిరించారన్నారు. పాఠశాలకు సౌకర్యాలు లేవని ప్రభుత్వం, అధికారులు నిధులు ఇవ్వడం లేదని, కాబట్టి విద్యార్థులే డబ్బులు తీసుకురావాలని ప్రార్థన సమయంలో అసెంబ్లీలో చెప్పిందన్నారు. ఇంటర్ విద్యార్థినులను గ్రూపులుగా తన గదికి పిలిపించుకొని ఎవరైనా ఆఫీసర్లు వస్తే నేను చెప్పినట్టు విని, అదే చెప్పాలని, చెప్పినట్టు వినకపోతే ఫెయిల్ చేస్తానని ఇంటర్, పదవ తరగతి విద్యార్థులను ఇంటర్నల్ మార్కుల పేరుతో భయపెడుతున్నారన్నారు. అకడమిక్ విషయాలపై దృష్టి పెట్టకుండా, టీచర్లను సిబ్బందిని గ్రూపులుగా విడదీసి ఒకరిపై ఒకరికి విద్వేషాలు రగిలించారన్నారు.సిబ్బంది, వర్కర్లపై వేధింపులకు పాల్పడుతుందన్నారు. తను చెప్పినట్టుగా ఫేక్ బిల్స్ రాయట్లేదని అకౌంటెంట్ ను వేధించిందన్నారు. స్కూలు వాట్సాప్ గ్రూప్ లో టీచర్లను, సిబ్బందిని బెదిరిస్తున్నారన్నారు. ఎస్.వో విధుల్లో చేరినప్పటి నుండి తన ప్రవర్తనతో విద్యార్థులు, టీచర్లు, సిబ్బంది భయాందోళనలకు గురవుతున్నారన్నారు. ఎస్.వో గా విధుల్లో చేరి రెండు నెలల సమయం కూడా కాకుండానే ఇన్ని అరాచకాలు సృష్టించారనీ, తక్షణమే ఎస్.వో ను విధుల నుండి తొలగించాలన్నారు. లేనిచో వివిధ ప్రజా సంఘాలతో ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు లలిత, అమూల్య, ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్షులు ఎం.ముత్తెన్న, జిల్లా ఉపాధ్యక్షులు డి.రాజేశ్వర్, ఎం.వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్, జిల్లా నాయకులు డి.కిషన్, బి.మురళి, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపుల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలి

* కాపు సంఘం కార్యదర్శి,
* మాజీ మేయర్ ధర్మపురి సంజయ్

ప్రజాజ్యోతి,నిజామాబాద్బ్యూరో: మున్నూరు కాపులు ఇంతకు ముందు శీనన్న అధ్యక్షులుగా ఉన్నప్పుడు కలిసికట్టుగా ఉండి మున్నూరు కాపులు అభివృద్ధికి తోడ్పాటు అందించారో అదేవిధంగా ఇప్పుడు కూడా ప్రతి ఒక్క మున్నూరు కాపు సోదరులు మున్నూరు కాపుల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని మున్నూరు.కాపు సంఘం కార్యదర్శి, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ అన్నారు. జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రగతి నగర్ మున్నూరు కాపు సంఘంలో దసరా సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వహణలో భాగంగా ముఖ్య అతిథిగా జిల్లా మున్నూరు కాపు సంఘం సెక్రటరీలు మొదటి మేయర్ ధర్మపురి సంజయ్,దారం సాయిలు, ఆకుల రాజేశ్వర్,16 సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.. ఈ సమ్మేళనం ప్రతి సంవత్సరం దసరా తర్వాత మున్నూరు కాపు సోదరులతో కలిసి అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించారు. ధర్మపురి సంజయ్ మాట్లాడుతూ జిల్లా మునూరుకాపు సంఘం అభివృద్ధి కూడా వాళ్ళ సహాయ సహకారాలు అందించాలని కోరారు.

చిన్నారుల్లో సైబర్ బానిసత్వం

రాజంపేట అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి) స్మార్ట్ ఫోన్ ల వినియో గంతో ఆందోళనకర పరిస్థితులు తల్లిదండ్రులు మేలుకోవాలం టున్న సైబర్ నిపుణులు ఈ రోజుల్లో చాలా మందికి నిద్ర లేవగానే.. పడుకునే ముం దు స్మార్ట్ఫోన్ చూడటం అలవాటైపోయింది. మాట్లాడటానికి, డబ్బు లావాదేవీలకు, ప్రయాణాలకు, వినోదానికి, కాలక్షేపా నికి,, ఇలా ప్రతి అంశంతో సెల్ ఫోన్ ముడిపడిపోయింది. ఒక ఇంట్లో వృద్ధుల దగ్గర నుంచి పసిపిల్లల వరకు అందరి వేళ్లు టచ్ స్క్రీనైనే ఉంటున్నాయి. ఈ పరికరం సాంకేతిక తను దగ్గర చేస్తూనే.. సైబర్ వ్యసనాన్నీ పెంచేస్తోంది. ముఖ్యంగా చిన్నారు లను ప్రమాదపుటంచుల్లోకి నెట్టే స్తోందని నిపుణులు ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. పలు సర్వే లు సైతం ఇదే అంశాన్ని ఉటంకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సైబర్ వ్యసనం నుంచి వి ముక్తి కలిగించడంపై తెలంగాణ మహి ళా భద్రతా విభాగం ప్ర చారం చేస్తోంది.60శాతం మంది పిల్లల్లో అదే మనస్తత్వం సైబ ర్ బానిసత్వం కారణంగా పిల్లలకు కలిగే అనర్థాలను బహిరంగ పరచాలన్న ఉద్దేశంతో స్మార్ట్ పేరెంట్ సొల్యూషన్ కంపెనీ ఇటీ వల మెట్రో నగరాల్లో వెయ్యి మంది ఓ తల్లిదండ్రులను సర్వే చేసింది.

బిక్కనూర్ బస్టాండ్ లో మౌలిక వసతులు కల్పించాలి

బిక్కనూర్ అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) బిక్కనూరు మండల కేంద్రంలో గల ఆర్టీసీ బస్టాండ్ లో మౌలిక వసతులు కల్పించాలని సమాచార హక్కు చట్టం ప్రతినిధి రవీందర్ కోరారు. ఈ మేరకు కామారెడ్డి డిపో మేనేజర్ ఇందిరను కలిసి పలు సమస్యలు ఆమెకు వివరించారు. బస్టాండ్ ప్రాంగణంలో వీధిలైట్లు, మరుగుదొడ్లు, లేకపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వెంటనే అట్టి వసతులను కల్పించాలని ఆయన కోరారు.

మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలి

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: ఆధునిక ప్రపంచంలో మహిళలు అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తున్న ఈ సందర్భంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికి రక్షణ కల్పించకపోగా అవమాన పరుస్తున్నారు. దేశంలో ఉన్న మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు హత్యలను అరికట్టే విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట రాములు గారు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ అన్నారు.అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం 4వ మహాసభ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదాహరణకు బిల్కీస్ మాను కేసు విషయంలో నిందితులను విడుదల చేయించడమే కాకుండా సన్మానాలు చేయడం, ద్వారా మన దేశ మహిళల గౌరవాన్ని కించపరిచే విధంగా నేటి ప్రభుత్వాలు ప్రవర్తిస్తున్నాయని, గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలో దేశంలో అనేక మహిళలపై హత్యలు హత్యాచారాలు దాడులకు వ్యతిరేకంగా నిరంతరం మహిళల కోసం ఆందోళన చేస్తూ ఐద్వా ప్రత్యేక స్థానం సంపాదించుకుంది రానున్న కాలంలో కూడా నిరంతరం పోరాటాలు చేస్తూ మహిళలకు అండగా మేమున్నామంటూ ప్రతి సమస్య పైన స్పందిస్తూ మహిళా చైతన్యం కోసం పోరాటాలు నిర్వహించే విధంగా ఉండాలని వారు అన్నారు.

అనంతరం సభను ఉద్దేశిస్తూ జిల్లా కార్య దర్శి సుజాత మాట్లాడుతూ. జిల్లాలో వస్తున్న మహిళల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ నిరంతరం సంఘ అభివృద్ధికై పోరాటాల చేస్తామన్నారు. అదేవిధంగా జిల్లా అధ్యక్షురాలు అనిత మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అమలు జరిగే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని లేని పక్షంలోప్రభుత్వ పథకాలు అమలు జరిగేంత వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్

* విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి నాణ్యమైన విద్యను అందించాలి
* విద్యార్థులకు బోధిస్తున్న అంశాల పై ఆరా
* పాటశాలలోని వంటశాల, స్టోర్ గది,బాలుర టాయిలెట్ల సందర్శన
* మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి) ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు కార్పోరేట్ ప్రమాణాల స్థాయిలో నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా శంకరంపేట ఆర్ మండలంలో జిల్లా పరిషత్ పాఠశాలను, మండలంలో శానిటేషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ,10 తరగతుల విద్యార్థులకు, గణితం, బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వారిచ్చిన సమాధానాల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు గణితం, ఆంగ్లం సబ్జెక్ట్ ల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై కలెక్టర్ పలు సూచన చేస్తూ ఇప్పటినుండి 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇప్పటినుండి పదవ తరగతి సిలబస్‌పై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తయారీ విధానమును స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనము మెనూ ప్రకారం అందించాలని పేర్కొన్నారు. పాటశాల ఆవరణలోని బాలుర టాయిలెట్లను, పరిసరాలను స్వయంగా పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, ఏవైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వాటిని ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తెలిపారు.పాఠశాలలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల వివరాలు అడిగి తెలుసుకుని హాజరు పట్టిక మరియు సాధారణ సెలవు రిజిస్టర్ లను పరిశీలించినారు. ముందస్తు సమాచారం లేకుండా, సెలవు దరఖాస్తు ఇవ్వకుండా గైర్హాజరైన ఉపాధ్యాయుల పై తప్పకుండా చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం గ్రామ పరిసరాలను పరిశీలిస్తూ ప్రైడే డ్రై డే ఖచ్చితంగా అమలు చేయాలని,వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. సాయంకాలం మున్సిపల్ సిబ్బంది సహకారంతో ఫాగింగ్ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు కూడా దోమలు పుట్టకుండా మరియు కుట్టకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రత తోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కాచి చల్లార్చి వడబోసిన నీటినే తాగాలని తద్వారా వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీ ఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏకపక్షంగా ఇందిరమ్మ గ్రామ కమిటీల ఎంపిక

* బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ మండిపాటు

జహీరాబాద్, అక్టోబర్ 16(ప్రజాజ్యోతిన్యూస్) మండలంలోని గ్రామ పంచాయతీ లో ఏర్పాటు చేస్తున్న ఇందిరమ్మ కమిటీ లను ఏకపక్షంగా నియామకం చేపట్టడం పట్ల బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. బుధవారం జహీరాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తట్టు నారాయణ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎంపీడీవోకు వినతి పత్రం అంద జేశారు. మూడో కంటికి తెలియకుండా గ్రామ పంచాయతీలలో ఎలాంటి సభలు, సమావేశాలు నిర్వహించ కుండానే ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు చేయడాన్ని తప్పుపడుతూ బీఆర్ఎస్ నాయకులు ఎంపీడీవో పై ప్రశ్నల వర్షం కురిపించారు. కమిటీల నియామకంపై ఎంపీడీవో ఏకపక్ష ధోరణి సరికాదని పేర్కొన్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కమిటీలను రద్దుచేసి గ్రామాల్లో సభలు నిర్వహించి ప్రజల సమక్షంలో కొత్త ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమిస్తామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో ఇప్పేపల్లి సొసైటీ చైర్మన్ మచెందర్ మాజీ ఎంపీటీసీలు బస్వరాజు, రాములు, ప్రేమ్ బాణోత్ మాజీ సర్పంచులు చిన్న పటేల్, జగదీశ్వర్, విజయ్ మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు ,ఎస్టీ సెల్ హీరు రాథోడ్, బీసీ సెల్ అమిత్ కుమార్ గ్రామ పార్టీ అధ్యక్షులు చంద్ర కాంత్ రెడ్డి మోహన్ గులాబ్ సింగ్, భీమ్ రావ్ ,మండల ముఖ్య నాయకులు పర్వేజ్ , అనిల్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ ,శివ ముదిరాజ్ , మహేందర్, దత్తు రెడ్డి ,శంకర్, కిష్ట రెడ్డి, మారుతి, ముబీన్, ప్రశాంత్ రెడ్డి, రాజ్ కుమార్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

వృత్తి విద్యా కోర్సు విద్యార్థులకు ఉపయోగకరం

జగదేవపూర్, అక్టోబర్ 16(ప్రజాజ్యోతి):ఫ్యాషన్ డిజైనింగ్ పై ఇంటర్న్ షిప్ మండల కేంద్రమైన జగదేవపూర్ లో గల ఆదర్శ పాఠశాల లోని విద్యార్థులకు వృత్తి విద్యా కోర్సులో భాగంగా ప్రిన్సిపాల్ స్లీవరాజు ఆదేశాల మేరకు ఫ్యాషన్ డిజైనింగ్‌లో పది రోజులు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు వృత్తివిద్య ఉపాధ్యాయురాలు కే. సోమలక్ష్మి బుధవారం నాడు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా విద్యా ర్థులకు జగదేవపూర్ లో అంబికా టైలరింగ్, ఎస్, వి, షాపింగ్‌మాల్‌లో ట్రైనింగ్, ఇవ్వడం జరిగిందన్నారు అదేవిధంగా ఫ్యాషన్ డిజైనింగ్ పై మెలుకువలు నేర్పించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వృత్తివిద్య ఉపాధ్యాయురాలు సోమలక్ష్మి మాట్లాడుతూ వృత్తివిద్యా నేర్చుకోవడం వల్ల నిజజీవితంలో విద్యార్థినికి స్వతహా ఎదిగేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు ఎవరి మీద ఆధారపడకుండా జీవితంలో ఆర్థికంగా అభివృద్ధిని సాధించేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు ప్రతి విద్యార్థిని విద్యతో పాటు వృత్తి విద్య కోర్సులు నేర్చుకోవడం చాలా మంచిదని వారు తెలియజేశారు.ప్రభుత్వం ఈ మధ్యనే ప్రస్తుతం స్కిల్ ఇండియా పేరుతో ఒక యూనివర్సిటీ ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు భరోసా ఏదీ

- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్

జగదేవపూర్, అక్టోబర్16(ప్రజాజ్యోతి)ఆరు గ్యారంటీల హామీలు అబద్ధాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కొచ్చి రైతుల సంక్షేమాన్ని విస్మరించిందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన జగదేవపూర్ లో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించిందని వానకాలం పంటలు పూర్తయిన రబీ పంటలు ప్రారంభమైనప్పటికీ నేటికి రైతు భరోసా అందించలేదని ఆరోపించారు. రెండు లక్షల రుణమాఫి చేస్తామని చెప్పి రాష్ట్రంలో కొంతమందికే రుణమాఫి చేశారని ఇంకా నలబై శాతం మంది రైతులు రుణమాఫీ కాలేక బ్యాంకుల చుట్టూ ప్రదక్షణ చేయాల్సిన పరిస్థితి నెలకొందని విమర్శించారు. అలాగే కౌలు రైతులకు ఆదుకుంటామని చెప్పి నేడు కౌలు రైతులను ఆదుకోకపోవడం దారుణం అన్నారు. కూలీలకు ఏడాదికి 12,000 ఇస్తామని చెప్పి నేటికి అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి 10 నెలలు గడుస్తున్నా ఆ పథకం ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల, ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని వాపోయారు. అలాగే సన్న వడ్లకు ఐదు వందలు బోనస్ ఇస్తామని నేటికి వేయడం లేదని వాపోయారు. గ్రామాల్లో వరి కోతలు ప్రారంభం అయినప్పటికీ ఇంకా పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం శోచనీయమన్నారు. రైతు రాజ్యం అని చెప్పి రైతుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల పాలనపై ప్రజలకు విరక్తి చెందిందని చెప్పారు.

ఆకునూరు పల్లె వాగుకు చెక్ డ్యాం మంజూరు చేయాలి

చేర్యాల ప్రజాజ్యోతి :చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో పోల్కమ్మ చెరువు లోకి దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను మళ్లించేందుకు పల్లె వాగు అబ్బోల్ల చింతల వద్ద చెక్ డ్యాం మంజూరు చేయాలని కోరుతూ జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డికి బుధవారం చేర్యాల మండల కేంద్రంలోని కొమ్మూరి నివాసంలో ఆకునూరు గ్రామ ప్రజలు వినతి పత్రం అందించారు. గ్రామంలో ఉన్న పోల్కమ్మ చెరువు ఎండాకాలంలో పూర్తిగా ఎండిపోయి ఉంటుందని, అదేవిధంగా గ్రామంలో మహిళలు బతుకమ్మలను అదే చెరువులో వేస్తారన్నారు. ఆ చెరువు పూర్తిగా ఎండిపోయి ఉంటుందని రుద్రాయపల్లి వాగు వద్ద చెక్ డ్యాం నిర్మించినట్లయితే పోల్కమ్మ చెరువులోకి గోదావరి జలాలు చేరుతాయని వెంటనే చెక్ డ్యాం మంజూరు చేయాలని కోరారు. దీంతో కొమ్మూరి ప్రతాపరెడ్డి సానుకూలంగా స్పందించి చెక్ డ్యాం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈరి భూమయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, కాంగ్రెస్ పార్టీఆకునూరు గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు అందే నాని, మాజీ సర్పంచ్ వెలగల లావణ్య రఘువీర్, సిపిఐ మండల నాయకులు గూడెపు సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు జంబుల వెంకటరెడ్డి, కోయినేని నరసయ్య, రణం శ్రీకాంత్, చెట్టే కొమురయ్య, బండారి సిద్దయ్య తదితరులు ఉన్నారు.

లోకల్ ఎన్నికల్లో సత్తా చాటాలి

- డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి

జగదేవపూర్, అక్టోబర్16(ప్రజాజ్యోతి) జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ వార్డు సభ్యురాలు రాములమ్మ శ్రీ రాంరెడ్డి, నాయకులు కేశపురం నర్సింహ్మ రెడ్డి, బాలకృష్ణరెడ్డి బుధవారం డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసే ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ లోకి రావడం జరుగుతుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి తీసుక పోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మంజుల మహేందర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉప్పల ప్రవీణ్ కుమార్ గుప్తా, కాంగ్రెస్ బిసి సెల్ మండల అధ్యక్షుడు లోకేష్, నాయకులు మహేందర్ రెడ్డి, మనోజ్, కరుణాకర్, నర్సింలు, బాలకృష్ణ, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

జహీరాబాద్, అక్టోబర్ 16(ప్రజా జ్యోతి న్యూస్) సంగారెడ్డి జిల్లా శాసనసభ నియోజకవర్గ బుధవారం శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు ఆదేశాల మేరకు జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ పాక్స్ చైర్మన్ మచెందర్ హగ్గెల్లి గ్రామానికి చెందిన సంధ్యరాని కి రూ.60,000/-, కే.రాజు కి రూ.27,500/-లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే కి & మండల పార్టీ అధ్యక్షులుకి ,నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజి ఎంపీటీసీ రాములు ,దత్త రెడ్డి శంకర్ యాదవ్ ,కిష్టా రెడ్డి ,రాథోడ్ భీమ్ రావ్ నాయక్ , మధు ,షకీల్, ముఖీం, తాజా మాజి సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొప్పోల్ ఉమా సంగమేశ్వర ఆలయంలో శత రుద్ర యాగాలు

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి; మెదక్ జిల్లా పెద్దశంకరపేట మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 18 19న తొగుట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి ఆధ్వర్యంలో శత రుద్ర పూజా కార్యక్రమాలు యాగాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు బాప్ సెట్ తెలిపారు.. ఈ శత రుద్ర పూజ కార్యక్రమంలో సంగారెడ్డి మెదక్ సిద్దిపేట జిల్లా ప్రజలు హాజరుకానున్నట్లు తెలిపారు.. కార్యక్రమం సందర్భంగా ఆలయ కమిటీ ద్వారా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేశామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బాపు సేటు, రాజశేఖర్ రెడ్డి.. గాండ్ల సంగమేశ్వర్ సీతారాం రావు దేశ్ పాండే.. సతీష్ గౌడ్‌శంకరయ్య.. పూజారి సంగప్ప లు పాల్గొన్నారు..

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

అల్లాదుర్గం అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ మల్లయ్య, ఎంపీడీవో శంకరులు కోరారు. అల్లాదుర్గం మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గ్రామంలో బుధవారం వరి కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు ఈ సందర్భంగా. మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలని. దళారీలను నమ్మి మోసపోరాదని సూచించారు. నాణ్యత గల వారి ధాన్యానికి క్వింటాలుకు 2320 రూపాయలు చెల్లించడం జరుగుతుందని రైతులు అవకాశాన్ని ఉపయోగించుకొని కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎం నాగరాజు, ఏ ఈ ఓ నవీన్, పిటిసి సిద్దేశ్వర్, సిఏలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

అల్లాదుర్గం మండలంలో 19 మంది ఉపాధ్యాయులు విధుల్లో చేరిక

అల్లాదుర్గం అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం. నూతన డీఎస్సీలో ఉపాధ్యాయులుగా నియమితులైన 19 మంది ఉపాధ్యాయులు మండలంలో వివిధ గ్రామాల్లో కేటాయించిన పాఠశాలల్లో విధుల్లో చేరినట్లు ఎంఈఓ ధనుంజయ్ తెలిపారు.. ఎస్ జి టి, 19, ఎల్ పి 2 టీచర్లు రాగా మండలం నుండి ఏడు మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లినట్లు తెలిపారు.

ఎమ్మెన్నార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

అల్లాదుర్గం అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. ఎమ్మెన్నార్ హాస్పిటల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్లాదుర్గం మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 400 మంది రోగులకు షుగర్ .బీపీ. కంటి తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు గ్రామీణ ప్రాంత పేద ప్రజల కోసం. ఎమ్మెన్నార్ హాస్పిటల్ సౌజన్యంతో వివిధ ప్రాంతాలలో ఉచిత వైద్య సేవలు నిర్వహిస్తున్నట్లు ఉచిత సేవ లో భాగంగా l ఆధునిక పరికరాలతో రోగులకు వైద్య పరీక్షలు చేసి వివిధ రుగ్మతలకు హాస్పిటల్లో ఉచితంగా వైద్యశాల సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రియా. సంధ్య, పిఆర్వో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫ్ ఎన్రోల్మెంట్ చేయాలి

* ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) గ్రాడ్యుయేట్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి డిజిగ్నేటెడ్ అధికారులుగా నియమితులైన నర్సాపూర్ ఉపతహసిల్దర్లకు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి బుధవారం శిక్షణ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు కోసం గ్రాడ్యుయేట్ ఫర్ సర్టిఫికెట్ ఫోటో గ్రాఫ్ ఎన్రోల్మెంట్ చేయాలని నవంబర్ 6 తో గడువు ముగుస్తుంది కాబట్టి బాధ్యతగా డిగ్రీ పాసైన అభ్యర్థులకు అందరు కూడా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చూడాలని అన్నారు. నర్సాపూర్ డివిజన్ లో ఇప్పటి వరకు గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కోసం మొత్తం 277 దరఖాస్తులు వచ్చాయి. అందులో 51 దరఖాస్తులు ఆమోదించారు.అలాగే సరైన ధ్రువ పత్రాలు, సరియిన ఫోటో జతపరచని 4 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందన్నారు.

డీఎస్సీ 2024 లో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసిన మండల విద్యాధికారి

కొల్చారం,(ప్రజాజ్యోతి) రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ పోస్టులకు నిర్వహించిన డీఎస్సీ 2024 లో అర్హత సాధించి ఎంపికైన అభ్యర్థులకు జిల్లా విద్యాధికారి రాధా కిషన్ ఉత్తర్వులను అనుసరించి కొల్చారం మండలంలో ఉపాధ్యాయులగా వచ్చిన వారికి ప్రాథమికోన్నత పాఠశాల ఉర్దూ మీడియం కొల్చారం లో జీవశాస్త్రం, ఉర్దూ పండిత్, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా, అంసాన్ పల్లి ప్రాథమిక పాఠశాలలో సెకండ్ గ్రేడ్ టీచర్ ప్రాథమిక పాఠశాల కొల్చారం పాఠశాలలు ప్రత్యేక ఉపాధ్యాయులు రాంపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి సత్యనారాయణ రావు నియామక పత్రాలు అందజేశారు.

రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి...

* ఎమ్మెల్యే సంజీవరెడ్డి....

పెద్ద శంకరంపేట్,ప్రజాజ్యోతి; పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారుల చేతులు మోసపోవద్దని రైతులు పండించిన ప్రతి గింజలు కొనడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సంబంధిత అధికారులు తగిన సదుపాయాలు కల్పించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు రాయిని మధుసూదన్, దానం పల్లి నారా గౌడ్, మాజీ సి డి సి డైరెక్టర్ కుంట్ల సంగయ్య.. రాజేష్ దేశ్పాండే.. కుంట్ల రాములు ..విగ్ర0 సుభాష్ గౌడ్ ..సంగమేశ్వర్ సేటు ఐకెపి సిబ్బంది గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రగా శబరికి పరిగి అయ్యప్ప స్వాములు

పరిగి, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):
వికారాబాద్ జిల్లా పరిగి పట్టణం నుండి అయ్యప్ప స్వాములు బుధవారం శబరిమలకు పాదయాత్రగా బయలుదేరారు. పరిగి నుండి ముకుంద కిష్టయ్య గురుస్వామి పర్షమోని

రమేష్ గురు స్వామి, జానమోళ్ల శేఖర్ స్వామి, జానమోళ్ల ఆంజనేయులు స్వామి, యం. భరత్ కుమార్ స్వాములతో పాటుగా నస్కల్ గ్రామం నుండి మరో 13 మంది అయ్యప్ప స్వాములు పాద యాత్రకు బయలుదేరారు. పరిగిలోని బహర్ పేట్ హనుమాన్ మందిర్ లో ఇరు ముడి కార్యక్రమం నిర్వహించిన అనంతరం స్వాములు పాదయాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి 5వేల ఆర్థిక సహాయం

–దుఃఖ సమయంలో ఓదార్చే నాయకుడుగా ఆర్సీ గౌడ్

తాండూర్ అక్టోబర్ 16ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన గడిదే విశ్వనాథ్ రావ్ అనే వ్యక్తి అకాల మరణంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆర్సి గౌడ్ యువసేన సభ్యుల ద్వారా విషయం తెలుసుకున్న తాండూర్ మండల బీ.ఆర్.ఎస్ పార్టీ బీ.సీ సెల్ అధ్యక్షుడు

ఆర్.సీ.గౌడ్ మానవతా దృక్పథంతో విశ్వనాథ్ రావ్ అంత్యక్రియల కోసం రూ 5వేల ఆర్థిక సహాయం అందించ్చినట్లు యువసేన సభ్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆర్ సి గౌడ్ మాట్లాడుతూ తాను ఒక మానవత దృక్పథంతో దుఃఖ సమయంలో ఉన్న ప్రతి ఒక్కరికి తనవంతుగా ఆర్థిక సహాయం చేయాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్నాను అన్నారు. ఆపత్కాల సమయంలో సహాయం చేసిన చేతులను ఎప్పటికీ మరిచిపోరన్నారు. అదేవిదంగా ప్రతి ఒక్కరికి సహాయం చేసే గుణం ఉండాలన్నదే తన లక్ష్య సాధన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువనాయకులు, ఆర్.సీ గౌడ్ యువసేన సభ్యులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

డియస్సి ద్వారా రిక్రూట్ అయిన కొత్త ఉపాద్యాయులు

- జాయినింగ్ ప్రొసీడింగ్స్ ను అందజేసిన మండల విద్యాధికారి యం.గోపాల్

పరిగి, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):
పరిగి మండలంలోని పాఠశాలలకు కొత్త ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి యం.గోపాల్ జాయినింగ్ ప్రొసీడింగ్స్ ను అందించారు. నూతనంగా 2 ఎస్ జి టి లు, 1 ఎస్ఎ, 1 పీఈటి ఉపాద్యాయులు జాయినింగ్ అయ్యారు. అలాగే గత ట్రాన్స్ఫర్ లో రిలీవ్ కాకుండా బుధవారం ముగ్గురు ఉపాద్యాయులు మండలంలో జాయిన్

అయిన వారందరికీ మండల విద్యాధికారి యం.గోపాల్ జాయ్నింగ్ ప్రొసీడింగ్స్ ఇస్తూ విద్యార్థులకు చక్కనైన విద్యాబోధన చేయాలని, విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాద్యాయులు స్వర్ణకుమారి, మోయిజ్ ఖాన్, మండల యంఆర్సి సిబ్బంది శ్రీశైలం, చంద్రశేఖర్, మోహన్ పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర పెయింట్ దుకాణం ను ప్రారంభించిన చైర్ పర్సన్

-వ్యాపారంలో మంచిగా రాణించాలి మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండా స్వప్న

తాండూర్ అక్టోబర్ 16 ప్రజా జ్యోతి: తాండూర్ పట్టణం చించోల్లి రోడ్డు మార్గంలో ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర పెయింట్ దుకాణంను నిర్వాకులు బురెడ్డి అయ్యపు రెడ్డి, ఉమా దంపతుల సమక్షంలో తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, బిజెపి నాయకులు యు రమేష్ కుమార్, పలువురు నాయకులతో కలిసి ప్రారంభించారు. అంతకు ముందు జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని వేద పండితుల సమక్షంలో దుకాణ నిర్వాహకుడు అయ్యప్ప రెడ్డి ఉమా దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ నేటి యువత వ్యాపారంలో రాణిస్తూ యువ వ్యాపారవేత్తలుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భగవంతుడి ఆశీస్సులతో దుకాణాన్ని ఒక సేవా దృక్పథంతో పాటు మంచి లాభాలతో నడిపించాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు మల్లేశం, రవీందర్, కుటుంబ సభ్యులు అయ్యప్ప రెడ్డి, కౌన్సిలర్లు నాయకులు తదితరులు ఉన్నారు.

దళితులను అవమానపరచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

– మంచనపల్లి శ్రీనివాస్, జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత, అంబేద్కర్ విజ్ఞాన వేదిక వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి

పరిగి, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):
దేశంలో, ప్రపంచంలో అన్ని రంగాల్లో రానిస్తున్న దళితులపైన ఇంకా చిన్నచూపు చూపడం తగదని, నేడు హిందువులం అందరం బంధువులం అనే నినాదంతో ముందుకు వెళ్తున్నటువంటి పార్టీలు, ప్రజా సంఘాలు మేధావులు రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం అల్లవాడ గ్రామం దళితులకు అవమానం స్పందించాలని జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత, అంబేద్కర్ విజ్ఞాన వేదిక వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి .మంచనపల్లి శ్రీనివాస్ అన్నారు. అల్లవాడ గ్రామం దళితులకు అవమానం జరగడం చాలా దురదృష్టకరమని హైదరాబాదుకు కుతవేటు దూరంలో ఉన్న చేవెళ్ల మండలం, అల్లవాడ గ్రామంలో ఇంత దుర్మార్గమైన చర్యకు పాల్పడిన వారి పైన ప్రభుత్వం, పోలీస్ శాఖ వెంటనే వారి పైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం శిక్షించాలని అన్నారు. దళితులపై అఘాత్యానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టకుండా వారికి చట్టపరంగా శిక్ష పడే వరకు అంబేద్కర్ సంఘాలు, పూలే సంఘాలు, హిందూ సంఘాలు, బహుజన సంఘాలు, ఎస్సీ సంఘాలు, ఎస్టీ సంఘాలు మైనార్టీ సంఘాలు, మేధావులు అందరూ ఆ గ్రామంలో దళితుల పైన జరిగిన దాడిని ఖండించి దళితులకు అండగా నిలవవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దుర్గామాత విగ్రహం దగ్గర పూజ చేసుకోనివ్వని అగ్రవర్ణాలు ఈ కంప్యూటర్ యుగంలో కూడా దేవుడి దగ్గరికి భక్తి తో వచ్చిన దళితులపైన దాడికి పాల్పడిన వారు, దుర్గామాత పూజా కార్యక్రమంలో దళితులను అవమానపరిచిన వారిపైన వెంటనే చర్య తీసుకోవాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా అల్లవాడ గ్రామానికి వచ్చి దళితులకు న్యాయం జరిగే వరకు అక్కడనే ఉండి పోరాటం చేస్తామని ఎవరైతే ఈ దుర్ఘటనకు క పాల్పడ్డారో వారికి సహకరించిన వారిని కూడా చట్టపరంగా శిక్షించాలని మేము అంబేద్కర్ విజ్ఞాన వేదిక సంఘం తరఫున కోరారు. కులం పేరుతో దూషిస్తూ కొట్టిన వాళ్లను వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి అరెస్టు చేయాలని, హిందువులు అంత ఒక్కటే హిందువులు బంధువులు అని ఇతర మతాల మీద దాడులు చేస్తూ హిందూ రక్షణ, ధర్మ రక్షణ పేరుతో ఉన్న హిందూ సంఘాలు రంగారెడ్డి జిల్లా అల్లవాడ గ్రామంలో జరిగిన దళితుల పైన జరిగిన ఈ అవమానానికి స్పందించి వారితోపాటు ఎవరైతే ఈ దాడులకు పాల్పడ్డారు వారికి చట్టపరంగా శిక్ష పడేవరకు హిందూ సంఘాలు ముందుండాలని అన్నారు. దళితులు కూడా హిందువులే అని, హిందూ సంఘాలు దళితులకు అండగా ఉండి వారికి శిక్ష పడే వరకు దళితుల పక్షాన పోరాటం చేయాలని అంబేద్కర్ విజ్ఞాన వేదిక వికారాబాద్ జిల్లా సంఘం తరఫున మంచన పల్లి శ్రీనివాస్ తెలిపారు.

ఎవరు మీరు? ఏం జరుగుతుంది!

–ప్రభుత్వ భూమిలో హద్దులు వేస్తే ఊరుకోం

–సిరిగిరిపేట్ గ్రామస్తుల తిరుగుబావుట

తాండూర్ అక్టోబర్ 16 ప్రజా జ్యోతి :-
గ్రామ ప్రజలకు అది ప్రభుత్వ స్థలం అనేది మాత్రం తెలుసు అయితే ఉ

న్నట్టుండి బుధవారం రోజు ఓ లారీ సిమెంట్ కడ్డిలతో గ్రామంలోకి వెళ్ళింది. దీంతో ఆశ్చర్యానికి గురైన గ్రామ ప్రజలు ఏం జరుగుతుందని అక్కడికి వెళ్లి చూడగా ఈ స్థలం మేము కొనుగోలు చేశాం ఇక్కడ కడ్డీలు వేసి హద్దులు నిర్ణయిస్తాం అనగానే తిరుగుబావుట ఎగరవేశారు. ఆ గ్రామ ప్రజలు.
ప్రభుత్వ స్థలం మా గ్రామ ప్రజలకి ఉపయోగపడాలి ప్రస్తుత ప్రభుత్వం ద్వారా ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం ఉంది కదా అనుకుంటే ఇది ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేశారంటూ చెప్పడం చాలా బాధాకరమని సిరిగిరిపేట గ్రామానికి చెందిన యువకులు ప్రజలు అక్కడ జరుగుతున్న పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పలువురు యువకులు మాట్లాడుతూ గ్రామానికి ఆనుకుని ఉన్న గ్రామ కంఠం భూమితో పాటు ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేశారనేది మాకు తెలియదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎటి పరిస్థితుల్లోను ఈ భూమిలో ఎవ్వరిని కూడ రానివ్వమని తెగేసి చెప్తున్నారు.

పల్లె అందాలను తెరకెక్కించారు.. మా చిత్రాన్ని ఆదరించండి

–తాండూరు ప్రాంతంలోనే చిత్రీకరించిన పూర్తి చేసిన ది డీల్ మూవీ

–నేడు విడుదలకు సిద్ధం అంటున్న సినిమా డైరెక్టర్ హను కోట్ల

తాండూరు అక్టోబర్ 16 ప్రజా జ్యోతి:
పల్లె అందాలను తెరకెక్కించిన సినిమా అత్యధికముగా తాండూర్ ప్రాంతంలో చేశామని మూవీ డైరెక్టర్ హను కోట్ల ఒక ప్రకటనలో విడుదల

చేశారు. ఇక్కడ చిన్న చిత్రాలను చిత్రీకరించినందుకు అనువైన ప్రాంతమని, ఇక్కడ నెలకొన్న సహజసిద్ధమైన నాపరాతి గనులు ,ఎర్ర మట్టి గుట్టలు, పచ్చదనంతో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండటం ఎంతో సంతోషం ఇచ్చింది అన్నారు. అలాగే హైదరాబాద్ నగరానికి కేవలం 120 కిలోమీటర్ల దూరంలో ఉండడంతో తక్కువ ఖర్చులోనే మా చిన్నపాటి మూవీని ఇక్కడి అందమైన లోకేషన్లను తెరకెక్కించామని చెప్పుకొచ్చారు. పల్లె అందాలను ఈ సినిమా చిత్రీకరణలో ముద్రించంచం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు , మా చిత్రం విడుదల తర్వాత కూడా ఇక్కడి అందమైన లోకేషన్లను సినిమాలు చిత్రీకరణ జరిపేందుకు అనేక మంది సినిమా దర్శకులు కూడ తాండూరు ప్రాంతానికి వస్తారని ది డీల్ చిత్ర దర్శకుడు హను కోట్ల వ్యాఖ్యానించారు .
'ఈశ్వర్' సినిమాతో పరిచయమైన హను కోట్ల హీరోగా నటించి, దర్శకత్వం వహించిన చిత్రం 'ది డీల్', చందన, ధరణి ప్రియ హీరోయిన్లుగా నటించగా డా. అనితా రావు సమర్పణలో హెచ్. పద్మా రమాకాంతరావు, రామకృష్ణ కొళివి నిర్మించిన ఈ 'చిత్రం నేడు అనగా అక్టోబర్ 18న విడుదల కానుందని చెప్పారు .
ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్లో హను మాట్లాడుతూ– "ఈశ్వర్' సినిమా తర్వాత హీరో, దర్శకుడు కావాలనుకున్న నా కళ ను 'ది డీల్' మూవీతో నెరవేర్చుకున్నానని తెలిపారు. మంచి థ్రిల్లర్ మూవీగా ఇది. సెకండ్ పార్టు ఉంటుందని చెప్పారు . "ఈ సినిమాకు ప్రేక్షకాదరణ లభిస్తుందనే నమ్మకం మా బృందానికి ఉందని " ప్రేక్షకులు థియేటర్లలో తిలకించి ఆదరించాలని కోరారు .ఈ చిత్రంలో తాండూర్ ప్రాంతానికి చెందిన ఓ యువకుడు సైతం నటించినట్లు స్థానికులు చెప్పారు.

పంచాయతీ కార్మికుల అవగాహన సదస్సు

మోమిన్ పెట్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)
మోమిన్ పెట్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పంచాయతీ కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని డి ఈ ఈ రత్న ప్రసాద్ అన్నారు ఎంపీడీవో కార్యాలయంలో ఏ ఈ అభిషేక్ వారి ఆధ్వర్యంలోమంచినీటి శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు గ్రామాలలో పాడైపోయిన బోరింగ్ లను ఎలా రిపేరింగ్ చేయాలో

అవగాహన పంచాయతీ కార్మికులకు కల్పించారు పంచాయతీ కార్మికులు శ్రద్ధగా నేర్చుకొని వారికి ఉపయోగపడే విధంగా చూసుకోవాలని కోరారు పంపు రిపేరింగ్ యాంగిల్ రిపేరింగ్ వంటి పనులకు శ్రద్ధ వహించి నేర్చుకోవాలని అన్నారు గ్రామాలలో బోర్వెల్ దగ్గర తీసుకువెళ్లి పంచాయతీ కార్మికులకు ప్రాక్టికల్ చేయించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి డి ఈ ఈ సువర్చలపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

పంచాయతీ కార్మికులకు వస్త్రాల పంపిణీ

శామీర్ పేట్, అక్టోబర్ 16,(ప్రజాజ్యోతి)
కార్మికులు పారిశుధ్య పనులు చేస్తూ తీవ్రమైన దుర్గంధాల నుంచి ప్రజలను కాపాడుతూ విశిష్ట సేవలు అందిస్తున్నారని బీజేపీ నాయకులు భవనాషి శ్రీనివాస్ అన్నారు. దసరా,దీపావళి

పండుగను పురస్కరించుకుని తుర్కపల్లి గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు బుధవారం ఆయన నూతన వస్త్రాలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ పారిశుధ్యం కోసం నిరంతరం కృషిచేస్తున్న కార్మికులకు తమ వంతు సాయంగా నూతన దుస్తులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నిరుడి అశోక్, నర్సింగ్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొలన్ సహకారంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరమత్తులు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 16(ప్రజా జ్యోతి)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ

గండిమైసమ్మలోని శంకర్ నగర్ లో 10 వార్డ్ లో గత 10సం వర్షాకాలంలో డ్రైనేజీ వాటర్ పొంగి అపార్ట్మెంట్స్ లోనికి చేరుతున్నాయి దీనివలన అపార్ట్మెంట్స్ వాసులు తీవ్ర అనారోగ్యాలు గురవుతున్నారు కావున కాలనీ వాసులు ఎంతో మంది అధికారులకు సంప్రదించిన వారు ఎటు వంటి స్పందన ఇవ్వకపోవడంతో గత వారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి దుండిగల్ మున్సిపాలిటీ కమీషనర్ చర్చించి ఏ. ఈ బి. సురేందర్ నాయక్ ,డి . ఈ మరియు వర్కింగ్ ఇన్స్పెక్టర్ నవీన్ గౌడ్ మాట్లాడి పెద్ద డ్రైనేజీ లైన్ వేయించి వారి సమస్యను పరిష్కరించారు కాలనీ వాసులు హన్మంతన్నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

బంజారాహిల్స్‌లో టెలీటాస్క్ కార్యాలయం ప్రారంభం

– ఏడాది వ్యవధిలో 25 నగరాల్లో విస్తరించాలని యోచన

శేరిలింగంపల్లి,అక్టోబర్16 (ప్రజాజ్యోతి):
అత్యాధునిక ఆటోమేషన్ సాంకేతికతకు ప్రసిద్ధి చెందిన టెలీటాస్ టెలిటాస్క్ భారతీయ కార్యాలయాన్ని బంజారాహిల్స్‌లో బుధవారం ప్రారంభించింది. ఇది ప్రొడక్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌గా కూడా కస్టమర్లకు అందుబాటులో ఉంటుంది. ఈ సందర్భంగా టెలీటాస్క్ గ్లోబల్ సీఈవో జాన్ వాండర్ బెకెన్ మాట్లాడుతూ... నాలుగు దశాబ్దాలుగా ఆటోమేషన్ ఉత్పత్తులలో ముందంజలో ఉన్నామని చెప్పారు. వీటిని నివాస, వాణిజ్య సముదాయాలలో సులభంగా ఉపయోగించవచ్చన్నారు. లైటింగ్, హెచ్వీఏసీ, మోటరైజ్డ్ కర్టెన్స్, బ్లైండ్స్, పవర్ సాకెట్స్, ఆడియో, సెక్యూరిటీ, యాక్సెస్ కంట్రోల్ వంటి వ్యవస్థలను సులభంగా స్మార్ట్ వాతావరణంలోకి మార్చుతుందని చెప్పారు. ఇవి కొత్త కట్టడాలు, పునర్నిర్మాణ ప్రాజెక్టులకు సులభంగా సరిపోతాయని తెలిపారు. 1984 నుంచి హోమ్ ఆటోమేషన్ సొల్యూషన్స్‌లో అగ్రగామిగా ఉన్నామన్నారు. అధునాతన హోమ్ ఆటోమేషన్ సొల్యూషన్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని సులభతరం చేస్తాయన్నారు. జీవన అనుభవాన్ని మరింత ఉన్నతంగా మారుస్తాయని తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో స్మార్ట్, కనెక్ట్ అయిన ఇంటిని ఆస్వాదించవచ్చని వివరించారు.
బెల్జియంకు చెందిన టెలీటాస్క్ భారతదేశంలోని 12 ప్రధాన నగరాలలో విస్తరించిందన్నారు. వచ్చే ఏడాదికి 25 ప్రాంతాలకు విస్తరించడానికి ప్రణాళికలు ఉన్నాయన్నారు. మార్కెట్‌లో ఇంకా బలపడేందుకు మరింతగా పెట్టుబడులు పెట్టనున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని ముందుగానే గుర్తించామన్నారు. దీంతో భారతదేశంలో 2004లో ప్రవేశించామని తెలిపారు. అప్పటి నుంచి సీఈవో కళ్యాణరామన్, డైరెక్టర్ వెంకట్ మహాలింగం నాయకత్వంలో నివాస సముదాయాలు, వాణిజ్య స్థలాలలో అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టామన్నారు. ఇందులో కార్యాలయ భవనాలు, హై రేంజ్ అపార్ట్‌మెంట్స్, సెలబ్రిటీస్ భవనాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా టెలీటాస్క్ ఇండియా సీఈవో కళ్యాణరామన్ మాట్లాడుతూ టెలీటాస్క్ సమగ్ర హోమ్ ఆటోమేషన్ సొల్యూషన్లు అందిస్తుందన్నారు. అన్ని గృహ పరికరాలు, ఎలక్ట్రికల్ అప్లయన్సెస్, మ్యూజిక్ సిస్టమ్స్, సెక్యూరిటీ సిస్టమ్స్, గేట్లను కూడా సమగ్ర ఎకోసిస్టంలో ఏకీకృతం చేస్తుందన్నారు. గాలి నాణ్యతను పర్యవేక్షిస్తూ, అవసరమైనప్పుడు ఎయిర్ ప్యూరిఫైయర్లను స్వయంచాలకంగా ప్రారంభిస్తాయన్నారు. ఇవన్నీ మానిషి అవసరం లేకుండా జరుగుతాయన్నారు. ఏరోస్పేస్ గ్రేడ్ ఎలక్ట్రానిక్స్‌తో తయారైన ఈ ఆధునిక ఫీచర్లు ఇరవై ఏళ్లకు పైగా స్థిరత్వం, విశ్వసనీయతను అందిస్తాయన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో భారత మార్కెట్లో 200 శాతం వృద్ధి రావడం ఈ ముందడుగు వెనుక ముఖ్యమైన కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో టెలీటాస్క్ డైరెక్టర్ వెంకట్ మహాలింగం పాల్గొన్నారు.

మిస్డ్ కాల్ చేయండి - ఓటు నమోదు పొందండి

పట్టభద్రుల సౌకర్యార్థం మొబైల్ నంబర్ 9240021444

మిస్డ్ కాల్ క్యాంపియన్ పోస్టర్ ను ఆవిష్కరించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:
పట్టభద్రుల ఓటరు నమోదు సులభతరం చేసేందుకు మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఒక మొబైల్ నెంబర్ ను ఏర్పాటు చేశామని ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం కరీంనగర్ అల్ఫోర్స్ మెయిన్ క్యాంపస్ లో పట్టబద్రుల ఓటు నమోదు కోసం మిస్డ్ కాల్ క్యాంపియన్ పోస్టర్ ను ఆవిష్కరించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ పట్టభద్రుల ఓటు వ్ నమోదు కోసం మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఓటు నమోదు చేసుకునేందుకు 50 మంది సిబ్బందిని ఏర్పాటు చేశామని వెల్లడించారు.తాము కేటాయించిన నంబర్ 9240021444 కు మిస్డ్ కాల్ చేసినట్లయితే తమ సిబ్బంది అందుబాటులోకి వచ్చి ఓటు నమోదుకు సహకరిస్తారని వెల్లడించారు.. ఓటరు నమోదుకుఒక కలర్ ఫోటో తో పాటు , ఆన్ లైన్ ఒరిజినల్ డిగ్రీ మెమోను అప్ లోడ్ చెయ్యాలని పేర్కొన్నారు. గతంలో 1,లక్ష 97 వేల పట్టబద్రులు మాత్రమే ఓటర్లుగా నమోదు కాబడ్డారని ఇప్పుడు 4లక్షల సభ్యత్వ నమోదు టార్గెట్ గా పనిచేస్తున్నామని వెల్లడించారు

– ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల ఫీజు రీయింబర్స్ మెంటు నిధుల విడుదలకు సహకరిస్తా..

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ ,పీజీ కళాశాలల యాజమాన్యాల ఫీజు రియంబర్స్ మెంటు నిధులు విడుదల గాక ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని .. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.. కళాశాల యాజమాన్యం సమన్వయం పాటించాలని కోరారు...గత నెల రోజులుగా ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ ,నిజామాబాద్ మెదక్ జిల్లాల వ్యాప్తంగా ఓటర్ నమోదు అవగాహన కోసం పర్యటించానని చాలామంది ఉద్యోగులు ,నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని వారి సమస్యలను పరిష్కరించేందుకు శాసనమండలిలో పట్టభద్రుల గొంతుకనవుతానని అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డిఏ ల మంజూరుకి కృషి చేస్తానని అన్నారు... పోటీ పరీక్షలకు సిద్ధపడే యువత కోసం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక యాప్ ను రూపొందిస్తున్నట్టు వెల్లడించారు.. ఈ యాప్ ద్వారా నిరుద్యోగులకు 6 నెలలు ఉచిత శిక్షణ ఇస్తామని వెల్లడించారు.. తనను పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఉమ్మడి నాలుగు జిల్లాలలో యువతకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.. తాను ఎమ్మెల్సీగా ఏ పార్టీ నుండి పోటీ చేస్తారు అని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ..ప్రస్తుతం తాను సభ్యత్వ నమోదు పై దృష్టి పెట్టినట్టు పేర్కొన్నారు.. ఓ ప్రధాన పార్టీ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నట్టు వెల్లడించారు.. పార్టీ టికెట్ రానట్లయితే స్వాతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు కూడా సిద్ధమైనట్టు వెల్లడించారు.

గుండెపోటుతో ఐదేళ్ల చిన్నారి మృతి

జమ్మికుంట,అక్టోబర్16(ప్రజాజ్యోతి): ఐదేళ్ల చిన్నారి గుండెపోటుతో మరణించిన ఘటన జమ్మికుంట పట్టణంలో చోటు చేసుకుంది..పాపా తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమాట్ల మండలంలోని పంగిడిపల్లి గ్రామానికి చెందిన

మేడిపల్లి జామున రాజు గత 3నెలల క్రితం బ్రతుకు దేరువు నిమిత్తం జమ్మికుంట పట్టణంలో అద్దెకు ఉంటూ ఓ ప్రవేట్ ఫైనాన్స్ సంస్థ లో పనిచేస్తూ కుటుంబపోషన చేస్తున్నట్లు తెలిపారు..రాజు జామున దంపతులకు కొడుకు రిశ్విత్ 7సంవత్సరాలు, కూతురు ఉక్కులు 5సంవత్సరాల ఇద్దరు పిల్లలు కాగా దసరా సెలవుల అనంతరం పాఠశాలలు పున:ప్రారంభం కాగా ఉదయం ఇద్దరిని పాఠశాలకు తీసుకెళ్తున్న క్రమంలో చిన్నారి ఉక్కులు కళ్లు తిరుగుతున్నాయని చెప్పిందని వెంటనే చిన్నారిని స్థానిక పిల్లల ఆసుపత్రికి తీసుకెళ్లగా హన్మకొండకు రిఫర్ చేశారని అన్నారు. హన్మకొండ లోని ప్రవేట్ హాస్పిటల్ లో వైద్యులు వైద్య పరీక్షలు చేస్తుండగానే ఉక్కులు మృతి చెందిందని కన్నీరుమున్నీరుగా విలపించారు.. ఆమెకు పుట్టినప్పటి నుండే గుండె సంబంధిత సమస్యలు ఉండొచ్చని వైద్యులు అన్నారని, కానీ చిన్నారి ఉక్కులు చిన్ననాటి నుండి అన్ని విషయాలలో చురుకుగా ఉంటూ ఆడుకునేదని ఎప్పుడు గుండె సంబంధిత సమస్యలు ఉన్నట్టుగా కనిపించలేదని తల్లిదండ్రులు గుండెలు పగిలేలా రోధిస్తున్నారు..దీనితో వారి స్వగ్రామం పంగిడిపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి..

మృతి చెందిన రవి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

వీణవంక అక్టోబర్16: (ప్రజాజ్యోతి)
వీణవంక మండల పరిధిలోని ఎల్బాక గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మద్దెల రవి

చనిపోయిన విషయం తెలియగానే హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎలబాక గ్రామానికి వెళ్లి వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే మన కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట ఫ్యాక్స్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కొత్తిరెడ్డి కాంతారెడ్డి,కోట శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు ఉన్నారు.

అమ్మ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

వీణవంక అక్టోబర్16: (ప్రజాజ్యోతి)
వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మీస వెంకటేష్ గత పది రోజుల క్రితం మరణించినాడు.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు

బుధవారం రోజున తన దశదినకర్మ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేసినారు. అదేవిధంగా మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి 5000/–ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక,అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ భవిష్యత్తులో నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహకారం అందిస్తామని,మృతుడి పిల్లలకు విద్య పరంగా ఏదైనా అవసరం వచ్చినప్పుడు ఆర్థిక సహాయం అందిస్తామని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ముద్దసాని బిక్షపతి, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్,మాజీ మూడవ వార్డు మెంబర్ స్వరూప చంద్రయ్య,వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా, సభ్యులు దూలం సురేష్ ,గంధం సుమన్, రాయణవేణిసంపత్, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు లేని చిన్నారికి ఆర్థిక సాయం అందించిన రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ

సుల్తానాబాద్ అక్టోబర్ 16(ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసల గ్రామానికి చెందిన స్వర్గీయ. మమత గత కొద్ది సంవత్సరాల క్రితం మరణించడం జరిగింది అలాగే తండ్రి వెంగళ తిరుపతి గత 20 రోజుల

క్రితం మరణించడంతో వారి ఏకైక కూతురు అయిన వెంగళ హర్షిత చిన్నారి అనాథగా మిగిలినది తనకు మిర్యాలగూడలోని జేఎన్టీయూసీలో ఇంజనీరింగ్ కు సీటు రావడంతో కడు నిరుపేద కుటుంబంలో ఉన్న తను ఉన్నత చదువుల కోసం చదువుకోవాలని ఆశతో తను యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ ని ఆశ్రయించగా తాను తక్షణమే స్పందించి సుల్తానాబాద్ పట్టణం గాంధీనగర్ కు చెందిన సామాజిక కార్యకర్తలు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులకు విషయం తెలపగా ఈ సంవత్సరానికి 10,000 రూపాయలు.అలాగే మరి మూడు సంవత్సరాలకు సంవత్సరానికి 5000 రూపాయల చొప్పున అందిస్తామని ప్రస్తుతం పదివేల రూపాయలు ఈ సంవత్సరానికి అందించడం జరిగింది అలాగే ఈ చిన్నారి చదువుల తల్లి సరస్వతికి హర్షితకు చదువుకోవడం కోసం తను ఉండడం వసతి కోసం తన ఖర్చుల నిమిత్తమై మనసున్న మహారాజులు పెద్ద మనసుతోటి వీలైనంత వరకు ఆర్థిక సహాయం అందించాలని కోరినారు హర్షిత గూగుల్ పే ఫోన్ పే నెంబర్.8309778260. కు వీలైనంతవరకు సహాయం అందించి చిన్నారికి మనందరం ఉన్నాము అని భరోసా కలిగిస్తూ ఉండాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పూసల గ్రామానికి చెందిన.. వడ్నాల రమేష్.. వెంగళ స్రవంతి రమేష్ తదితరులు పాల్గొన్నారు..

ఇందిరమ్మ కమిటీలను పారదర్శకంగా నిర్వహించాలి

భాజపా జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్

హుజురాబాద్, అక్టోబర్ 16, ప్రజాజ్యోతి
హుజరాబాద్ మండలంలోని పెద్ద పాపయ్య పల్లె గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ మాట్లాడుతూ,హుజరాబాద్ నియోజకవర్గంలో ఇందిరమ్మ కమిటీలపై గందరగోళం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసే ఇందిరమ్మ కమిటీలపై ఈ నెల 11న ఆర్ అండ్ బి చీఫ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్ గ్రామాలు, మున్సిపల్ వార్డులలో ఇందిరమ్మ కమిటీలు వేయాలని జీవోఎంఎస్ నెంబర్ 33 జీవో జారీ చేశారన్నారు. ఇందులో గ్రామ పంచాయతీ లెవల్లో సర్పంచ్ లేదా స్పెషల్ ఆఫీసర్ చైర్మన్గా, పంచాయతీ కార్యదర్శి కన్వీనర్ గా, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్లకు సంబంధించిన ఇద్దరు మహిళలను సభ్యులుగా, గ్రామంలో అభివృద్ధి పై అవగాహన ఉన్న ముగ్గురు అందులో ఒకరు ఓపెన్ కేటగిరి నుండి మరొకరు బీసీ నుండి ఒకరిని ఎస్సీ నుండి తీసుకొని కమిటీ వేయాలన్నారు. మున్సిపాలిటీలో వార్డ్ కౌన్సిలర్ చైర్మన్గా, వార్డ్ ఆఫీసర్ కన్వీనర్ గా, ఇద్దరు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు, వార్డ్ అభివృద్ధి కోరుకునే ముగ్గురు ఒకరు జనరల్ కేటగిరి నుండి ఒకరు బీసీ నుండి ఒకరిని ఎస్సీ నుండి ఎన్నుకోవాలన్నారు.
గ్రామ పంచాయతీలు అయితే గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామస్తులందరి సమక్షంలో ఏలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా ఎన్నుకోవాలి. మున్సిపాలిటీలో అయితే మున్సిపల్ వార్డు సమావేశం ఏర్పాటు చేసి పైన తెలిపిన కమిటీని ఎన్నుకోవాలి. కానీ.. హుజురాబాద్ నియోజకవర్గంలో అందుకు భిన్నంగా రాజకీయాలు నడుస్తున్నాయన్నారు. హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హుజరాబాద్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నుండి బిఆర్ఎస్ కార్యకర్తలతో గ్రామానికి ఐదుగురు చొప్పున లిస్టు తీసుకుని కలెక్టర్ కి అందజేశారన్నారు. అలాగే కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి గ్రామానికి ఐదుగురు చొప్పున కాంగ్రెస్ కార్యకర్తలను సెలెక్ట్ చేసి కలెక్టర్ కి పంపారు. అంటే కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు మాత్రమే కమిటీలలో ఉండాలని పేద ప్రజలకు ఇచ్చే ఇండ్లలో ఇందిరమ్మ కమిటీలో పారదర్శకంగా నిర్వహించాల్సి ఉండగా.. హుజురాబాద్ నియోజకవర్గంలో ఎవరికి వారే యమునా తీరు అన్నట్టుగా కమిటీలు వేసి కలెక్టర్కు పంపించడం భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కలెక్టర్ ఇప్పటికైనా స్పందించి వెంటనే గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలను పారదర్శకంగా ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.పారదర్శకంగా ఇందిరమ్మ కమిటీలు వేస్తే గ్రామాలలో

పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అంది నిజమైన పేదలు లబ్ధి పొందే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కానీ బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలతో కమిటీలు వేస్తే గ్రామాలలో చిల్లర రాజకీయాలు మొదలవుతాయన్నారు. కలెక్టర్ వెంటనే స్పందించి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పారదర్శకంగా వార్డు సర్వసభ్య సమావేశం, గ్రామ పంచాయతీలలో గ్రామసభ ఏర్పాటు చేసి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలనన్నారు. లేనియెడల భాజపా ఆధ్వర్యంలో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాముల కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు రావుల భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నర్ర శ్రీనివాసరెడ్డి, మహిళా నాయకురాలు లక్ష్మి, నారాయణ రెడ్డి, కొండల్ రెడ్డి, ముప్పు మహేష్, నరేడ్ల చైతన్య రెడ్డి, కొంకటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన భూమిని కాపాడండి

సుల్తానాబాద్ అక్టోబర్ 16(ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ మండలంలోని రాముని పల్లి గ్రామంలో సబ్ స్టేషన్ పక్కన ఉన్నటువంటి 288 సర్వే నెంబర్లు గల దాదాపు 20 గుంటల

పరంపోగు భూమిని ఓ బడా బాబు కబ్జా చేశారంటూ సుల్తానాబాద్ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన ధర్మ సమాజ పార్టీ జిల్లా కార్యదర్శి ఆవునూరి సతీష్ ఈ సందర్భంగా ఆవునూరి సతీష్ మాట్లాడుతూ పేద ప్రజలకు అందాల్సిన భూమిని ఓ బడ బాబు కబ్జా చేసి చుట్టూరుగా బౌండరీ ని ఏర్పాటు చేశారని కబ్జా చేసిన వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు లేనియెడల ఆందోళన చేపడతామని తెలిపారు

విద్యను వ్యాపారంగా చేసుకునే ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థికి సరికారు

పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించే ముందు నిరుద్యోగుల, ఉపాధ్యాయుల బాధలను గుర్తు చేసుకోండి

సామాజిక కార్యకర్త - గట్టు సాయిరాం

జమ్మికుంట, అక్టోబర్ 16, ప్రజాజ్యోతి
కరీంనగర్ , ఆది లాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో జోరుగా హామీలు ఇస్తూ ప్రచారం కొనసాగిస్తున్న అభ్యర్థులు. ఈ హామీలన్నీ ఎన్నికలు ముగిసే వరకే.. ఎన్నికలు ముగిసినంక కూడా ఉంటాయా... ఏక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు చందంగా ప్రవర్తిస్తారు గెలుపొందిన అభ్యర్థులు కొంత మంది. అభ్యర్థులు నిరుద్యోగులకు ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని, ఇంకొంత మంది అభ్యర్థులు ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తామని.

ఇలాంటి అబద్దాల మాటలతో ఉపాధ్యాయులను, నిరుద్యోగులను మోసం చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఒక ప్రకటన ద్వారా సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం మాట్లాడుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి గతంలో నిరుద్యోగులు, ప్రైవేటు ఉపాధ్యాయులకు సమస్యలు వచ్చినప్పుడు నువ్వు ఎక్కడున్నావని మండి పడ్డారు. నేను అడుగుతున్నా ను నీది ఒక ప్రైవేట్ సంస్థ నీ సంస్థలో అనేక మంది ఉపాధ్యాయులు బాధపడుతున్నారు. లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేసే నువ్వు నిరుద్యోగులకు, ఉపాధ్యాయులకు న్యాయం చేస్తావా అని ఎద్దేవ చేశారు. నీ విద్యాసంస్థలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు ఒక్క రూపాయి ఫీజు తక్కువ చేయండని వస్తే నువ్వు అందుబాటులో ఉండని పరిస్థితి. అలాంటిది నువ్వు ఈ నిరుద్యోగుల కోసం ఈ ఉపాధ్యాయుల కోసం అండగా ఉంటానంటే ఎలా నమ్మాలని ప్రశ్నించారు. ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి ఇప్పటికైనా ఈ మాయ మాటలు, కల్లిబోల్లి మాటలు మాని నమ్మకం కలిగించే మాటలతో ప్రచారం కొనసాగించాలన్నారు. నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ గా పోటీ చేయడానికి అర్హుడు కాదన్నారు. నిరుద్యోగులారా గతంలో మీరు ఓటు వేసి గెలిపించిన అభ్యర్థి మీకు ఇంత వరకు న్యాయం చేశారా అని గుర్తు చేసుకుని సరైన వ్యక్తికి ఓటు వేసి. మీ సమస్యలకు అడ్డుకట్టలాగా నిలబడే నమ్మకమైన వ్యక్తికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ప్రైవేట్ డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో విద్యార్థుల నిరసన ర్యాలీ

మద్దతు తెలిపిన ప్రవేట్ జూనియర్ కళాశాలలు

ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక అవస్థలు

ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా స్పందన కరువు

జమ్మికుంట, అక్టోబర్16(ప్రజా జ్యోతి): తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్ రాక ఫీజులు తాము చెల్లించలేక గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నామని 3 సంవత్సరాల నుండి చెల్లించని ఫీజు

రీయింబర్స్‌మెంట్ వెంటనే ప్రభుత్వం విడుదల చేసి గ్రామీణ ప్రాంత విద్యార్థులను అండగా ఉండాలని కోరారు...తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక బంద్ 3వ రోజు కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల యాజమాన్యం విద్యార్థులు చేస్తున్న నిరసన ర్యాలీకి మద్దతుగా స్థానిక స్రవంతి జూనియర్ కళాశాల విద్యార్థులు, కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు,విస్ డమ్ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీగా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా చుట్టూ మానవహారంగా నిలిచి పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు...ఈ సందర్భంగా చాణక్య డిగ్రీ కళాశాల డైరెక్టర్, విస్ డమ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజేందర్ రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ద్వారా ఎంతోమంది గ్రామీణ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు చేస్తున్నారని, కానీ గత 3సంవత్సరాలు గా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్లు సకాలంలో చెల్లించక జమ్మికుంట పట్టణంలో 5ప్రవేట్ డిగ్రీ కళాశాలలకు 2 డిగ్రీ కళాశాలలు మాత్రమే నిర్వహిస్తున్నారని, 10 ప్రైవేటు జూనియర్ కళాశాలలో కేవలం 3 జూనియర్ కళాశాలలు మాత్రమే కొనసాగుతున్నాయని భవిష్యత్తులో కూడా ఇలాగే ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ గనుక సకాలంలో చెల్లించినట్లయితే జమ్మికుంట పట్టణంలో ఏ ప్రైవేట్ కళాశాలలు కొనసాగయని ఆవేదన వ్యక్తం చేశారు..తెలంగాణ లో చాలా వరకు డిగ్రీ పిజి కళాశాలలు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్మెంట్ పైన మాత్రమే కళాశాలల నిర్వహణ, విద్యాబోధన జరుగుతుందని కానీ గత మూడు సంవత్సరాలుగా కళాశాలలకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం చెల్లించకపోవడం వలన ప్రైవేటు కళాశాల భవనాల అద్దె కట్టలేక,అధ్యాపకులకు జీతాలు చెల్లించలేక,ఇతర ఖర్చులు చెల్లించడానికి డబ్బులు లేక కళాశాలలు మూతపడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు...తెలంగాణ ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి విద్యార్థుల కు కావలసిన ఉచిత విద్య పై దృష్టి సారించి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్రవంతి జూనియర్ కళాశాల డైరెక్టర్ కొండ విజయ్, కాకతీయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జెర్రిపోతుల రవిబాబు,చాణక్య డిగ్రీ కళాశాల డైరెక్టర్ శివ,అధ్యాపకులు సునీత రెడ్డి,మంజూష,శ్రావణి,దేవేందర్,సమ్మయ్య, సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్ ప్రారంభించిన పురుమల్ల శ్రీనివాస్

కరీంనగర్ రూరల్, అక్టోబర్16, ప్రజాజ్యోతి.
కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్ లో ఎస్డిఎఫ్ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, హైమాస్ట్ లైట్లను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జీ పురుమల్ల శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన జిమ్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు,తెల్లవారుజామున లేచి యోగ,వ్యయామాలు,జిమ్ తప్పకుండా చేస్తే అనారోగ్యాల బారిన పడకుండా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా విక్రయిస్తున్న ఇరువురి అరెస్ట్

సుల్తానాబాద్, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి): గుడుంబా విక్రయిస్తున్న ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తహసిల్దార్ ముందు బైండోవర్ పరిచి రిమాండ్ కు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్, ఎస్సై కె ఎస్ ఎస్ ఎన్ రాజు, లు తెలిపారు. మండల కేంద్రంలోని మార్కండేయ కాలనీకి చెందిన బండారి స్వాతి, వడ్డెర కాలనీ శాంతినగర్ కు చెందిన కోట స్వరూప, గతంలో గుడుంబా విక్రయించగా అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు తహసిల్దార్ ముందు హాజరు పరచడంతో మరోసారి గుడుంబా విక్రయించమని ఒప్పుకొని వచ్చి మళ్లీ గుడుంబా విక్ర యించడంతో బుధవారం ఇరువురిని అదుపులోకి తీసుకొని తహసిల్దార్ ముందు హాజరుపరచగా విక్రయ దారులు ఇరువురిని మందలించి గతంలో చేసిన తప్పిదం మళ్లీ చేయడంతో వారిని రిమాండ్ తరలించాలని ఆదేశించడంతో ఎస్సై రాజు, కరీంనగర్ జైలుకు తరలించినట్లు తెలిపారు.

ఎమ్మెల్యే జారే మాట ఇచ్చారు... సీసీ రోడ్డు నిర్మాణం మొదలెట్టారు

చంద్రుగొండ, అక్టోబర్ 16, ప్రజా జ్యోతి: అశ్వరావుపేట శాసనసభ్యులు జారి ఆదినారాయణ చంద్రుగొండ ఎంపీడీవో

కార్యాలయంలో జరిగిన గత అధికారుల సమీక్ష సమావేశంలో విద్యుత్ శాఖ ఏఈ నరసింహారావు సబ్ స్టేషన్ వరకు సిసి రోడ్ నిర్మాణం చేపట్టాలని కోరారు. అప్పటి మాట ప్రకారం విద్యుత్ సబ్స్టేషన్కు 180 మీటర్ల పొడవు సిసి రోడ్ నిర్మాణాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే జారే మాట ఇస్తే ఆ సమస్య తీరినట్లే అని అనుకోవటం పరిపాటిగా మారింది. సుమారు 7.5 లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి విద్యుత్ సబ్స్టేషన్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టడంతో విద్యుత్ శాఖ అధికారులు ,సిబ్బంది ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగం నుంచి తొలగించడంతో గుండెపోటుతో వ్యక్తి మృతి

–హరిత టూరిజం హోటల్ వద్ద మృతదేహంతో ధర్నా

భద్రాచలం, అక్టోబర్ 16 ప్రజాజ్యోతి : భద్రాచలం హరిత టూరిజం హోటల్ వద్ద మృతదేహంలో కుటుంబసభ్యులు, బంధువులు బుధవారం ధర్నా నిర్వహించారు. హరిత హోటల్లో గత పదేళ్లుగా రోజువారీ వర్కర్ పనిచేస్తున్న ఇసంపల్లి నర్సింహారావును హోటల్ మేనేజర్ ఎలాంటి కారణం లేకుండానే విధుల నుంచి తొలగించడంతో మనస్థాపానికి గురైన నర్సింహారావు గుండెపోటుతో బుధవారం మృతిచెందాడు. దీంతో నర్సింహారావు

కుటుంబసభ్యులు, బంధువులు నర్సింహారావు మృతదేహాన్ని హరిత హోటల్ వద్దకు తీసుకువచ్చి మృతికి హోటల్ మేనేజర్ కారణమంటూ ధర్నాకు దిగారు. నర్సింహారావు కుటుబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ,అదేవిధంగా పిల్లల చదువులకు ఆర్థికంగా సహాయం చేయాలనీ చేయాలని సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు, బంధువులతో పాటు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయానికి స్థలం కేటాయించండి

–ఎమ్మెల్యేకు పెన్షనర్స్ అసోసియేషన్ వినతి

భద్రాచలం, అక్టోబర్ 16 ప్రజాజ్యోతి : ఆల్ పెన్షనర్స్ కార్యాలయానికి స్థలాన్ని కేటాయించాలని భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును ఆ సంఘం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి స్థలం కేటాయింపు జరిగేలా చూస్తామని,

అంతేకాకుండా భవన నిర్మాణానికి కూడా సహకరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కేఎస్ఎల్వీ ప్రసాద్, డి.కృష్ణమూర్తి, సుబ్బయ్యచౌదరి, రాజబాబు, శివప్రసాద్, ఐలయ్య, రాజులతో పాటు కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, కొండిశెట్టి కృష్ణమూర్తి, వెంకటరెడ్డి, నవాబ్, రత్నం రమాకాంత్, తిరుపతిరావు, రమేష్ గౌడ్, బొంబోతుల రాజీవ్లు పాల్గొన్నారు.

కన్నకొడుకు వదిలేసిన వృద్ధతండ్రికి అండగా...

–క్షురకర్మలు చేయించి వృద్ధాశ్రమంలో చేర్పించి మానవత్వం చాటిన రంజిత్ నాయక్

భద్రాచలం, అక్టోబర్ 16 ప్రజాజ్యోతి : కడుపున పుట్టిన కొడుకే కాదు పొమ్మన్నట్లుగా... ప్రాంతం కాని ప్రాంతంలో వదిలివెళ్లి కర్కషత్వాన్ని ప్రదర్శిస్తే ఆ అభాగ్యునికి అండగా నిలిచారు భద్రాచలం చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్ .

కన్నకొడుకు వయస్సు పైబడిన వృద్ధతండ్రిని దుమ్ముగూడెం పరిసర ప్రాంతాల్లో వదిలివెళితే సామజిక మాధ్యమాల ద్వారా విషయం తెలుసుకున్న రంజిత్ నాయక్ ఆ అభాగ్యుడి ఆచూకీ తెలుసుకుని సపర్యలు చేశారు. దుమ్ముగూడెం గ్రామానికి చెందిన కొందరు యువకులు కూడా కదిలిరావడంతో రంజిత్ నాయక్ ఆ వృద్ధునికి క్షురకర్మలు చేయించి స్వయంగా స్నానం చేయించి నూతన వస్త్రాలు, పాదరక్షలు తొడిగించి అన్నపానీయాల అందించిన అనంతరం ఆటోలో భద్రాచలం తీసుకువచ్చి సరోజని వృద్ధాశ్రమం నిర్వాహకులతో మాట్లాడివృద్ధాశ్రమం చేర్పించి మానవత్వం చాటుకున్నారు. రంజిత్ నాయక్ గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి పట్టణ ప్రముఖులు, ప్రజల మన్ననలు, ప్రశంసలు అందుకున్నారు.

డయాలసిస్ యూనిట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

- రూ.79 లక్షలతో ఆసుపత్రి ఆధునీకరణ పనులు త్వరలో ప్రారంభిస్తాం
- పాల్వంచలో డయాలసిస్ యూనిట్ రావడంతో రోగుల బాధలు తీరుతాయి
- విద్య, వైద్యంకు నా మొదటి ప్రాధాన్యత
- వైద్యులు, సిబ్బంది రోగులతో బాధ్యతయుతంగా వ్యవహరించాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

పాల్వంచ, అక్టోబర్ 16, ప్రజాజ్యోతి : ప్రభుత్వ ఆసుపత్రి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్)లో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ యూనిట్ ను కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 10 బెడ్లతో కొత్తగూడెంలో ఉన్న రోగుల సంఖ్యకు అనుగుణంగా మిషన్లు అందుబాటులో లేకపోవడంతో అత్యవసర డయాలసిస్ రోగులు ఇల్లందు, భద్రాచలం తోపాటు ఇతర ప్రాంతాలకు వెళుతూ ఆర్థికంగా ఇబ్బందులు గురి అవుతుండటంతోపాటు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించి పెద్దమొత్తంలో నష్టపోతున్నారునీ నా దృష్టికి వచ్చిన వెంటనే వైద్యశాఖ మంత్రి, అధికారులతో మాట్లాడి ప్రతిపాదనలు పంపి 40 లక్షల రూపాయలతో ఇక్కడ యూనిట్ ప్రారంభించామని, యూనిట్ ప్రారంభంతో ఈ ప్రాంత రోగుల బాధలు తీరుతాయిని అన్నారు. రూ.79 లక్షలతో

ఆసుపత్రి ఆధునీకరణ పనులు కోసం ప్రతిపాదనను పంపగా పరిపాలన అనుమతులు వచ్చాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. విద్య, వైద్యంకు తన మొదటి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. వివిధ వ్యాధులతో ఆసుపత్రికి వచ్చే రోగులతో వైద్యులు వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సరైన వైద్యం అందించి వారి ప్రాణాలను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ డాకు నాయక్, ఎంపిడిఓ విజయ్ భాస్కర్ రెడ్డి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు, ఇన్చార్జి డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ స్మృత, సీనియర్ వైద్యులు డాక్టర్ సూర్యదేవర రామమోహనరావు, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి

పూర్ణచంద్రరవు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, డి సుధాకర్, వీ పద్మజ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, సీపీఐ నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావ శనగారపు శ్రీనివాసరావు, మన్యం వెంకన్న, జకరయ్య, నరహరి నాగేశ్వరరావు, వైఎస్ గిరి, రెహమాన్, కరీం, లాల్ పాషా, ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు పగిడిపల్లి మనోహర్, భట్టు మురళీ, దుర్గ మహేష్, రాము, శాంతవర్ధం, హాస్పటల్ సూపర్డెంట్, ఆర్ ఎం ఓ ఆరోగ్యశ్రీ అధికారులు, డయాలసిస్ అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంటాక్ట్ కార్మికులకు బోనస్లను ఆంక్షలు లేకుండా వర్తింపజేయాలి:జేఏసీ

టేకులపల్లి, అక్టోబర్ 16, ప్రజాజ్యోతి : సింగరేణి ప్రకటించిన లాభాల బోనస్ ఓబీలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి వర్తింపజేయాలని కోరుతూ బుధవారం టేకులపల్లి మండలం కోయగూడెం ఓసి ఎల్.ఎస్.ఎన్

కంపెనీ కార్మికులతో జనరల్ బాడీ కార్యక్రమం నిర్వహించారు.ఈ జనరల్ బాడి కార్యక్రమం ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ అధ్యక్షత వహించగా మండల జేఏసీ కన్వీనర్ లక్కినేని సురేందర్, నాయకులు భూక్యా దళ్ సింగ్, వీరబ్రహ్మచారి,హర్ష నాయకులు మాట్లాడుతూ సింగరేణి వందల సంవత్సరాల చరిత్రలో కష్టపడుతున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఎన్నో ఉద్యమాల తర్వాత లాభాల బోనస్ సాధించుకుంటే టేకులపల్లి మండలం కోయగూడెం ఎల్.ఎస్.ఎన్ కంపెనీ వారు సుమారు 350 మంది కార్మికులకు గాను 160 మందికి మాత్రమే బోనసులు ఇచ్చి మిగతావి ఇవ్వకపోవడంలో అంతర్వేమిటో తెలియజేయాలని వారు ప్రశ్నిస్తున్నారు. అంత దాపరికంగా లీస్ట్ అవుట్ చేయకుండా ఎందుకు సుమారు 160 మందికి లాభాల బోనస్ లుఇచ్చారు. రెండు సంవత్సరాలుగా చేస్తున్న రెగ్యులర్ మస్టర్లు ఉన్న కార్మికులకు కూడా లాభాల బోనస్సు పడలేదని వారు ఆరోపిస్తున్నారు. జేఏసీగా అన్ని పరిశీలించే దశల వారి ఆందోళనకు దిగామని దానిలో భాగంగానే లాభాల బోనస్సు రాష్ట్ర మొత్తం పడ్డ కోయగూడెం ఓసి లో పడలేదని అయినా ఇక్కడ ఆందోళన చేసి సాధించుకుంటే సుమారు160మంది మాత్రమే బోనసులుసరించి చేతులు దులుపుకుంటూ కంపెనీ మొండిగా వ్యవహరిస్తుందని వారు ఆరోపిస్తున్నారు. కావున ఇప్పటికైనా ఎల్.ఎస్.ఎన్ కంపెనీ దిగివచ్చి సింగరేణి అధికారులు చొరవ చూపి ఎలాంటి ఆంక్షలు లేకుండా రాత్రింబవళ్లు కష్టపడి ప్రాణాలు పణంగా పెట్టి ఓబిలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి లాభాల బోనస్ ఇవ్వాలని లేనిచో కంపెనీపై పోరాటం చేయడానికి జేఏసీ ఎంత వరకైనా పోతుందని వారన్నారు. ఈ ఆందోళనకు ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు, యాకూబ్ షావలి,రామ్ సింగ్ పాల్గొని సంఘీభావం తెలియచేశారు. భవిష్యత్తులో జరిగే ఆందోళనలో మేం కూడా పాల్గొంటామని కార్మికులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాయం. వెంకన్న,సుందర్, కార్మికులు,కార్మిక సంఘం నాయకులు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

టియుసిఐ లో ఐఎఫ్ టీ యు విలీనసభను జయప్రదం చేయండి

నాలుగు (4) లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా పోరాడాలి

సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి

టేకులపల్లి, అక్టోబర్ 16,ప్రజాజ్యోతి: అక్టోబర్20న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో, సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ అనుబంధ సంస్థ ఐఎఫ్ టియు విప్లవ కార్మిక సంఘం ఆలిండియా గ్రేడ్

యూనియన్ 14 రాష్ట్రాల్లో పని చేస్తున్న టియుసిఐ లో ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం టేకులపల్లి సింగరేణి హైటెక్ కాలనీలో సింగరేణి కాంట్రాక్ట్, కార్మికుల మాస్టర్ గది రూమ్ ఆవరణలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలోఐఎఫ్టియు టేకులపల్లి ఏరియా కార్యదర్శి సుందర్ జిల్లా నాయకులు పాయం వెంకన్న పాల్గొని మాట్లాడుతూ ఈనెల 20న హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు విలీన సభను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.టియుసిఐ దేశంలో14 రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న టియుసిఐ సంఘటిత,అసంఘటిత రంగాల్లో పనిచేస్తుందని అండగా పోరాడుతుందని అన్నారు. ఈ తరుణంలో, ఐఎఫ్టియు,టియుసిఐ లో విలీనం చేసి దేశంలో ఒక బలమైన విప్లవ కార్మిక సంఘంగా ఏర్పడి తద్వారా కార్మిక వర్గంపై నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంకుశ పాలన విధానాలకు వ్యతిరేకంగా కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలకు కుదింపుకు వ్యతిరేకంగా పోరాడాలని దేశంలో రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అందుకుంటున్న తరుణంలో అసంఘటిత రంగా కార్మికుల జీతాలు పెరగక నిరాశతో ఉన్నారని కార్మికులకు వారు ఆరోపించారు. సంక్షేమ పథకాలు అందించడంలో కేంద్ర ప్రభుత్వం చిన్న చూపుచూస్తూతుందని వారు ఆరోపించారు. దేశవ్యాప్తంగా టియుసిఐ,బలోపేతం చేసి గత 8 సంవత్సరములు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి ఉన్న సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు.నాలుగు లేబర్ కోడ్స్ మాత్రం కేంద్ర ప్రభుత్వం బిజెపి పాలిత రాష్ట్రాలు మాత్రం అమలుకు ముందుకు రావడం సిగ్గుచేటు వారు ఆరోపించారు.కార్మిక సమస్యలపై రాజీలేని ఉద్యమాలునిర్వహించి,కార్మికులను సంఘటితము చేసి,బలమైన కార్మిక పోరాటా లుచేసి కేంద్రప్రభుత్వంపై వత్తిడి పెంచికార్మిక వర్గ హక్కులను కాపాడుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈనెల 20న జరుగు సభను జయప్రదం చేయాలనివారు కోరారు.ఈ కార్యక్రమంలో, నాగమణి,శారద, జ్యోతి ఎర్రమ్మ,బాలు,సోమ్లా,రవి సూర్య తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రిలో ప్రత్యేక పూజలు .. వైభవంగా సాగిన సీతారాముల కళ్యాణం

భద్రాచలం అక్టోబర్ 16(ప్రజా జ్యోతి) : భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో శ్రీ స్వామివారికి బుధవారం అర్చకులు పలు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా తెల్లవారుజామున 4:30గంటలకు ఆలయ తలుపులు తెరిచి రామయ్యకు సుప్రభాత సేవ, ఆరాధన,సేవాకాలం, నిత్య బలిహరణం, నిత్య హోమాలు నిర్వహించారు. అనంతరం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపంలో వేంచేపు చేసి శ్రీ స్వామివారికి నిత్య కళ్యాణం సేవను అర్చక స్వాములు అత్యంత వైభవంగా నిర్వహించారు.

ఈ సమయంలో తొలుత స్వామి వారికి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. నిత్య కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, యోక్రబంధనం, కన్యాదానాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు అనంతరం శుభ ముహూర్తాన జీలకర్ర బెల్లం మాంగల్యధారణ తలంబ్రాలు వేద ఆశీర్వచనంతో కల్యాణ ప్రక్రియ ముగిసింది. ఈ సందర్భంగా కల్యాణంలో పాల్గొన్న ఉభయ దాతలకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

నేడు భక్త శబరికి స్మృత్యంజలి!

భద్రాచలం అక్టోబర్ 16,ప్రజాజ్యోతి : స్వామి వారి ఉచిత దర్శనం, నిత్యకల్యాణంలో పాల్గొనే అవకాశం ఇచ్చేవారు. అయితే ఈఓగా రమాదేవి బాధ్యతలు స్వీకరించాక ఈ కార్యక్రమా లు కొనసాగిస్తూనే గిరిజన గ్రామాలకు ప్రచార రథం పంపించి అక్కడి ప్రజల నడుమే రామయ్య కల్యాణ మహోత్సవం నిర్వహించడం మొద లుపెట్టారు. తద్వారా భద్రాద్రి రామయ్య అందరి వాడనే భావన కల్పించడమే కాక రామయ్య తమ ఇళ్ల ముంగిటకు వచ్చాడని గిరిజనులు భావిస్తు న్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది శబరి స్మృతి యాత్ర రోజున అశ్వారావుపేట మండలం వినాయ కపురంలో ఉత్సవాన్ని నిర్వహించనున్నారు. ఉదయం 8-30 నుంచి 10 గంటల వరకు గ్రామం లో రామయ్య ప్రచారరథంతో శోభాయాత్ర నిర్వహిం చాక ముత్యాలమ్మ ఆలయంలో కల్యాణ మహో త్సవం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అదేవిధంగా ఏపీలోని వరరామచంద్రాపురం వద్ద ఉన్న శబరి నది సమీపాన దేవస్థానం ఆధ్వర్యంలో అభిషేకం, వస్త్రాలు, పండ్ల సమర్పణ జరగనుంది.అయోధ్యరాముడి కోసం ఏళ్లుగా ఎదురుచూసి.. అరణ్యవాసంలో ఆయనకు ఎంగిలి పండ్లను ప్రసాదంగా అందజేసి రాముడి కరుణతో ముక్తి పొందిన గిరిజన భక్తురాలు

శబరి. ఆమె స్మృతి యాత్ర నేడు భద్రాచలం దేవస్థానం ఆధ్వర్యంలో జరగనుంది. భద్రాచల రామయ్య సన్నిధానాన జరిగే పూజల్లో భక్తులను భాగస్వాములను చేసేందుకు ఈ యాత్రను 2013 లో ప్రారంభిం చారు. ఏటా అశ్వయుజ మాసంలో పౌర్ణమి రోజున జరిగే వేడుక గిరిజనుల సంప్రదాయ నృత్యాలు, ఆటపాటల నడుమ ప్రత్యేకంగా కొనసాగుతుంది.ఇందులో భాగంగా నేడు ఉదయం 6-30 గంటల నుంచి గిరి ప్రదక్షిణ. 8-30 గంటల నుంచి చిత్రకూట మండపంలో నిత్యకల్యాణం, 11.30 గం టలకు వివిధ రకాల పండ్లు, పుష్పాలతో రామయ్యకు పుష్పాంజలి నిర్వహించేందుకు ఏర్పాటు చేసారు . వివిధ గ్రామాల నుంచి వచ్చిన గిరిజనులు వారి ప్రాంతాల్లో లభించే పండ్లు, పూలను రామయ్యకు సమర్పించడం ఇందు లో ప్రత్యేకత.

గిరిజనుల చెంతనే రామయ్య కల్యాణం

భద్రాచలం దివ్యక్షేత్రంలో దమ్మక్క, శబరికి ప్రత్యేక స్థానం ఉంది. భక్త రామదాసు, తూము నర్సింహ దాసు కీర్తనల్లోనూ వీరికి స్థానం దక్కింది. అంతటి ప్రాముఖ్యత ఉన్న వీరిని స్మరించుకుంటూ సాగు తున్న ఈ యాత్రల్లో గతంలో ఏటా గిరిజనులను భాగస్వాములను చేసేవారు. కూనవరం, వీఆర్ పురం, చర్ల, దమ్మపేట వంటి గిరిజన గ్రామాల వాసులను ఆర్టీసీ బస్సుల్లో ఒక రోజు ముందు గానే భద్రాచలానికి తీసుకొచ్చి ఉచిత వసతి, భోజనం కల్పించేవారు. రెండు రోజుల పాటు వీరికి స్వామి వారి ఉచిత దర్శనం, నిత్యకల్యాణంలోపాల్గొనే అవకాశం ఇచ్చేవారు. అయితే ఈఓగా రమాదేవి బాధ్యతలు స్వీకరించాక ఈ కార్యక్రమాలు కొనసాగిస్తూనే గిరిజన గ్రామాలకు ప్రచారరథం పంపించి అక్కడి ప్రజల నడుమే రామయ్యకల్యాణ మహోత్సవం నిర్వహించడం మొదలుపెట్టారు. తద్వారా భద్రాద్రి రామయ్య అందరివాడనే భావన కల్పించడమే కాక రామయ్య తమఇళ్ల ముంగిటకు వచ్చాడని గిరిజనులు భావిస్తున్నారు. ఇందులోభాగంగా ఈ రోజు శబరి స్మృతియాత్ర అశ్వారావుపేట మండలం వినాయకపురంలో ఉత్సవాన్ని నిర్వహించనున్నారు.ఉదయం 8-30 నుంచి 10 గంటల వరకు గ్రామంలో రామయ్య ప్రచారరథంతో శోభాయాత్ర నిర్వహించాక ముత్యాలమ్మ ఆలయంలో కల్యాణ మహోత్సవం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.అదేవిధంగా ఏపీలోని వరరామచంద్రాపురం వద్దఉన్న శబరి నది సమీపాన దేవస్థానం ఆధ్వర్యంలోఅభిషేకం, వస్త్రాలు, పండ్ల సమర్పణ చేయనున్నారు

ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్‌లతో తరగతి గదుల డిజిటైజర్

- జీరో కాస్ట్ ఈఎంఐ పథకాన్ని ప్రారంభించిన స్టాండర్డ్ క్యాపిటల్
- క్విక్‌టచ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ జిందాల్

ఖైరతాబాద్, అక్టోబర్16(ప్రజాజ్యోతి) :
ప్రముఖ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (ఎన్‌బిఎఫ్‌సి) స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ పాఠశాలలు, విద్యాసంస్థలు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐఎఫ్‌పి)లను

Standard Capital Markets Limited

పొందేందుకు జీరో-కాస్ట్ ఇఎంఐ పథకాన్ని ప్రకటించిందని క్విక్‌టచ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ జిందాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉపాధ్యాయులకు సుసంపన్నమైన, సాంకేతికతతో నడిచే అభ్యాస అనుభవాన్ని అందించడం ద్వారా బోధన నిర్వహించే విధానాన్ని విప్లవాత్మకంగా మార్చేందుకు ఏర్పాటు చేయబడిందని తెలిపారు.విద్య భవిష్యత్తు డిజిటల్ పరివర్తనలో ఉందని మేము నమ్ముతున్నామని, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ఆ దృష్టిలో కీలకమైన భాగమన్నారు. తమ జీరో కాస్ట్ ఈఎంఐ చొరవ ఆర్థిక భారం లేకుండా ఈ అత్యాధునిక సాంకేతికతను స్వీకరించడానికి పాఠశాలలను అనుమతిస్తుందని, ఇది విద్య సమాజం రెండింటికీ విజయవంతమైన పరిస్థితి అని క్విక్ టచ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ జిందాల్ అన్నారు. ఆర్థిక దృక్కోణం నుండి, స్టాండర్డ్ క్యాపిటల్ దాని నిర్వహణలో ఉన్న ఆస్తులపై ఏటా సుమారు 15-16శాతం సంపాదించడానికి ఏర్పాటు చేయబడిందన్నారు. అయితే విద్యా వ్యవస్థపై అదనపు భారం ఉండదని, ఈ సంస్థ ఈ కొత్త ఆర్థిక వెంచర్‌కు రూ.100 కోట్లను కట్టబెట్టిందని, వాటాదారుల కోసం విలువను సృష్టించడం ఆర్థికంగా మాత్రమే కాకుండా సామాజిక ప్రభావం పరంగా కూడా దాని అంకితభావాన్ని నొక్కి చెబుతుందని పేర్కొన్నారు.

టెక్నాలజీ రంగంలో పెట్టుబడుల
ఆకర్షణె లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

ఆసియాలోనే బిగ్గెస్ట్ టెక్ ఇవెంట్ ఇండియా మొబైల్ కాంగ్రెస్ -2024 సదస్సును మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సదస్సుకు 10 మంది ప్రతినిధుల బృందంతో తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. అలాగే ఈ సదస్సుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ క్యాపిటల్ పార్ట్‌నర్‌గా తెలంగాణ రాష్ట్రం వ్యవహరిస్తుంది. ఈ సదస్సుకు హాజరైన ఐటీ మంత్రి డి.శ్రీధర్ బాబు బుధవారం మాట్లాడుతూ... టెక్నాలజీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. ఆ క్రమంలో అనేక టెలికాం సంస్థల ప్రతినిధులతో తాము సమావేశమై చర్చించామన్నారు. కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా.. ప్రత్యేకంగా టెలికామ్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీని రాష్ట్రాలు నిర్ణయం చేయవచ్చంటూ తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ

టెలికాం మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీ తెలియ జేయడం జరిగిందని చెప్పారు.మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా తీసుకొని.. విధానపర నిర్ణయం తీసుకొని పాలసీని ఇనిషియేట్ చేస్తామన్నారు. దీనివల్ల అనేక టెలికాం మ్యానుఫ్యాక్చరర్స్ తెలంగాణకు వచ్చే అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అతి త్వరలో దీనిని తీసుకొచ్చే కార్యక్రమం తీసుకుంటామన్నారు. ఐటీ శాఖల మంత్రి జ్యోతిరాధిత్య సిందియా, పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఐటీ మినిస్టర్ల కాన్ఫరెన్స్‌లో తాము పాల్గొన్నట్లు తెలిపారు. ప్రభుత్వం తరఫున టీ÷బైర్, ఆప్టికల్÷బైర్ నెట్‌వర్క్‌కు సంబంధించి గ్రామంలోని ప్రతి ఇంటికి నెట్‌వర్క్ సదుపాయం కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని ఈ సందర్భంగా వారికి వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. 2014 అనంతరం భారత నెట్ అని ఫేస్ టు ఫేస్ వన్ అని కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని వివరించారు. రూ. 3 వేల కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయింపు చేసుకొని అండర్ గ్రౌండ్‌లో÷బైర్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ండర్ గ్రౌండ్ నెట్‌వర్క్ ఏర్పాటు చేయడం తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకత అని ఐటీ మంత్రి డి.శ్రీధర్ బాబు వివరించారు. ఈ నెట్‌వర్క్ పూర్తి స్థాయిలో పూర్తి కావాలంటే నిధులు అవసరమన్నారు. ఆ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ఇబ్బందులను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్ళామని చెప్పారు. దాదాపు రూ. 1600 కోట్లకు పైగా నిధులు అవసరమని.. వాటిని తెలంగాణాకు కేటాయించాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు. తంలో కేంద్ర ప్రభుత్వ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని తీసుకు వెళ్లారని గుర్తు చేశారు. అటవీ ప్రాంతాలకు సంబంధించి÷బైర్ నెట్‌వర్క్ కోసం అటవీ శాఖా అనుమతులు రావాల్సి ఉందన్నారు. ఈ అనుమతుల అంశాన్ని కేంద్రం పరిష్కారం చేయాలని తాము కేంద్రాన్ని కోరామన్నారు. దీనిపై కేంద్రం సైతం సానుకూలంగా స్పందించిందని చెప్పారు. మూడు రోజుల పాటు జరుగుతున్న ఈ సదస్సుకు 190 దేశాల ప్రతినిధులు, 3 వేల మంది పారిశ్రామికవేత్తలు, 400 మందికి పైగా ఎగ్జిబిటర్లు హాజరయ్యారు. అలాగే తమ ఉత్పత్తులను ప్రదర్శించేందుకు దాదాపు 900 స్టార్టప్ కంపెనీలు 120 దేశాల నుంచి తరలి వచ్చాయి. ఈ సదస్సులో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామిగా వ్యవహరిస్తుంది.

ఉత్తర నైజీరియాలో ఘోర విషాదం

పెట్రోల్ ట్యాంకర్ పేలి 100 మంది మృతి

జిగావా,అక్టోబర్16(ప్రజాజ్యోతి): ఉత్తర నైజీరియాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఇంధన ట్యాంకర్ పేలి 100 మంది మృతిచెందగా.. 50 మందికి పైగా గాయపడినట్లు బుధవారం పోలీసులు తెలిపారు. ఉత్తర జిగావా రాష్ట్రంలో రహదారిపై పెట్రోల్ ట్యాంకర్ బోల్తా పడింది. అయితే సమీపంలో ఉన్న స్థానికులకు ఈ సమాచారం తెలిసింది. రోడ్డుపై పడిన ఇంధనాన్ని సేకరించే పనిలో ఉండగా హఠాత్తుగా మంటలు అంటుకుని ట్యాంకర్ పేలిపోయింది. దీంతో భారీగా మంటలు చెలరేగి పెద్ద ఎత్తున ప్రజలు ప్రాణాలు కోల్పోయారని పోలీసులు వెల్లడించారు. మంగళవారం అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ట్యాంకర్ ప్రమాదానికి గురైంది. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో హైవేపై బోల్తా పడింది. ప్రజలు పెట్రోల్ తీసుకుంటుండగా ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి ట్యాంకర్ ఒక్కసారిగా పేలిపోయింది. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. ట్యాంకర్‌కు దూరంగా ఉండమని ప్రజలను హెచ్చరించినప్పటికీ ఎవరూ వినిపించుకోలేదని, ఒక్కసారిగా మంటలు ఎగబడటంతో భారీగా ప్రాణనష్టం జరిగిందని అధికారులు చెప్పారు.

రూ.250మిలియన్లతో ఈసిజిఎస్, ఎరయా లైఫ్‌స్పేస్ ఒప్పందం

బంజారాహిల్స్, అక్టోబర్16(ప్రజాజ్యోతి) :
ఎరయా లైఫ్‌స్పేస్ లిమిటెడ్ దాని భారతీయ అనుబంధ సంస్థ ఎబిక్స్ క్యాష్ గ్లోబల్ సర్వీసెస్ (ఈసిజిఎస్) రూ.250 మిలియన్ల వార్షిక కాంట్రాక్ట్ విలువతో బహుళసంవత్సరాల ఒప్పందాలను విజయవంతంగా పొందినట్లు ప్రకటించిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కాంట్రాక్టులు హెల్త్‌కేర్, ఇ కామర్స్, అగ్రికల్చర్, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్సూరెన్స్ (బిఎఫ్ఎస్ఐ) టెలికాం వంటి వివిధ రంగాలలో వ్యాపార కార్యకలాపాలు, ప్రక్రియ నిర్వహణ కస్టమర్ కేర్ సేవలను కలిగి ఉంటాయని,ఎబిక్స్ క్యాష్ గ్లోబల్ సర్వీసెస్ ద్వారా ఇటీవల సురక్షితమైన ఒప్పందాలు చేసుకుందని పేర్కొన్నారు. ఈసిజిఎస్ టాటా టెలి బిజినెస్ సర్వీసెస్‌ని సులభతరం చేస్తుందని, సేల్స్ అండ్ కస్టమర్ సర్వీస్ కార్యకలాపాలను మెరుగుపరుస్తుందని తెలిపారు.రోజ్గార్ డాట్ కామ్ కోసం వినియోగదారు అనుభవాన్ని లావాదేవీ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, కాస్మెటిక్ ఉత్పత్తులలో అమ్మకాలు కస్టమర్ సేవ కోసం ఎఐ సాంకేతికతను ఉపయోగించుకోవడం,డిటిసి ఈ-కామర్స్ స్పేస్ ఐఎన్సి నట్ లైఫ్‌స్టైల్‌లో అగ్రగామిగా వేదిక్స్ స్కిన్

ERAAYA Lifespaces Limited

క్రాఫ్ట్ బ్రాండ్‌లతో కస్టమైజ్ చేయబడిన ఆఫర్‌లతో జట్టుకట్టడం, ఆయుర్వేదిక్ హెయిర్ కేర్ స్కిన్‌కేర్ సొల్యూషన్స్, డేటా ఆధారిత సంరక్షణ ద్వారా పరిశ్రమను మార్చడం ఒప్పందంలో భాగమని పేర్కొన్నారు. ఎబిక్స్ గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ గార్గ్ మాట్లాడుతూ.. భూపేష్ తాంబే నాయకత్వంలో ఎబిక్స్ క్యాష్ గ్లోబల్ సర్వీసెస్ విభాగం ఐటి, ఐటిఈఎస్ రంగాలలో రాణించగలదని నేను విశ్వసిస్తున్నాను అన్నారు. వారి బలమైన కస్టమర్ సెంట్రిక్ విధానం వారి విజయానికి కీలకం, ఖాతాదారుల నుండి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ద్వారా ప్రతిధ్వనించబడిందని, ఇది మరింత బలపరుస్తుందని, కంపెనీ వృద్ధికి నా ఆశావాదమని తెలిపారు.

కాశ్మీర్‌లో కొలువుదీరిన
కొత్త ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

ప్రత్యేక హోదా రద్దు చేసి, కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన తర్వాత ఏర్పాటైన తొలి ప్రభుత్వం ఇది. ఈ ప్రభుత్వానికి కాంగ్రెస్ వెలుపలి నుంచి మద్దతు ప్రకటించింది. ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేసిన కొద్ది సేపటికే పోలీసులకు తొలి ఆదేశాలిచ్చారు. వీఐపీల పర్యటన సమయంలో రోడ్లపై ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, లాఠీలు చూపించడం, దురుసుగా ప్రవర్తించడం చేయరాదని ఆదేశించారు. సీఎంగా తన రాకపోకల కోసం గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. జమ్మూకశ్మీర్ డీజీపీతో ఫోనులో మాట్లాడాను. వీఐపీల రాకపోకల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలకరాదని చెప్పాను. లాఠీలు ఝుళిపించడం, దురుసుగా ప్రవర్తించడం చేయవద్దని ఆదేశాలిచ్చాను. మన ప్రవర్తన పీపీల్స్-ఫ్రెండ్లీగా ఉండాలని నా మంత్రివర్గ సహచరులకు కూడా సూచించాను. ప్రజాసేవ కోసమే పదవుల్లో ఉన్నాం, వారికి అసౌకర్యం కలిగించడానికి కాదని చెప్పాను అని ఒమర్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రమాణం చేసిన మంత్రుల్లో ఒకే ఒక్క మహిళ ఉన్నారు. ఆమే సకీనా ఈటూ సకీనా.. దక్షిణ కశ్మీర్‌కు చెందిన కుల్గామ్ జిల్లాలోని డీహెజ్ పోరా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆమె పీపుల్స్ డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి గుల్జార్ అహ్మద్ దర్‌పై 17,449 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రముఖ రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన ఆమె నేషనల్ కాన్ఫరెన్స్‌లో వివిధ హోదాల్లో పనిచేశారు. ఆమె తండ్రి వలీ మోహమ్మద్ ఈటూ.. ఈ పార్టీలో కీలకంగా వ్యవహరించారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. ఆయన 1994లో హత్యకు గురయ్యారు. ఆ తర్వాత తండ్రి వారసత్వాన్ని అందుకొని ముందుకు సాగుతోన్న ఆమె సోదరుడిని 2001లో ఉగ్రవాదులు బలిగొన్నారు. అప్పుడు ఆమె వైద్యవిద్యను అభ్యసిస్తున్నారు. తండ్రి, సోదరుడి మరణాలతో వెనకడుగు వేయని ఆమె రాజకీయ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. ఆమెపై కూడా 20 సార్లకు పైగా హత్యాయత్నాలు జరిగాయి. వాటన్నింటిని దాటుకొని.. జమ్మూకశ్మీర్ ప్రభుత్వంలో వివిధ హోదాల్లో పనిచేశారు. లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు నిర్వర్తించారు. పర్యాటక శాఖ, విద్యాశాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2008 నుంచి 2014 వరకు సామాజిక సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారు. 53 ఏళ్ల వయసులో తాజాగా కేబినెట్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. జమ్మూకశ్మీర్‌లో ప్రజాదరణ ఉన్న అతి కొద్దిమంది మహిళా నేతల్లో ఈమె ఒకరు. సామాజిక సంక్షేమం, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించి ప్రజల మన్ననలు పొందారు. జమ్మూలోని నౌషేరా నుంచి ఎన్నికైన సురిందర్ చౌధరీ డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. జమ్మూ ప్రాంతం ప్రజల గళాన్ని వినిపించేందుకు ఆయన్ను ఈ పదవికి ఎంపిక

చేసినట్లు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. ఈ ప్రభుత్వంలో తమకు ప్రాతినిధ్యం వహించేవారు లేరని జమ్మూ ప్రజలు బాధపడాల్సిన పనిలేదు. ఆ ప్రాంతం నుంచి ఉపముఖ్యమంత్రిని ఎంపిక చేశాను. దీంతో ఈ ప్రభుత్వం తమదని స్థానిక ప్రజలు భావిస్తారని సీఎం అన్నారు. అయితే.. ఈ కార్యక్రమం అనంతరం ఆయన తండ్రి, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం బాధ్యత ముళ్ల కిరీటం లాంటిదని.. ప్రజల ఆశలను నెరవేర్చడంలో దేవుడు తన తనయుడికి అండగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రం ముందు ఎన్నో సవాళ్లు ఉన్నాయి. ఈ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతుందని నేను నమ్ముతున్నాను అని ఫరూక్ అబ్దుల్లా అన్నారు. కొత్త ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత రాష్ట్ర హోదా పునరుద్ధరణ అని ఒమర్ అబ్దుల్లా కుమారుడు జహీర్ అబ్దుల్లా పేర్కొన్నారు.

రెండు దేశాల సంబంధాల్లో
పీటముడి

మొదటిపేజీ తరువాయి..

భారత వాయుసేన ఫిబ్రవరి 26న వైమానిక దాడులు చేపట్టింది. పాక్ భూభాగంలోని బాలాకోట్‌లోని జైషే మహ్మద్ ఉగ్ర స్థావరాలపై తెల్లవారుజామున బాంబుల వర్షం కురిపించింది. ఉగ్రవాదాన్ని తాము ఎన్నటికీ సహించబోమని ఈ ఘటనతో భారత్.. పాక్ సహా ప్రపంచదేశాలకు గట్టి సందేశమిచ్చింది. ఇక అప్పటినుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇదిలాఉంటే.. ఎస్‌సీవో సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన సభ్యదేశాల ప్రతినిధులకు పాక్ ప్రధాని మంగళవారం రాత్రి తన నివాసంలో విందు ఇచ్చారు. ఈసందర్భంగా జైశంకర్, షెహబాజ్‌లు కరచాలనం చేసుకొని కొద్దిసేపు మాట్లాడుకున్నారు. ఎస్సీవో సదస్సులో భారత బృందానికి జైశంకర్ నేతృత్వం వహిస్తారు. తొమ్మిదేళ్ల తర్వాత భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి పాకిస్థాన్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. 2015 డిసెంబరులో అప్పటి విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుష్మాస్వరాజ్ పాకిస్థాన్‌లో పర్యటించారు.

రైతులకు అనుకూలంగా ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

కేంద్రం సమీపంలోని ఎస్ఎల్‌బీసీ బత్తాయి మార్కెట్ యార్డులో ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాన్ని
మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధికంగా ధాన్యం పండుతుందని, రైతులు ధాన్యాన్ని ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే 24 గంటల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసి డబ్బులు చెల్లించే ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్ఎల్‌బీసీ వద్ద గతంలో బత్తాయి పండ్ల కోసం నిర్మించిన షెడ్డులో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రితో విజ్ఞప్తి చేశారు. అనంతపూర్ తర్వాత నల్గొండ జిల్లాలోనే అత్యధికంగా బత్తాయి సాగు జరుగుతుందని, సుమారు 50,000 ఎకరాలలో బత్తాయి సాగు చేస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో భాగంగా నల్గొండ జిల్లాలో 375 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటి వరకే 152 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిం చామన్నారు. ఈ వారం చివరి వరకు అన్ని కేంద్రాలు ప్రారంభిస్తామని, కొనుగోలు కేంద్రాలలో తేమ కొలిచే యంత్రాలు,తూకం యంత్రాలు, లారీలు, హమాలీల వంటి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతులకు వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రెండు శుభవార్త లు చెప్పారు. నిడమానూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జానారెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ క్రమంలో వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల రైతు భరోసా, రూ.2లక్షల రుణమాఫీ గురించి ప్రస్తావించారు. దీపావళి పండుగ కంటే ముందే మిగిలిన 4లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని తెలిపారు. త్వరలో రైతు భరోసా కూడా అందిస్తామని అన్నారు. పంటరుణం రూ.2 లక్షల కన్నా పైనున్న వారికి విడతల వారీగా డబ్బులు జమ చేస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ధాన్యం కొనుగోలు చేపడతామని.. రూ.500 బోనస్ కూడా ఇస్తున్నామని మంత్రి వివరించారు. రాష్ట్ర రైతాంగానికి అనుగుణమైన పరిపాలన అందిస్తున్నామని.. గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థలు చిన్నాభిన్నమైయ్యాని మంత్రి తుమ్మల అన్నారు. ÷ూఃఅతోపాటు, నల్గొండ జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేసి తీరుతామని తెలిపారు. కుందురు జానారెడ్డి1982 నుంచి రాజకీయాల్లో తన చేయి పట్టుకొని నడిపించారని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. తన రాజకీయ గురువు జానారెడ్డే అని ఆయన చెప్పారు. రాష్ట్ర రాజకీయాల్లోతనను నిలబెట్టింది జానారెడ్డి అని చెప్పుకొచ్చారు.12 శాఖల మంత్రిగా పని చేసిన జానా రెడ్డి తన్ను ప్రోత్సహించారని అన్నారు. జానారెడ్డి రాజకీయం అంటే నీతి నిజాయితీ నిబద్ధతతో ఉంటాయని మంత్రి తుమ్మల చెప్పారు.

హైడ్రాకు మరిన్ని అధికారాలు

మొదటిపేజీ తరువాయి..

పురపాలకశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులపై స్పందించిన కమిషనర్ రంగనాథ్.. జీహెచ్ఎంసీ చట్ట సవరణతో హైడ్రాకు పూర్తి స్థాయి అధికారాలు వచ్చాయన్నారు. ఇకపై ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందని స్పష్టం చేశారు. అలాగే కూల్చివేతలు, స్వాధీనం సహా తదితర అధికారాలన్నీ హైడ్రాకు లభించాయని రంగనాథ్ పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల వల్ల హైడ్రా మరింత బలపడిందన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ చట్ట ప్రకారం, ఓఆర్ఆర్ పరిధిలోని 27 మున్సిపాలిటీలకు పురపాలక చట్టం ప్రకారం హైడ్రా నడుచుకుంటుందని తెలిపారు. తాజా ఉత్తర్వులతో రానున్న రోజుల్లో అక్రమ నిర్మాణాల పాలిట హైడ్రా మరింత దూకుడుగా వ్యవహరించ బోతున్నట్టు తెలుస్తోంది. అయితే, ఇటీవల కొన్ని నిర్మాణాల కూల్చివేతల విషయంలో కోర్టుల నుంచి యథాతథ స్థితి కొనసాగించాలన్న ఆదేశాలు ఉన్న నేపథ్యంలో కొంత ఆచితూచి వ్యవహరిస్తోంది. ప్రస్తుతం కోర్టులు స్టే ఇచ్చిన నిర్మాణాల జోలికి వెళ్లకుండా గతంలో కూల్చివేతల ఆదేశాలున్న వాటిపై హైడ్రా దృష్టి సారిస్తోంది.

హర్యానా సిఎంగా మరోమారు
నాయబ్ సింగ్ సైనీ

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఆ వెంటనే కేంద్ర పరిశీలకునిగా వెళ్లిన అమిత్‌షా, నయబ్ సింగ్ సైనీ రాజ్‌భవన్‌కు చేరుకుని గవర్నర్ బండారు దత్తాత్రేయను కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరారు. సైనీ ప్రభుత్వానికి మద్దతు ప్రకటించిన ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు సావిత్రి జిందాల్, దేవేంద్ర కడ్యాన్,

రాజేష్ దూన్‌లు కూడా గవర్నర్‌ను కలిసిన బీజేపీ ప్రతినిధి బృందంలో ఉన్నారు. దీనికి ముందు, పంచకులలో జరిగిన సమావేశంలో బీజేపీ శాసనసభా పక్ష నేతగా నయబ్ సింగ్ సైనీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హర్యానా మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టార్, రాష్ట్ర మాజీ మంత్రి అనిల్ విజ్‌లు సీఎం అభ్యర్థిగా సైనీ పేరును ప్రతిపాదించగా, సభ్యులు ఏకగ్రీవంగా అంగీకరించారు. దీంతో హర్యానా ముఖ్యమంత్రిగా రెండోసారి సైనీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కాగా, హర్యానా ముఖ్యమంత్రిగా సైనీ గురువారంనాడు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ బీజేపీ ఘనవిజయం సాధించింది. 90 అసెంబ్లీ స్థానాల్లో 48 సీట్లు గెలుచుకుని మెజారిటీ మార్క్ (46)ను సునాయాసంగా దాటేసింది. కాంగ్రెస్ పార్టీ 37 సీట్లకే పరిమితమైంది.

గుండెపోటుతో చిన్నారి మృతి

మొదటిపేజీ తరువాయి..

ఉదయం నిద్రలేచిన బాలిక కాసేపు ఆడుకుంది. కాసేపటి తర్వాత తనకు కళ్లు తిరుతున్నాయనే విషయాన్ని తల్లికి తెలియజేసింది. అయితే బాలికను తల్లి జమున స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లింది. అక్కడి వైద్యులు పరీక్షించి వెంటనే హన్మకొండ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాల్సిందిగా సూచించారు. దీంతో హుటాహుటిన తల్లిదండ్రులు చిన్నారిని తీసుకుని హన్మకొండ ఆస్పత్రికి చేరుకున్నారు. అయితే వైద్యులు పరీక్షిస్తుండగానే ఉక్కులు మృతి చెందింది. బాలిక గుండెపోటుతో మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఉక్కులుకు పుట్టినప్పటి నుంచే గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయని, ఆ విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించలేకపోయాని డాక్టర్లు తెలిపారు. ఆ సమస్యల వల్ల చిన్నారికి గుండెపోటు వచ్చి ఉంటుందని వెల్లడించారు. మ కుమార్తె ఉక్కులు మృతిచెందిందని డాక్టర్లు చెప్పడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. అల్లారుముద్దుగా పెంచుకుంటున్నామని, కుమార్తె ఇక లేదనే విషయాన్ని ఎలా తట్టుకోవాలంటూ గుండెలు పగిలేలా రోదిస్తున్నారు. ఉక్కులు మరణవార్తతో జమ్మికుంటలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967